ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 290, పేజీలు : 10+4 వెల : 8.00

జోడో యాత్రలో రాహుల్‌కు బెదిరింపులు 5లో

డ్రైవింగ్ దారితప్పితే భారీగా జరిమానాలు 6లో

# 'మర్రి'పై వేటు



## శశిధర్‌రెడ్డిని ఆరేళ్లు పార్టీ నుంచి బహిష్కరించిన కాంగ్రెస్

### క్రమశిక్షణ కమిటీ నిర్ణయం

### ముందురోజు ఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయిన శశిధర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్19:** సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డిపై పీసీసీ క్రమశిక్షణా సంఘం చర్య లు తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరేళ్ల పాటు మర్రి శశిధర్‌రెడ్డిని బహిష్కరించారు. రాష్ట్ర బిజెపి నేత లతో కలిసి మర్రి శశిధర్‌రెడ్డి కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాను కలవటంతో కాంగ్రెస్ చర్య లు తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుండటంతో కాంగ్రెస్ చర్యలు తీసుకుంది. శుక్ర వారం నాడు శశిధర్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిశారు. పార్టీ మార్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుం టానని ఆయనతో చెప్పినట్లు తెలిసింది. సహచరులతో చర్చించి మరోవారం రోజుల్లో ఆయన బిజెపిలో చేరనున్నారని సమాచారం. మరోవైపు మర్రి శశిధర్‌రెడ్డి తన ట్విట్టర్ హ్యాండిల్‌లో ఆల్వేస్ కాంగ్రెస్ మ్యాన్ అనే పదాన్ని తొలగించారు. దీంతో మర్రి శశిధర్‌రెడ్డి పార్టీ మారతారన్న ఊహా గానాలకు మరింత బలం చేకూరినట్లయింది. రెండు,మూడురోజుల్లో మర్రిశశిధర్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. మరో వారం రోజుల్లో ఆయన బిజెపిలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం. మర్రిశశిధర్‌రెడ్డి ≫2



2లో

హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ తీరంలో శనివారం కార్ల రేసింగ్ దృశ్యం

# కనువిందు చేసిన కార్ల రేసింగ్

### 'సాగర' తీరంలో సరికొత్త 'ఫార్ములా'.. పాల్గొన్న 6 బృందాలు, 12 కార్లు

### 2 వేలుపైగా అధ్యాపక పోస్టులకు

# నెలలోగా నోటిఫికేషన్

### కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు గవర్నర్ ఆమోదమే తరువాయి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టులతో పాటు.. బోధనేతర సిబ్బంది భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూనివర్సిటీ కామన్ రిక్రూట్ బోర్డు ద్వారా త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనుంది. రిక్రూట్‌మెంట్ బోర్డుకు గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే నోటిఫికేషన్‌ను జారీ చేయడానికి రిక్రూట్‌మెంట్‌బోర్డు సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2వేలకు పైగా అసిస్టెం ట్ ప్రొఫెసర్ పోస్టులభర్తీకి నోటిఫికేషన్ ఇవ్వ డానికి బోర్డు అన్ని అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుని రెడీగా ఉంది. గవర్నర్ కామన్ రిక్రూట్‌మెంట్ బో ర్డుకు అనుమతించగానే వెంటనే నోటిఫికేషన్‌ను జారీ చేయాలని భావిస్తోంది. యూనివర్సిటీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకోసం రిజర్వే షన్లతోపాటు.. రోస్టర్ పాయింట్లను సిద్ధం చేసుకు న్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. రిక్రూట్‌మెం ట్‌లో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయనున్నారు. రాష్ట్రంలోని ≫2



### డిసెంబరు 7 నుంచి

# శీతాకాల పార్లమెంటు

### 29 దాకా సమావేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 19:** పార్లమెంట్ శీతా కాల సమావేశాలకు షెడ్యూల్ విడుదలైంది. డిసెంబరు 7వ తేదీ నుంచి శీతాకాల సమా వేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ విష యాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. డిసెం బరు 7 నుంచి 29వ తేదీ వరకు ఉభయ సభల సమావేశాలు కొనసాగుతాయని పేర్కొ న్నారు. శీతాకాల సమావేశాల్లో మొత్తం 17 పనిదినాలు ఉంటాయని చెప్పారు. ఈ సమా వేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తా మన్నారు.

రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌ధన్‌కర్ ఎగువ సభలో కార్యకలాపాలను నిర్వహించే మొద టి సెషన్ ఇది కావడం గమనార్హం. కాగా పార్లమెంట్ సమావేశాల కంటే ముందే ఈ నెల 21వ తేదీన ప్రీ బడ్జెట్ సమావేశాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఈ సమా వేశాలను ప్రారంభిస్తారు. 2023,24 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌తయారీకి సూచనలు కోరు తూ మంత్రి సమావేశాలు నిర్వహించనున్నా రు. పరిశ్రమలచాంబర్లు, మౌలికసదుపాయా లు, పర్యావరణరంగం నిపుణులతో దృశ్య మాధ్యమం ద్వారా సమావేశం అవుతారు.

# 'పోడు'పై పోరుబాట

### మండల కేంద్రాలు, కలెక్టరేట్ల వద్ద నిరసనలు

### ఇందిరాపార్క్ వద్ద రెండు రోజుల దీక్ష

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



గాంధీభవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో రేవంత్, భట్టి, షబ్బీర్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్19:** రాష్ట్రంలో ప్రజా సమస్యలపై తెలంగాణ కాంగ్రెస్ పోరాటాలు చేసేందుకు సన్నద్ధమైంది. తెలం గాణలో పోడు భూములు,ధాన్యం కొనుగోళ్ల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరుబాట పట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ పీసీసీ చీఫ్ అధ్యక్షు డు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈమేరకు పార్టీ నాయకులకు సూచనలు చేశా రు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బా బు,కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి. సీనియర్ నేతలు అంజన్ కుమార్ యాదవ్,షబ్బీర్ అలీ, పార్టీ అధికార ప్రతినిధులు అన్వేష్‌రెడ్డి,ప్రీతమ్, అయోధ్యరెడ్డి తదితరులతో కలిసి శనివారంనాడు గాంధీభవన్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా వేదిస్తున్న పోడుభూములు,ఇతర భూమి అంశాలు,ధరణి పోర్టల్,ఓబీసీ,ఈ ఏడాది వానాకాలం మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం సేకరణ,క్షేత్ర స్థాయిలో రైతుల ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటమిపై సమీక్షించారు. రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర కోసం బాగా కష్టపడ్డామని తెలిపారు. ధాన్యం కొనుగోలు సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని ఏకగ్రీవంగా నిర్ణయించారు.ప్రకృతి విపత్తుల కారణంగా 15లక్షల ఎకరాల్లో పంట నష్టపోయి న రైతులకు పరిహారంతో పాటు పెట్టుబడి రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములను సీలింగ్ ల్యాండ్ పేరిట ప్రభుత్వం పేదల భూములను గుం జుకునే ప్రయత్నం చేస్తుందని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా టిఆర్ఎస్, బిజెపి నాటకాలాడుతున్నాయని,కొన్ని వివాదాస్పద అంశా లను చర్చకు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. గతంలో కూడా నయీం కేసు,మాదక ద్రవ్యాల కేసు,ఆర్టీసీ కార్మికుల ధర్నా వంటి అంశాలను వివాదాస్పదం చేశారని గుర్తు చేశారు. పోల్ పోలరైజేషన్ కోసం బిజెపి,టిఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నాయని,దీనిపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని తెలిపారు. పశ్చిమ బెంగాల్ తరహా రాజకీయాలు తెలంగాణలో కూడా చేయాలనుకుంటున్నారని ఆక్షేపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ పథకం కింద 47లక్షల మందికి రూ.25వేల కోట్లు చెల్లించాల్సిన ఉన్న నేపథ్యంలో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ సిఎం,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. 15లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, వారికి పరిహారం,ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేలా వత్తిడి తేవాలన్నారు. ఇకనుంచి అన్నిమండల కేంద్రాల్లో,జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరాపార్క్ వద్ద రెండు రోజులు దీక్ష చేపట్టాలని తెలిపారు. దశలవారీగా పోరాటాలు చాలా అవసరమని, వ్యవసాయం,రైతుల అంశాలు ఇప్పుడు చాలా ≫2





# లిక్కర్ కుంభకోణంలో కదులుతున్న డొంక

### శరత్‌చంద్ర భార్య కనికా టేక్రీవాల్‌ను విచారించిన ఇడి

### విమానాల్లో తరలించిన కోట్లపై నిశితంగా ప్రశ్నించిన అధికారులు

### విజయ్ నాయర్ రిమాండు రిపోర్టులో కీలక వివరాలు

### అభిషేక్, నాయర్ మరో 5 రోజులు ఇడి కస్టడీలోనే..

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంబకోణం కేసులో శనివారం నాడు మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసు కున్నాయి. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ప్రము ఖ రియల్టర్ శరత్‌చంద్రా రెడ్డి సతీమణి, జెట్ సెట్ గో ఎయిర్ వేస్ అధినేత్రి కనికా టేక్రీవాల్ అలియాస్ కనికారెడ్డిని ఈడీ అధికారులు అరగంట పాటు విచారించారు. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో చేతులు మారిన కోట్లాది రూపాయలు జెట్ సెట్ గో సంస్థ నిర్వహించిన చార్టెడ్ విమానాల ద్వారా ఢిల్లీకి చేరిందని ఈడీ తేల్చడం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర పౌర విమానాయాన సంస్థ నుంచి జెట్ సెట్ గో కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సేకరించిన ఈడీ ఇందులో భాగంగా కనికా టేక్రీవాల్‌ను ప్రశ్నించింది. మరోవైపు ఈ కేసులో ఈడీ అరెస్టు చేసిన విజయ్ నాయర్, అభిషేక్ రావులను మరో ఐదురోజుల ఈడీ కస్టడీకి ఇచ్చేందుకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇంకోవైపు ఈ కేసులో విజయ్ నాయర్ రిమాండు రిపోర్టులో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ విచారణ మరింత వేగం పుంజుకుంది. ఈ గోల్ మాల్ వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని మొదటి నుంచి చెబుతున్న ఈడీ అధికారు లు ఇందుకు తగినట్లుగా ఆధారాలను వెలికితీయసాగారు. ఈ కేసులో ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ రియల్టర్‌గా ఉన్న శరత్ చంద్రారెడ్డి, హైదరాబాద్ వాసి, ఒక రాజకీయ పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగిన బోయినపల్లి అభిషేక్‌రావు, ఢిల్లీకి చెందిన విజయ్ నాయర్‌లను అరెస్టు చేసిన ఈడీ ఇదే సమ యంలో వీరి పాత్రపై మరిన్ని వివరాలు సేకరించింది. ఈ కేసులో తాజాగా వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు శరత్‌చంద్రా రెడ్డి సతీమణి, కనికా టేక్రీవాల్ ఆధ్వర్యంలో నడుస్తున్న జెట్ సెట్ గో ఎయిర్ వేస్ పాత్ర గురించి. లిక్కర్ స్కాంలో చేతులు మారిన కోట్లాది రూపాయలు జెట్ సెట్ గో ఎయిర్ వేస్ సంస్థ నడిపిన చార్టెడ్ విమానాల ద్వారా తెలుగు రాష్ట్రాల నుంచి ఢిల్లీకి చేరినట్లు ఈడీ అభియోగం. ఇదం తా కనికా టేక్రీవాల్, శరత్‌చంద్రా రెడ్డిల కనుసన్నలలోనే జరిగిందని ఈడీ గుర్తించినట్లు తెలి సింది. ఈ క్రమంలోనే కేంద్ర పౌరవిమానాయాన సంస్థ నుంచి జెట్ సెట్ గో కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను ఈడీ సేకరించింది. ఇందులో భాగంగా కనికా టేక్రీవాల్ ఏర్పాటు చేసిన జెట్ సెట్ గో ≫2



# ప్రాణం తీసిన ఈత సరదా

### హైదరాబాద్ నానక్‌రాంగూడ చెరువులో మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి

6లో

### రేపటి నుండి

# కేంద్ర బడ్జెట్‌పై కసరత్తు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సం బంధించిన వార్షిక అంచనా బడ్జెట్‌లో కేం ద్రం ఫోకస్‌పెట్టింది. వివిధ మంత్రిత్వ శాఖ ల అధికారులతో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుదల వంటి సమస్యలను పరిగణలోకి తీసుకుని వాటిని పరిష్కరించే దిశగా బడ్జెట్‌కు రూపకల్పన చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

అంతేకాకుండా మౌలిక సదుపాయాల కల్ప న, పర్యావరణ వంటి పలుఅంశాలకు ప్రాధా న్యత ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ నేప థ్యంలో కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారా మన్ ఈనెల 21వ తేదీ నుండి శాఖల వారీ గా ప్రీబడ్జెట్ సమావేశాలను నిర్వహించను న్నారు. 2024 సంవత్సరంలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రవేశపెట్ట నున్న 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌కు అత్యంత ప్రాధాన్యంత ఏర్పడనుంది.

### సాధారణ ఎన్నికలా.. బరిలోకి

# 'ఉపాధ్యాయ ఎమ్మెల్సీ'లు



### గతం కంటే పెరగనున్న అభ్యర్థులు

### వచ్చే మార్చితో ముగియనున్న ఎమ్మెల్సీల పదవీ కాలం

### 23న ప్రాథమిక ఓటర్ల జాబితా


### జనవరిలో నోటిఫికేషన్?

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక హడావుడి.. సాధారణ ఎమ్మెల్యేల ఎన్నికలాగా మారిం ది. ఇప్పటికే ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు తమ అభ్యర్థుల ను ప్రకటించగా.. కాంగ్రెస్, బీజేపీ నుంచి త్వరలోనే అభ్యర్థు లను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటి ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన ఓటర్ నమోదు పూర్తయింది. ఈ నెల 23న ప్రాథమిక ఓటరు లిస్టును సైతం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది. డిసెంబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించనుంది. ఆ తరువాత అభ్యంతరా లను అన్నింటిని పరిశీలించి డిసెంబర్ 31న ఫైనల్ ఓటర్ లిస్టును ప్రకటిస్తారు. జనవరి రెండో వారం తరువాత అంటే సంక్రాంతి పండుగ అనంతరం ఎప్పుడైనా ఎన్నికల నోటిఫికే షన్, షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పస్తుతం ఈ నియోజకవర్గం నుంచి కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఆయన రెండవసారి ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం వచ్చే ఏడాది(2023) మార్చి 29తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మార్చి 29, 2023 కంటే ముందే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ మొత్తం పూర్తి కావల్సి ఉంటుంది. ఈ నియోజకవర్గ ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చే ఏడాది జనవరిలో సంక్రాంతి పండుగ తరువాత రానున్నట్టు సమాచారం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ప్రధాన ఉపాధ్యాయ సంఘా లు సంఘాలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించాయి. మహబూబ్‌నగర్- హైదరాబాద్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ తమ పార్టీ తరపు న అభ్యర్థులను త్వరలోనే ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలు స్తోంది. ఈ సారి అధికార టీఆర్ఎస్ పార్టీ నుంచి అధికారిక అభ్యర్థి లేనట్టు సమాచారం. కొన్ని చిన్న చిన్న సంఘాలు, ఇతర అధ్యాపక సంఘాలు సైతం తాము కూడా పోటీ చేస్తా మని ప్రకటిస్తున్నాయి. ప్రస్తుతం మహబూబ్‌నగర్- రంగా రెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి రెండుసార్లు కూడా ఆయన పీఆర్‌టీ యూ టీఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు. అయితే ఈసారి పీఆర్‌టీయూ టీఎస్ కాటేపల్లికి కాకుండా గతంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చెన్నకేశవరె డ్డిని అభ్యర్థిగా 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శుల్లో మెజారిటీ సభ్యుల ఆమోదంతో నిర్ణయం ≫7

# బిఎల్ సంతోష్‌ను అరెస్టు చేయొద్దు

### పోలీసులకు ఆదేశాలు

### ఎంఎల్‌ఎలకు ఎర కేసులో బిజెపి, సిట్ పిటిషన్లపై హైకోర్టు విచారణ



**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్‌ఎల కొనుగోలు కేసుకు సంబంధించి అటు బిజెపి, ఇటు ఈ కేసును విచారిస్తున్న సిట్‌వేరు వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన హైకోర్టు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. బిజెపి దాఖ లు చేసిన పిటిషన్‌కు సంబంధించి ఆ పార్టీ నాయకుడు బిఎల్ సంతోష్‌ను అరెస్టు చేయరాదని పోలీసులకు ఆదేశాలు ఇవ్వగా, సిట్ తాఖీదుల ను తిరస్కరించరాదని ఢిల్లీ పోలీసులకు ఉత్తర్వులు జారీచేసింది. ≫2



హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ తీరంలో శనివారం కార్లరేసింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

# కనువిందు చేసిన కార్ల రేసింగ్

## 'సాగర' తీరంలో సరికొత్త 'ఫార్ములా'.. పాల్గొన్న 6 బృందాలు, 12 కార్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్19:** నగరంలోని హుస్సేన్ సాగర్ తీరంలో ఇండియన్ రేసింగ్ లీగ్ ప్రారంభమైంది. స్ట్రీట్ సర్క్యూట్‌పై స్పోర్ట్స్ కార్లు రయ్... రయ్ మంటూ పరుగులు తీశాయి. రేసింగ్‌కి ముందు ట్రయల్ రన్ నిర్వహించారు. క్వాలిఫైయింగ్ 1,2 తర్వాత రేస్1 స్ప్రింట్‌ను ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. 3.10 గంటల నుంచి 3.20 గంటల వరకు క్వాలిఫైయింగ్-1 డ్రైవర్ ఏ బృందం, 3.30 నుంచి 3.40 నిమిషాల వరకు క్వాలిఫైయింగ్-2 బి బృందం రేస్ ప్రారంభించింది. సాయంత్రం 4గంటలనుంచి 4.45 గంటల వరకు మెయిన్ రేస్ జరిగింది. 2023 ఫిబ్రవరి 11న జరగనున్న ఫార్ములా ఈ-కార్ రేస్ ప్రిపరేషన్‌లో భాగంగా శనివారం,ఆదివారంఇండియన్ రేసింగ్ నిర్వహిస్తున్నారు. శనివారంనాడు పెట్రోల్ కార్లతోనే రేస్ నిర్వహించారు. ఈ రేసింగ్‌లో 12 కార్లు, 6 బృందాలు,నలుగురు డ్రైవర్లు, మహిళా రేసర్లు పాల్గొన్నారు.50 శాతం దేశంలోని రేసర్లు,మరో 50శాతం విదేశీ రేసర్లు ఇండియన్ రేసింగ్ లీగ్‌లో పాల్గొన్నారు. పెట్రోల్ కార్లు 240కి.మీ. స్పీడ్‌తో వెళ్తాయని, ఎలక్ట్రిక్ కార్లయితే గరిష్ఠ వేగం 320 కి.మీ. ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**తరలి వచ్చిన అభిమానులు...**

రేసింగ్‌ను వీక్షించడానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. నిర్వాహకులు కూడా ప్రేక్షకుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.రూ.1250నుంచి రూ. 6వేల వరకు టిక్కెట్లధరలు ఉన్నాయి. మొత్తం7500 టిక్కెట్లు అమ్ముడుపోయాయని నిర్వాహకులు తెలిపారు. ఈ రేసింగ్‌లో మొత్తం 18 మూల మలుపులు ఉన్నాయి.ప్రతిమూలమలుపు వద్దవైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనేచికిత్స అందించడానికి, ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా అంబులెన్స్‌ను కూడా సిద్ధంగా ఉంచారు. మంత్రి కెటిఆర్ ఐమాక్స్ వద్ద ప్రేక్షకులతోపాటు నిల్చుని రేసింగ్‌ను వీక్షించారు. హైదరాబాద్, బెంగుళూరు,గోవా,చెన్నై,కోల్‌కత్తాబృందాలు రేసింగ్‌లో పాల్గొన్నాయి.

**కుంగిన వివిఐపీ గ్యాలరీ, పక్కనే ఉన్న కెటిఆర్,హిమాన్షు**

ఇండియన్ రేసింగ్ లీగ్‌లో అపశ్రుతి చోటుచేసుకుంది. కార్ రేసింగ్ లీగ్‌ను మంత్రి ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం రేస్‌లను కెటిఆర్,ఆయన కుమారుడు హిమాన్షు తిలకించారు. అయితే అందరూ ఉత్సాహంగా చూస్తున్న సమయంలో ఐమాక్స్ పక్కన ఉన్న వీవీపీ గ్యాలరీ ఉన్నట్లుండి కుంగింది. స్టేజ్ కుంగిన సమయంలో కెటిఆర్,హిమాన్షు అక్కడే ఉన్నారు. ఎవరికీ ఎలాంటి హాని జరుగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కాగా, నిర్వాహణ ఏర్పాట్ల తీరుపై వీక్షకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్ రేస్ చూసేందుకు వచ్చే అభిమానుల కోసం ప్రత్యేకంగా రెండు గ్యాలరీలు,ట్రాక్ మూల మలుపుల వద్ద బ్యారికేడ్లతో రక్షణ చర్యలు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్న రేస్ కార్లు చూసి, వాటితో ఫోటోలు దిగేందుకు యువత పోటీ పడ్డారు. ఆదివారం కూడా ఈ పోటీలు కొనసాగనున్నాయి. భారత్‌లో ఇదే తొలి స్ట్రీట్ సర్క్యూట్ రేస్ కావడం గమనార్హం.

**కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడికి కెటిఆర్ విషెస్**

ఈ రేసింగ్‌లో పాల్గొన్న తెలుగుతేజం మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు అనిందిత్‌రెడ్డికి మంత్రి కెటిఆర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమానికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,హీరో నిఖిల్ కూడా హాజరయ్యారు. హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ టీమ్ నుంచి కొండా అనిందిత్‌రెడ్డి బరిలో ఉన్నాడు,యువ రేసర్ అనిందిత్‌రెడ్డికి రేసింగ్‌లో ఏడేళ్ల అనుభవం ఉంది. 2016లో యూరో జెకె 16 ఛాంపియన్ షిప్, 2017లో యూరో జేకే ఛాంపియన్‌షిప్‌లలో విన్నర్‌గా నిలిచాడు. అంతేగాక మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా 2017 మోటార్ స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా గెలుచుకున్నాడు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:19/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 769917
2nd Prize Rs.7000/- 29218
3rd Prize Rs.3500/-
02020 07877 23056 47826 55361
69150 69951 88917 95101 96608
4th Prize Rs.200/-
0141 3662 5327 6014 6311 6390 8205
8789 8981 9511
5th Prize Rs.100/-
1671 1950 1966 2357 3409 4762 5256
6208 8887 9486
6th Prize Rs.50/-
0065 1295 2350 3879 5713 8227 9052
0192 1307 2416 3881 6246 8268 9180
0460 1352 2427 4091 6594 8272 9260
0522 1493 2655 4193 6694 8299 9425
0526 1524 2805 4411 6877 8321 9429
0585 1665 2953 4468 6939 8438 9669
0643 1698 3091 4494 7002 8515 9702
0659 1858 3125 4602 7132 8599 9822
0670 1945 3277 4621 7137 8656 9824
0674 1955 3476 4939 7244 8661 9969
0813 2084 3555 5012 7317 8791
0844 2116 3578 5295 7373 8839
0964 2135 3631 5356 7859 8843
0981 2308 3724 5423 7860 8851
1157 2342 3819 5484 7961 8900

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 938382
2nd Prize Rs.7000/- 17260
3rd Prize Rs.3500/-
00027 11917 16199 24803 26731
32826 57609 75113 93963 97199
4th Prize Rs.200/-
0497 3149 4679 5062 5244 6153 6314
7138 8631 9221
5th Prize Rs.100/-
0336 0961 1432 2864 4359 6724 6922
7953 8651 9449
6th Prize Rs.50/-
0112 1790 4059 6124 7252 8431 9367
0127 1883 4109 6229 7295 8544 9436
0280 1922 4123 6251 7485 8587 9495
0380 2001 4166 6282 7559 8655 9533
0596 2061 4510 6306 7598 8690 9582
0653 2400 4630 6368 7677 8724 9608
0696 2480 4687 6379 7785 8945 9611
0872 2778 4773 6587 7790 8970 9751
1019 2813 4891 6734 7827 9063 9767
1158 2964 5112 6739 8074 9096 9944
1203 3266 5140 6792 8126 9142
1231 3331 5219 7003 8129 9220
1365 3428 5418 7098 8200 9262
1442 3694 5771 7187 8275 9273
1664 3734 5947 7242 8408 9353

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:19/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 538936
2nd Prize Rs.7000/- 51492
3rd Prize Rs.3500/-
05277 44667 45150 52179 57890
59224 69078 71224 77920 98410
4th Prize Rs.200/-
0069 2004 2527 3272 6323 6371 6816
8085 8415 8524
5th Prize Rs.100/-
0040 0370 0943 1072 2108 3507 3627
3730 4315 9819
6th Prize Rs.50/-
0163 1364 2840 4558 6547 7386 9251
0302 1455 2942 4708 6684 7403 9367
0328 1605 3027 4750 6694 7501 9568
0576 1926 3111 4944 6706 7533 9603
0620 2080 3252 4982 6804 7758 9735
0666 2103 3616 5373 6843 7942 9746
0701 2219 3623 5616 6932 8105 9799
0709 2228 3784 5698 6999 8157 9846
0712 2251 3917 5763 7013 8239 9899
0904 2257 3962 5777 7024 8382 9963
0911 2288 3974 5991 7101 8388
0991 2303 4004 5994 7172 8570
1128 2407 4061 6077 7275 9007
1138 2467 4169 6184 7305 9091
1220 2790 4390 6330 7369 9246

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 948334
2nd Prize Rs.7000/- 14970
3rd Prize Rs.3500/-
01740 21400 32599 60332 61160
61214 73028 73697 87662 96007
4th Prize Rs.200/-
0205 0344 0652 1872 2859 4120 5879
8621 9097 9287
5th Prize Rs.100/-
1451 2651 2788 3403 4263 5192 7843
8309 8584 9849
6th Prize Rs.50/-
0121 1638 2987 4598 6875 7621 9139
0176 1686 3368 4629 7000 7756 9152
0322 1705 3430 4854 7013 7905 9312
0381 1913 3551 4876 7080 8017 9386
0565 1951 3576 4971 7114 8197 9558
0589 1975 3807 5060 7132 8264 9572
0745 2205 3920 5386 7157 8407 9650
0810 2465 4243 5400 7202 8623 9906
0996 2471 4267 5512 7208 8653 9913
1015 2569 4374 5618 7251 8824 9977
1136 2689 4384 5817 7437 8885
1221 2737 4401 5996 7461 8906
1236 2777 4520 6082 7543 8995
1566 2868 4540 6293 7558 9050
1589 2935 4558 6578 7586 9073

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:19/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 892142
2nd Prize Rs.7000/- 32643
3rd Prize Rs.3500/-
05257 06144 18018 18374 29711
46746 55575 60677 91590 91739
4th Prize Rs.200/-
1033 2392 2521 4009 5114 5983 6090
6786 7115 9163
5th Prize Rs.100/-
0305 1957 2165 3141 4468 5270 8251
8438 9330 9910
6th Prize Rs.50/-
0020 2053 3057 3939 5604 7810 9306
0309 2102 3060 4069 5786 8058 9318
0403 2152 3132 4164 5875 8187 9449
0718 2322 3195 4189 6149 8207 9550
0736 2370 3224 4336 6190 8359 9690
0770 2513 3409 4464 6201 8414 9722
0946 2532 3522 4751 6566 8465 9745
1134 2655 3548 5096 6772 8543 9828
1138 2702 3549 5164 6853 8575 9838
1360 2744 3617 5166 7137 8730 9944
1427 2757 3660 5209 7239 8972
1760 2772 3705 5287 7256 9130
1854 2820 3719 5440 7332 9224
2012 3013 3774 5481 7365 9228
2041 3014 3931 5578 7532 9304

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 138524
2nd Prize Rs.7000/- 57294
3rd Prize Rs.3500/-
04912 08586 23593 27591 55805
57549 59056 74455 82277 88250
4th Prize Rs.200/-
0752 1537 1774 4662 6080 6686 6918
7259 7672 8248
5th Prize Rs.100/-
1122 1683 1849 2060 2208 2333 3215
3794 5927 8382
6th Prize Rs.50/-
0053 1938 3085 4456 5905 7518 9042
0234 1987 3114 4741 5988 7720 9148
0246 1994 3152 4761 6144 7977 9223
0382 2029 3221 4775 6157 8073 9256
0452 2171 3262 4853 6241 8104 9323
0519 2224 3346 5006 6325 8114 9473
0746 2227 3372 5170 6415 8194 9549
0815 2388 3375 5204 6482 8286 9854
1018 2417 3632 5247 6596 8311 9983
1025 2434 3670 5262 6739 8442 9997
1128 2461 3846 5330 6771 8452
1138 2519 4033 5336 6939 8540
1285 2688 4214 5344 7190 8809
1307 2696 4247 5705 7247 8837
1413 2868 4385 5843 7472 8865

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:19/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 362468
2nd Prize Rs.7000/- 06465
3rd Prize Rs.3500/-
17526 23195 30264 42098 42462
45228 46565 74522 77957 99515
4th Prize Rs.200/-
0007 1715 3222 3234 4140 4475 5604
5705 7836 8957
5th Prize Rs.100/-
0017 0307 4914 5495 6475 7106 7507
8016 8700 9783
6th Prize Rs.50/-
0251 1693 3212 4519 5772 7234 9130
0289 1705 3237 4607 5848 7644 9349
0576 1868 3345 4707 6004 7656 9415
0712 1980 3414 4774 6036 7797 9502
0914 1986 3478 4847 6165 7918 9546
0991 2021 3839 4948 6662 7993 9562
1087 2096 3931 4981 6675 8028 9684
1096 2173 3953 5260 6780 8157 9778
1128 2174 3958 5423 6858 8262 9811
1201 2197 4049 5450 6869 8329 9966
1236 2425 4264 5533 6895 8662
1245 2469 4265 5542 6935 8675
1259 2672 4309 5552 7076 8837
1315 2911 4319 5602 7153 8928
1386 3049 4497 5612 7232 9106

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 523942
2nd Prize Rs.7000/- 54008
3rd Prize Rs.3500/-
00326 11847 28571 29397 41961
81402 81668 85817 90946 96893
4th Prize Rs.200/-
1393 3426 4700 4934 5044 5286 5293
5858 6989 7124
5th Prize Rs.100/-
1348 2307 2451 3821 4279 5056 6011
8514 8539 9061
6th Prize Rs.50/-
0011 1414 2298 3649 4679 6571 8930
0820 1417 2313 3816 4693 6737 9017
0848 1428 2355 3855 4713 6747 9107
0876 1474 2365 3873 4768 6852 9335
0884 1493 2409 3938 5236 6855 9586
0917 1608 2479 3979 5288 6891 9650
0980 1653 2714 4088 5391 6952 9693
0993 1899 2793 4093 5430 7242 9714
0998 1915 2884 4250 5510 7264 9980
1019 1973 2980 4355 5727 7274 9982
1032 2145 3001 4370 5730 7788
1149 2147 3050 4395 5841 7842
1179 2168 3083 4506 5933 8458
1259 2192 3174 4667 6158 8465
1365 2292 3465 4673 6238 8775

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:19/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 146167
2nd Prize Rs.7000/- 36262
3rd Prize Rs.3500/-
15156 30216 31140 31365 49864
58587 69920 87533 91491 92060
4th Prize Rs.200/-
0036 0238 2206 3189 3675 4305 6234
7269 7393 9732
5th Prize Rs.100/-
0279 1048 3114 3361 4635 5686 5707
5739 5763 6097
6th Prize Rs.50/-
0004 1535 2776 5355 6565 7679 8900
0035 1629 2814 5463 6582 7694 8921
0173 1640 3083 5511 6672 7730 8932
0235 1910 3147 5613 6723 7755 8956
0341 1963 3242 5750 6885 7808 9168
0476 1981 3620 5787 6952 7921 9401
0616 1991 3640 5829 7079 7961 9462
0634 2064 3725 6002 7156 8092 9828
0814 2229 3774 6014 7297 8130 9952
0895 2469 4424 6054 7372 8243 9989
0900 2489 4512 6353 7390 8500
0974 2559 4543 6358 7466 8571
1304 2613 4625 6449 7569 8631
1481 2615 4803 6471 7630 8662
1525 2769 5154 6496 7633 8707

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 734910
2nd Prize Rs.7000/- 74244
3rd Prize Rs.3500/-
16532 34357 35967 36216 45838
52684 53441 59759 64571 84089
4th Prize Rs.200/-
0805 1517 2053 3184 5848 7097 7624
7795 8592 9189
5th Prize Rs.100/-
1109 1977 4182 4562 4572 5114 5608
5664 6565 9223
6th Prize Rs.50/-
0084 1208 2592 3818 5812 7076 8943
0137 1313 2934 4129 5856 7148 9059
0141 1339 2959 4132 6092 7258 9086
0159 1491 2967 4152 6102 7395 9143
0188 1554 2971 4596 6195 7484 9232
0334 1563 3102 4640 6247 7500 9732
0395 1966 3233 4870 6457 7610 9901
0457 2019 3431 4902 6499 7711 9905
0717 2131 3457 4954 6503 7817 9981
0728 2143 3470 5050 6505 8070 9984
0952 2188 3477 5147 6673 8306
1037 2239 3520 5287 6690 8472
1051 2319 3542 5388 6759 8585
1175 2327 3651 5540 6776 8753
1177 2434 3772 5697 6917 8805

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:19/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 468710
2nd Prize Rs.7000/- 81750
3rd Prize Rs.3500/-
13749 24415 35147 35956 46326
57146 68253 79226 81310 92529
4th Prize Rs.200/-
0926 1298 1527 2200 3491 4307 5108
6033 8476 9240
5th Prize Rs.100/-
1158 1479 1862 2055 2692 3178 5770
8482 9033 9883
6th Prize Rs.50/-
0030 1712 3461 4562 5886 7060 8902
0239 1720 3476 4596 5981 7076 8917
0754 1851 3479 4935 6071 7231 8989
0847 1914 3533 5136 6156 7288 9025
0877 1927 3544 5358 6204 7525 9171
0948 1992 3608 5443 6318 7630 9481
1108 2054 3624 5550 6347 8038 9565
1122 2120 3630 5592 6386 8189 9616
1209 2232 3753 5609 6404 8286 9647
1311 2314 4194 5674 6479 8308 9867
1374 2397 4263 5699 6560 8369
1511 2577 4345 5744 6701 8521
1529 2614 4480 5769 6792 8573
1660 2711 4487 5772 6818 8627
1692 3368 4499 5881 6980 8837

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 178324
2nd Prize Rs.7000/- 56794
3rd Prize Rs.3500/-
12257 23469 34593 45730 56144
67497 67925 78416 89457 91522
4th Prize Rs.200/-
0823 0868 2856 4601 4787 5204 7301
8508 9285 9496
5th Prize Rs.100/-
0993 1468 1473 2442 2801 3009 5597
6301 6621 8400
6th Prize Rs.50/-
0044 1400 2886 4242 5860 7710 9167
0168 1733 2996 4286 6037 7755 9246
0178 1856 3104 4288 6481 8277 9335
0182 1876 3317 4345 6489 8364 9472
0186 1880 3332 4459 6533 8406 9521
0231 1921 3418 4487 6537 8455 9542
0370 2046 3476 4623 6593 8482 9807
0444 2384 3487 4690 6940 8527 9859
0626 2401 3523 4903 7379 8532 9880
0685 2520 3549 5540 7551 8536 9992
0739 2591 3710 5580 7557 8544
0849 2656 3720 5605 7576 8613
1132 2682 3731 5692 7589 8641
1260 2718 4057 5718 7694 8788
1340 2723 4179 5726 7700 8979

# బిఎల్ సంతోష్‌ను అరెస్టు చేయొద్దు

రాష్ట్రంలో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ కుట్ర కేసుపై హైకోర్టులో శనివారం విచారణ సాగింది. ఈ కేసుకు సంబంధించి బిజెపితో పాటు ఈ కేసును విచారిస్తున్న సిట్ కూడా వేరు వేరుగా పిటిషన్లను దాఖలు చేయడం తెలిసిందే. ఈ కేసులో తమ పార్టీ సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్‌తో పాటు శ్రీనివాస్‌ల పేర్లను చేర్చడాన్ని బిజెపి తప్పుపట్టడంతో పాటు వారికి సిఆర్‌పిసి 41 (ఎ) కింద నోటీసులు ఇవ్వడాన్ని నిలిపి వేయాలని ఆ పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం విదితమే. ఈ నోటీసులను వెంటనే రద్దు చేయడంతో పాటు విచారణను కూడా ఆపివేయాలని బిజెపి కోరింది. సంతోష్, శ్రీనివాస్‌లను విచారణ పేరిట పిలిచి ఎలాంటి కారణాలు లేకుండా అరెస్టు చేసే వీలుందని, వారిపట్ల అమానుషంగా వ్యవహరించే వీలుందని, ఇదంతా తమ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రగా బి జెపి తన పిటిషన్‌లో వెల్లడించింది. దీనిపై విచారించిన హైకోర్టు సంతోష్, శ్రీనివాస్‌లకు జారీ చేసిన సిఆర్‌పిసి 41 (ఎ) నోటీసులను నిలిపివేయజాలమని పేర్కొంది. ఇ దే సమయంలో ఈ కేసు విచారణపై స్టే కూడా ఇవ్వలేమని స్పష్టం చేసింది. అయితే ఈ కేసుకు సంబంధించి తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సంతోష్‌ను సిట్ అధి కా రులు అరెస్టు చేయరాదని, కేవలం విచారణ మాత్రమే చేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే కేసులో సిట్ అధికారులు దాఖలు చే సిన పిటిషన్‌ను కూడా హైకోర్టు విచారించింది. ఢిల్లీలో ఈ కేసుకు సంబంధించి అనుమానితుడుగా వున్న బిఎల్ సంతోష్‌కు తాఖీదులు అందజేసేందుకు వెళితే అక్కడి పోలీసులు సహకరించడం లేదని సిట్ అధికారులు తమ పిటిషన్‌లో వెల్లడించారు. ఇది చట్ట విరుద్ధమైన చర్యగా వారు కోర్టుకు విన్నవించారు. ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని వారు కోరారు. దీనిపై విచారించిన హైకోర్టు సిట్ అధికారులు ఎవరికైతే నోటీసులు అందజేయాలని అనుకుంటున్నారో...? వారికి ఇవి అందేలా చూడాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది.ఇదే సమయంలో సిట్‌విచారణ అంతా గోప్యంగా పారదర్శకంగా సాగాలని ఆదేశించినా మీడియాకు ఎలా లీకులు అందుతున్నా యని హైకోర్టు సిట్ అధికారులను ప్రశ్నించింది. ఇటువంటి వాటికి తావులేకుండా చూడాలని ఆదేశించింది. దీనిపై విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా పడింది.

**ఇద్దరికి ఒకే తరహాలో నోటీసులతో గందరగోళం**

మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసులో కరీంనగర్‌కు చెందిన శ్రీనివాస్, కర్నాటకకు చెందిన బిజెపి నాయకుడు బిఎల్ సంతోష్‌లకు సిట్ అధికారులు జారీ చేసిన నోటీసులు లు ఒకే రకంగా వుండడంతో కొంత గందరగోళం నెలకొంది. ఇద్దరికి జారీ చేసిన నోటీసుల్లో ఒకే సెల్‌ఫోన్, ఒకే ఐఎంఇఐ నంబర్ వుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. అయితే సిట్ అధికారులు ఇది తెలియకుండా చేశారా...? విచారణలో భాగంగానే ఇలా వ్యవహరించారా...? అనే దానిపై స్పష్టత కొరవడింది.

# 'మర్రి'పై వేటు

కాంగ్రెస్‌లో నెలకొన్న పరిస్థితులపై గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్నారు. ఈ ఏడాది ఆగస్టులో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్‌పై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై వారిద్దరూ హైకమాండ్‌కు తప్పుడు సమాచారం ఇస్తున్నారనిఆరోపించారు. కోమటిరెడ్డి సోదరుల విషయంలో రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి ఆయన తప్పుబట్టారు.ఒకదశలో పార్టీలోజరుగుతున్న పరిణామాలపై కలతచెందినట్లు స్వయంగా వెల్లడించారు.

# లిక్కర్ కుంభకోణంలో కదులుతున్న డొంక

ఎయిర్ వేస్ ఎప్పటి నుంచి కార్యకలాపాలు సాగించింది...? అంతకు ముందు దీని నిర్వాహకులు ఎవరు...? టేకోవర్‌కు ము ందు వున్న పరిస్థితులు ఏమిటీ...? ఆ తరువాత పరిస్థితులు ఏమిటీ...? అనే దానిపై ఈడీ కూపీ లాగింది. ఈ సంస్థ దేశ వ్యాప్తంగా అన్ని నగరాలలో చార్టెడ్ విమా నాలను అద్దెకు నడుపుతుండడంతో ఇందులో ఇప్పటి వరకు ప్రయాణించిన వారు ఎందరు...? ఇందులో రాజకీయ నేతలు ఎంతమంది వున్నారు...? వీరిలో ప్రముఖు లెందరు...? ఇదే సమయంలో ఇతరులు ఎవరు...? ఏ ఏ సందర్భాలలో వీరు ప్రయాణించారు..? వీరితో పాటు వున్న వారు ఎంత మంది...? అనే వివరాలను ఈడీ అధికారులు కేంద్ర పౌర విమానాయాన సంస్థ నుంచి సేకరించారు. ఇందులో భాగంగా కనికా టేక్రీవాల్‌ను శనివారం నాడు ఈడీ అధికారులు ఢిల్లీలో అరగంట పాటు ప్రశ్నించారు. ఈడీ అధికారులు కనికా టేక్రీవాల్‌ను ప్రశ్నించడం సాధారణ విషయమేనని అటు ఈడీ కార్యాలయ వర్గాలు, ఇటు జెట్ సెట్ గో ఎయిర్ వేస్ వర్గాలు చెబు తున్నా ఇందులో లిక్కర్ స్కాం తాలూకు ప్రశ్నలే ఎక్కువగా వున్నామని తెలిసింది. మద్యం కుంభకోణంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఢిల్లీకి తరలిన కోట్లాది రూపాయల డబ్బులు జెట్ సెట్ గో ఎయిర్ వేస్ నడిపిన ప్రైవేటు విమానాల ద్వారా తరలినట్లు ఈడీ తేల్చడంతో ఇదే విషయమై ఆ విభాగం అధికారులు కనికా టేక్రీవాల్‌ను ప్రశ్నిం చినట్లుగా తెలుస్తోంది. పౌర విమానాయాన సంస్థ నుంచి జెట్ సెట్ గో కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సేకరించిన ఈడీ అధికారులు అందులో వున్న స మాచారం ఆధారంగా కనికా టేక్రీవాల్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. ఇదే సమయంలో జెట్ సెట్ గో ఎయిర్ వేస్‌లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, ఇప్పటి వరకు సాగిన కార్యకలపాల వివరాలను ఆమె నుంచి తీసుకున్నట్లు సమాచారం. ఇదిలావుండగా ఈ కేసులో శనివారం చోటుచేసుకున్న మరో కీలక పరిణామం అభిషేక్‌రావు, విజయ్ నాయర్‌ల ఈడీ కస్టడీ పొడిగింపు. వీరి ఐదురోజుల కస్టడీ ముగియడంతో మరో ఐదురోజుల కస్టడీ కావాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా అందుకున్యాయస్థానం అంగీకరించింది. దీంతో వీరిద్దరిని ఈడీ అధికారులు మరోదఫా కస్టడీలోకి తీసుకుని విచారించసాగారు. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 24వ తేదికి వాయిదా పడింది. మరోవైపు ఈ కేసులో విజయ్ నాయర్ రిమాండు రి పోర్టులో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఈ కేసులో విజయ్ నాయర్ కీలక సూత్రధారిగా ఈడీ పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీ విజయ్‌నాయర్‌కు ముందుగానే తెలుసునని, ఇందులో భాగంగా అతను మొత్తం గోల్‌మాల్‌ను నడిపించాడని ఈడీ కోర్టుకు వెల్లడించింది. ఈ క్రమంలనే తెలుగు రాష్ట్రాల నుంచి కోట్లాది రూపాయలను ఢిల్లీకి రప్పించి అక్కడి మధ్యవర్తులను పంపిణీ చేయడంలో నాయక్ కీలకంగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. ఈ విషయం ఢిల్లీ సర్కారుకు తెలిసిందే అయినా అంతా తెలియనట్లు నటించారని ఈడీ పేర్కొంది.

# అధ్యాపక పోస్టులకు నెలలోగా నోటిఫికేషన్

15 విశవిద్యాలయాల్లోని బోధన, బోధనేతర సిబ్బంది భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ బోర్డు నియామకంపై తనకు సందేహాలు ఉన్నాయని.. వాటిని తీర్చాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ విద్యా శాఖ మంత్రికి, విద్యా శాఖ అధికారులకు లేఖ రాశారు. దీంతో విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి గవర్నర్ కార్యాలయానికి వెళ్లి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు మూలంగా గతంలో కంటే ఇంకా పారదర్శకంగానూ.. త్వరగానూ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తవుతుందని గవర్నర్‌కు వివరించారు. అలాగే రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో రిజర్వేషన్లకు ఇబ్బందులు రావని.. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిబంధనలను అమలు చేస్తూనే రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యా శాఖ మంత్రి, అధికారులు చెప్పిన అంశాలపై గవర్నర్ సంతృప్తి చెంది ఉంటారని ప్రభుత్వం భావిస్తోంది. గవర్నర్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు అనుమతి ఇస్తే వెంటనే రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. కామన్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నారు. స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించిన అనంతరం ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలకు ప్రత్యేకంగా సబ్జెక్టుల వారీగా బోర్డులను ఏర్పాటు చేస్తారు. ప్రతి బోర్డులో సబ్జెక్టు ఎక్స్‌ఫర్ట్‌తోపాటు.. యూనివర్సిటీ వీసీ సభ్యులుగా ఉంటారు. యూజీసీ నిబంధనలను అమలు చేస్తూ రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న 6 యూనివర్సిటీల్లో రిక్రూట్‌మెంట్‌కు ఒక పద్దతిలో మిగిలిన టెక్నికల్ కోర్సులను అందించే వాటిలో ఒకరకంగా.. ఇతర వృత్తి విద్యను అందిస్తున్న యూనివర్సిటీల్లో ఒక మాదిరిగా స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించనున్నారు. వేరు వేరుగా స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి.. ఇంటర్వ్యూల ద్వారా యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామక ప్రక్రియను కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించనుంది.

## వారం - వర్జ్యం

**20-11-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
ఏకాదశి ఉ.06-58; హస్త రా.10-21
శేష వర్జ్యం ఉ.07-50
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** గృహ రుణాలు తీరుస్తారు. కాలాను గుణంగా చేసే వ్యాపారులకు లాభాలధికం.

**వృషభం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తులు కొనుగోలు.

**మిథునం:** విదేశీ ప్రయాణ యోగం. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** పనులు నిదానంగా సాగుతాయి. సంయమనం కోల్పోకండి.

**సింహం:** వివాదాలు సమసిపోతాయి. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** శత్రువులు మిత్రులవుతారు. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. వాహన యోగం.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ఊహించని ధన లాభం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. చిరు వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'పోడు'పై పోరుబాట

కీలకమని ఎంపీ ఉత్తమ్ ప్రస్తావించారు. తొలుత నియోజకవర్గాల్లో పోరాటాలు చేసి రైతులు,ఇతర వర్గాల నుంచి అభిప్రాయాలు, డిమాండ్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించాలన్నారు. 32 జిల్లాల్లో ఆందోళనలు చేసిన తర్వాత గవర్నర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ పోరాటాలను చాలా కీలకంగా భావించి పని చేద్దామని పార్టీ నేతలు, శ్రేణులకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నుంచి డిసెంబర్ 5లోపు ఈ కార్యక్రమాలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమాలపై సలహాలు,సూచనలు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి కోరారు.

**దశల వారీగా పోరాటాలు చాలా అవసరం: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

దశలవారీగా పోరాటాలు చాలా అవసరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం,రైతుల అంశాలు ఇప్పుడు కూడా చాలా కీలకం అన్నారు.

ముందు నియోజకవర్గాలలో పోరాటాలు చేసి ఆ కార్యక్రమాల ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్, ఇన్ పుట్స్‌తో చీఫ్ సెక్రటరీకి వినతి పత్రం ఇవ్వాలని అన్నారు. అలాగే జిల్లాల్లో చేసిన తర్వాత గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వాలని, ఈ పోరాటాలను చాలా కీలకంగా భావించి పని చేద్దామని ఉత్తమ్ కోరారు.



వారణాసిలో శనివారం తమిళసంగమం ప్రారంభించిన ప్రధాని మోడీ

# కాశీలో తమిళసంగమం ప్రారంభించిన ప్రధాని మోడీ

**వారణాసి, నవంబరు 19:** ప్రధాని తన నియోజకవర్గం వారణాసిలో నెలరోజులపాటుజరిగే తమిళ సంగమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారణాసి, తమిళనాడుకు ఉన్న పురాతన సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కొనసాగే ఈ నెలరోజుల కార్యాచరణను ప్రధానిమోడీ లాంభచనంగా ప్రారంభించారు. 2500 మందికిపైగా తమిళనాడునుంచి వచ్చిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. సదస్సుల్లో పాల్గొంటారు.స్థానిక ప్రజలతో ముఖాముఃః నిర్వహిస్తారు. అదే వృత్తి, ప్రవృత్తుల్లో కొనసాగుతున్న ప్రముఖులతో భేటీ అవుతారు. పండితులు, వాణిజ్యవేత్తలు, కళాకారులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులందరితోనూ పరస్పరం తమతమ అభిప్రాయాలు, విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఈ వేడుక వీలు కల్పిస్తుందని ఈ సందర్భంగాపేర్కొన్నారు. చేనేత, చేతివృత్తులు, పుస్తకాలు, డాక్యుమెంటరీలు, వంటకాలు, కళాకృతులు, చరిత్ర, పర్యాటక ప్రాంతాలు వంటివి ఈ కార్యక్రమంలో చోటుచేసుకుంటాయని నిర్వాహకులు వెల్లడించారు. మద్రాసుఐఐటి, బనారస్ హిందూ యూనివర్సిటీలు రెండు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.



## ఫార్ములా ఎఫ్-3, ఎఫ్-4 రేస్‌లకు వచ్చే సందర్శకుల ప్రవేశద్వారాలు, పార్కింగ్ కేంద్రాల వివరాలు

**హైదరాబాద్, నవం బరు 19, ప్రభాతవార్త:** నగరంలో ట్యాంక్‌బండ్ తీరాన ఆదివారం జరగనున్న ఫార్ములా ఎఫ్3, ఎఫ్4 రేస్‌లకు వచ్చే సందర్శకుల కోసం పోలీసు శా ఖ ప్రవేశ ద్వారాలను, వారి వాహనాల కోసం పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రీన్ స్టాండ్ వన్ ద్వారా వచ్చే సందర్శకులకు సచివాలయం ఎదురుగా, స్టాండ్ 2 , 3 ద్వారా వచ్చే సందర్శకులకు ఎన్టీఆర్ ఘాట్ లోపల, స్టాండ్ 1 ద్వారా వచ్చే సందర్శకులకు లుంబినీ పార్క్ ఎదుట, లేక్‌వ్యూ స్టాండ్ 1, 2 ద్వారా వచ్చే సందర్శకులకు ఎన్టీఆరర్ గార్డెన్ ఎదుట, గ్రీన్ స్టాండ్ 2, 3, 4, 5 ద్వారా వచ్చే సందర్శకులకు ఎన్టీఆర్ గార్డెన్ లోపల, పడోక్ ప్లాటినం ద్వారా వచ్చే సందర్శకులకు ఐ మ్యా క్స్ వద్ద, స్టాండ్ 4, 5, 6 ద్వారా వచ్చే సందర్శకులకు సైఫాబాద్ ట్రాఫిక్ పిఎస్ వెనకాల కూర్చునే ఏర్పాటు చేశారు. కాగా సందర్శకులు గేట్ వన్ గేట్ 2 అయితే తె లుగుతల్లి జంక్షన్ నుంచి గేట్ 3 అయితే ఐ మ్యాక్స్ రోటరీ వద్ద నుంచి, గేట్ 4 అయితే ఐ మ్యాక్స్ వద్ద నుంచి గేట్ 5, 6 అయితే ప్రింటింగ్ ప్రెస్ వద్ద నుంచి రావా ల్సి వుంటుంది. కాగా ఇదే సమయంలో సందర్శకులు తమ వాహనాలను కేటాయించిన ప్రాంతాలలోనే నిలపాల్సి వుంటుంది. సందర్శకుల కోసం పార్కింగ్ కేంద్రాల నుంచి ప్రవేశ ద్వారాల వరకు షటిల్ సర్వీసులను నడుపుతారు. వాహనదారుల వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా, నిజాం కాలేజి గ్రౌండ్ లను ఎంపిక చేశారు.

## ఆయిల్‌పామ్ సాగుకు జీఎస్టీ భారం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** జీఎస్టీ ప్రభావం ఆయిల్‌పామ్ సాగుపై చూపుతోంది. ఆయిల్‌పామ్ సాగులో ప్రధానంగా మైక్రో ఇరిగేషన్ పరికరాల అవసరం ఉంటుంది. అయితే మైక్రో ఇరిగేషన్ పరికరాలపై జీఎస్టీ వేయడంతో వాటిని భరించలేక రైతులు ఆయిల్‌పామ్ సాగు పట్ల వెనుకడుగు వేస్తున్నారు. జీఎస్టీ కారణంగా ఎకరానికి 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ అదనపు భారం పడుతోంది. నాలుగు ఎకరాలకు 15 వేల రూపాయల వరకూ అదనంగా ఖర్చు చేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆయిల్‌పామ్ రైతులకు మైక్రో ఇరిగేషన్ యూనిట్లు మంజూరైనా జీఎస్టీ భారం భరించ లేక ఈ సాగు పట్ల ఆసక్తి కనపరచడం లేదు.

## పర్యావరణహిత మైనింగ్‌పై దృష్టి

### సింగరేణి డైరక్టర్ చంద్రశేఖర్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** మారిన పర్యావరణహిత చట్టాల నేపథ్యంలో ప్రకృతి, ప్రజలకు హాని కలగని విధంగా బొగ్గు ఉత్పత్తి సాధించాలని సింగరేణి డైరక్టర్ ఎస్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఎంఇఎఐ, సింగరేణి ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మైనింగ్ ప్రక్రియ భూమి పొరలను పేల్చడం ద్వారా నిర్వహిస్తున్నామని, దీనివల్ల పర్యావరణానికి, ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని నివారించే చర్యలు చేపడుతున్నప్పటికీ ఇవి సరిపోవన్నారు.

## విషవాయువుతో అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందిస్తాం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 19, ప్రభాతవార్త:** సికిందరాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లి లోని కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాలలో ఈ నెల 18న వ్యాపించిన విషవాయువుతో అస్వస్థతకు లోనైన ఇంటర్ విద్యార్థినులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా విషవాయువు ఏ కారణంతో వ్యాపించిందో వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు, వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం విషవాయువు వ్యాపించి అస్వస్థతకు గురై మారేడ్ పల్లిలోని గీతా నర్సింగ్‌హోమ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఆయన పరా మర్శించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని ల్యాబ్‌లో నుంచి విషవాయువు వ్యాపించిందా లేదా, కళాశాల పక్కన ఉన్న చెత్త డంపింగ్‌యార్డు నుంచి రసాయ విషవాయువు లీకై వ్యాపించిందా అని వివిధకోణాల్లో విచారణ జరిపిస్తామన్నారు. అస్వస్థతకు గురైన ఇంటర్ విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగానే ఉన్నదన్నారు. కొందరు బాలికలు బలహీనంగా ఉండడం, విషయవాయువుతో భయాందోళన చెందడం వల్ల కోలు కోలేకపోతున్నారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మారేడ్‌పల్లి తహసీల్దార్ కె.మాధవిరెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ సాయిశంకర్, గీతా నర్సింగ్‌హోమ్ ఎండి డాక్టర్ రామ్‌చంద్రారెడ్డి, బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విషవాయువుతో అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

## రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై దృష్టి

### 2021-22 నాటికి రూ.11.55 లక్షల నమోదు

### 2022-23లో జిఎస్‌డిపిని మరింత పెంచేలా చర్యలు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ స్థూల ఉత్పత్తిని మరింత పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా వివిధ రంగాల పనితీరును మెరుగుపరచడం కోసం ఉన్నతాధికారులు మేధోమథనం నిర్వహిస్తున్నారు. అందుబాటులో ఉన్న వనరులు, అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి రేటు పెరుగుతుండగా, అదే సమయంలో జాతీయ సగటు కంటే అధికంగా నమోదవుతుండడం విశేషం. 2013-14 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్‌డీపీ 4,51,580 కోట్ల రూపాయలు కాగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా అది ప్రతీ ఏటా పెరుగుతూ వస్తోంది. ఈ విధంగా గత ఆర్థిక సంవత్సరాంతానికి జీఎస్‌డీపీ రెండు రెట్లు పెరిగింది. ఈ నేపథ్యంలోనే 2021-22 ఆర్థిక సంవత్సరానికి జీఎస్‌డీపీ 11,54,860 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇక 2015-16 ఆర్థిక సంవత్సరం నుండి జాతీయ సగటు కంటే తెలంగాణ జీఎస్‌డీపీ వృద్ధి రేటు అధికంగా నమోదవుతోంది. అయితే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ రేటు మరింత పెరిగేందుకు దోహదపడే అంశాలను గూర్చి వ్యవసాయ, పరిశ్రమలు, ఐటీ, తదితర శాఖలకు సంబంధిన ఉన్నతాధికారులతో ప్రభుత్వ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు చర్చిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే వ్యవసాయ, దాని అనుబంధ రంగాలైన పశు సంవర్థక, ఉద్యాన, మత్స్య శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర రంగాలపై చర్చలు పూర్తయ్యాయి. ప్రధానంగా వ్యవసాయ రంగంలో ముఖ్యమైన, దేశ, అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉన్న పంటల సాగుపై దృష్టిసారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నాయి. అంతేకాకుండా ఆ పంటలకు సంబంధించి అధిక దిగుబడి, ఉత్పాదకతే లక్ష్యంగా విధానపరమైన మార్పులను చేపట్టాలని ఈ చర్చల్లో ఉన్నతాధికారులు సూచించారు. అదేవిధంగా ఉద్యాన రంగాన్ని పరిపుష్టి చేయడం, పంటల కోత తర్వాత మెరుగైన నిర్వహణ, వ్యవసాయ రంగంలో యాంత్రాల వినియోగం, అధిక దిగుబడి, తక్కువ పెట్టుబడి అయ్యే నూతన వంగడాలపై పరిశోధనలు, విస్తరణ ద్వారా రాష్ట్ర వృద్ధి రేటును వేగంగా పెంచేందుకు అవసరమైన వ్యూహాలను రూపొందించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితోపాటు రాష్ట్రంలో సరళతర వాణిజ్యం, జీవన ప్రమాణాలు మెరుగుదలను పెంచే అంశాలపై విధానపరమైన, వ్యూహాత్మకమైన రీతిలో ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. అంతేగాకుండా ఆయా రంగాలలో ప్రస్తుతం ఉన్న విధానాలను అమలు చేయడంలో ఎదురవుతున్న లోటు పాట్లను అధికమించి అవి పునరావృతం కాకుండా మార్పులు చేయడం ద్వారా అభివృద్ధి సాధించవచ్చని బలంగా నమ్ముతున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు మరింతగా వచ్చేలా చేసేందుకు ప్రస్తుతం ఉన్న పాలసీల్లో సైతం అవసరమైతే మార్పులు, చేర్పులూ చేయాలని భావిస్తున్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించిన జస్టిస్ చంద్రయ్య

**హైరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 19, ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాలలో ఈ నెల 18న సంభవించిన విష వాయువుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను రాష్ట్ర మానవ హక్కుల కమి షన్ చైర్‌పర్సన్ జస్టిస్ జి.చంద్రయ్య పరామర్శించారు. కళాశాల సమీపంలో ఉన్న గీతా నర్సింగ్ హోంలోని విషవాయువుతో అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించారు. విషవాయువుతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికాకూడదని, అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని బాధితులకు జస్టిస్ చంద్రయ్య హామీ ఇచ్చారు. విద్యార్థులు కోలుకుంటున్నారన్నారు. విషవాయువు ఏ కారణంతో లీకైందనే విషయమై దర్యాప్తు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మారేడ్‌పల్లి తహసీల్దార్ కె.మాధవిరెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ సాయిశంకర్, మానవ హక్కుల కమిషన్ సభ్యులు శ్రీనివాస్‌రావ్, డి.ఎస్.పి.సత్తయ్య, లీగల్ సర్వీస్ అధికార ప్రతినిధులు దయాకర్‌రావ్, సురేశ్, డి.శ్రీనివాస్‌గౌడ్, కస్తూర్బా గాంధీ కళాశాల మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతినిధులు, గీతా నర్సింగ్‌హోం వైద్యబృందం పాల్గొన్నారు. అదేవిధంగా హైదరాబాద్ జిల్లా లీగల్‌సెల్ జడ్జి కె.మురళీ మోహన్ విషవాయువు వ్యాపించి అస్వస్థతకు గురైన ఇంటర్ బాలికలను పరామర్శించారు.



మారేడ్‌పల్లిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించాక మాట్లాడుతున్న మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య తదితరులు

## భారత్, బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ముమ్మర కసరత్తులు

### బ్రిటన్ ప్రధాని రిషి సునాక్

**లండన్, నవంబరు 19:** జి 20 సదస్సు వేదికగా ప్రధాని మోడీ, యూకె ప్రధాని రిషి సునాక్ భేటీ తర్వాత ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. భారత్, యూకె స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై వీలైనంత త్వరగా విజయవంతమైన ముగింపు ఇచ్చేందుకు ఇంగ్లాండ్ కృషి చేస్తుందని సునాక్ పునరుద్ఘాటించారు. జి20 సదస్సులోని అంశాలను అక్కడి పార్లమెంట్‌కు వివరిస్తూ ఈ మేరకు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష లేబర్ పార్టీకి చెందిన కీర్ స్టార్మర్, సొంత కన్జర్వేటివ్ పార్టీకి చెందిన ఎంపిలు పలు ప్రశ్నలు లేవనెత్తారు. వాటన్నింటికీ రిషి సమాధానమిచ్చారు. భారతత్‌తో ఒప్పంద ప్రక్రియను ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో తెలపాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. దీనిపై సునాక్ స్పందిస్తూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత ప్రధాని మోడీతో చర్చించడం సమంజసం కాదు. ఒప్పందానికి సంబంధించిన కీలక చర్చలు అక్టోబరు చివరి నాటికే ముగిశాయి. తదనుగుణంగా ఇరు దేశాల అధికారులు పనిచేస్తారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకుంటూ రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటాం అని సునాక్ పార్లమెంట్‌కు వివరించారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరి గురించి కొందరు నేతలు సునాక్‌ను ప్రశ్నించారు. దీనిపై స్పందించిన సునాక్ యుద్ధం విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉందని చెప్పారు. ఉక్రెయిన్‌పై రష్యా దూకుడుని భారత్ తప్పు పట్టిందని చెప్పారు. అయితే కొన్ని నిర్ణయాలు ప్రభుత్వ అజెండాను అనుసరించి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. మరోవైపు భారత్, యూకె మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకూడదని, రక్షణ రంగంలో సంబంధాల బలోపేతంపైనా చర్చించామని రిషి సునాక్ పేర్కొన్నారు. ప్రతి యేడాది 30 యేళ్ల లోపు వయసున్న 3000 మంది భారత విద్యార్థులకు ప్రత్యేక వీసాలు మంజూరు చేయాలని నిర్ణయించామని, దీనివల్ల అటు భారత్ విద్యార్థులకు, బ్రిటన్ విద్యార్థులకు కూడా మేలు జరుగుతుందని సునాక్ వివరించారు. ఇండోనేషియాలో నిర్వహించిన జి20 సదస్సు వేదికగా భారత్ ప్రధాని మోడీ, యుకె ప్రధాని రిషిసునాక్ తొలిసారి సమావేశమయ్యారు. 2030 నాటికి ఇరుదేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలన్న దానిపై ఇరుదేశాల నేతలు చర్చించినట్లు బ్రిటన్ విదేశాంగశాఖ ప్రకటనలో తెలిపింది.




## మోడీ డిగ్రీ వివాదంపై ఢిల్లీ హైకోర్టు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 19:** ఢిల్లీ యూనివర్సిటీలో పరీక్షలురాసిన విద్యార్థుల వివరాలు అందచేయాలని 1978 సంవత్సరంలో బిఎ పరీక్షలురాసిన విద్యార్థుల వివరాలు కావాలని కోరుతూ దాఖలయిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు విచారణజ రిపింది. ఈ సంవత్సరంలోనే ప్రధాని నరేంద్రమోడీ కూడా తన డిగ్రీపరీక్షలు రాసినట్లు చెపుతున్నందున ఆర్‌టిఐ కార్యకర్త ఒకరు సహచట్టం పరిధిలో ఈరికార్డులు కావాలని కోరారు. దీనిపై ఢిల్లీ హైకోర్టులో దాఖలయిన పిటిషన్‌పై విచారించిన జస్టిస్ యశ్వంత్ వర్మ ఈనెల 15వ తేదీ విచారణచేస్తూ ఢిల్లీ యూనివర్సిటీనుంచి ఇప్పటివరకూ ఎవ్వరు ప్రతినిధులు హాజరు కానందున విచారణను వాయిదా వేస్తున్నట్లుప్రకటించారు. కేంద్ర సమాచార కమిషన్ ఇందుకు సంబంధించి ఢిల్లీ యూనివర్సిటీని దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని ఇవ్వాలని సూచించింది. అంతేకాకుండా 1978లో బిఎ పరీక్షల్లో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల జాబితా పూర్తి వివరాలుకూడా ఇవ్వాలని ఆదేశించింది. అయినా అందకపోవడంతో పిటిషనర్ ఢిల్లీ హైకోర్టులో వ్యాజ్యాం వేసారు. దీనిపై విచారణచేసిన జస్టిస్ యశ్వంత్‌వర్మ బెంచ్ ఢిల్లీ యూనివర్సిటీ ప్రతినిదులు ఎవ్వరూ రాకపోవడంతో విచారణను వాయిదావేసింది. ఏకంగా 2023 మే నెల మూడో తేదీకి వాయిదావేస్తున్నట్లు జస్టిస్ వెల్లడించారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 14

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 14 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,997పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6079 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,54,345 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,718మంది కోలుకోగా (99.49శాతం) శనివారం 50 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 168కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 11 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## టాలీవుడ్, కోలీవుడ్ మధ్య వివాదం

- థియేటర్లలో తెలుగు మూవీలకే ప్రాధాన్యతపై గరంగరం
- వివాదాస్పదంగా నిర్మాతల మండలి నిర్ణయం
- 22న టాలీవుడ్, కోలీవుడ్ మధ్య చర్చలు!

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** సంక్రాంతి, ఉగాది పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని థియోటర్లు తెలుగు సినిమాల విడుదలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. దీనిపై ఈ నెల 22వ తేదీన రెండు చిత్ర పరిశ్రమల ప్రముఖుల మధ్య చర్చలు జరగనున్నట్లు సమాచారం. పండుగలకు డబ్బింగ్ చిత్రాలను పక్కన పెట్టాలనే నిర్ణయం పట్ల తెలుగు చలన చిత్ర పరిశ్రమ, తమిళ (కోడంబాకం) చిత్ర పరిశ్రమ (కోలీవుడ్) మధ్య మనస్పర్థలు తలెత్తాయి. తెలుగు సినిమాలకు థియోటర్లను కేటాయించాలని తెలుగు చిత్ర నిర్మాతల మండలి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనినఎగ్జిబిటర్లకు అధికారికంగా లేఖ రాయడంపై ముఖ్యంగా తమిళ దర్శకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మా సినిమాలకు థియేటర్లు ఇవ్వకపోతే తెలుగు సినిమాలకు మేము కూడా ఇవ్వమని కొందరు కోలీవుడ్ దర్శకులు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. తెలుగు సినిమాలను కోలివుడ్ ఆదరిస్తుండగా, తమిళ సినిమాలను (తెలుగు డబ్బింగ్) ఆపడం ఏమటని తమిళ చిత్ర పరిశ్రమ తప్పు పడుతోంది. తెలుగు సినిమాలను కోలివుడ్‌లో ఏ విధంగా ఆడిస్తారో మేమూ చూస్తామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి విడుదలకు ఏర్పాట్లు జరుగుతుండగా, మరోపక్క అనూహ్యంగా ప్రముఖ తెలుగు చిత్ర నిర్మాత దిల్ రాజు తమిళ హీరో విజయ్‌తో నిర్మించిన ద్విభాషా చిత్రం (తమిళం, తెలుగు) వారసుడు, అలాగే అజిత్ కుమార్ నటించిన తునీవ్ చిత్రాలను కూడా వచ్చే సంక్రాంతికే విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. వారసుడు, తునీవ్ లాంటి అనువాద చిత్రాలకు రెండో ప్రాధాన్యతగా ప్రదర్శించాలని, కేవలం తెలుగు చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఎగ్జిబిటర్లకు రాసిన లేఖలో వెల్లడించింది. తెలుగు చలన చిత్రాల పెరిగిన నిర్మాణ వ్యయంతో పాటు, నిర్మాతల శ్రేయస్సు కోరి తెలుగు సినిమాను కాపాడుకోవాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపింది. వచ్చే ఏడాది సంక్రాంతి, దసరా పండగలకు స్ట్రయిట్ తెలుగు సినిమాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని సూచించింది. దీనికి సంబంధించి 2017 సంవత్సరంలో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి సైతం నిర్ణయం తీసుకుందని ఆ లేఖలో వెల్లడించింది. అంతే కాకుండా స్ట్రయిట్ సినిమాలు ఉండగా, డబ్బింగ్ చిత్రాలకు థియోటర్లు ఎలా ఇస్తామంటూ గతంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఘాటుగా వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా నిర్మాతల మండలి గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో తమిళ చిత్ర పరిశ్రమ స్పందిస్తూ ఈ నిర్ణయాన్ని తప్పుపట్టింది. అంతే కాకుండా ఇలాగైతే కోలివుడ్‌లో తెలుగు సినిమాలను థియోటర్లలో ప్రదర్శించకుండా నిలుపుదల చేయాల్సి వస్తుందని హెచ్చరించింది. దీంతో నిర్మాతల మండలి నిర్ణయంపై తెలుగు చలన చిత్ర పరిశ్రమలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. డబ్బింగ్ సినిమాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల థియోటర్లలో ఆపడం సాధ్యమయ్యే పనికాదని వ్యాఖ్యానించారు. ఇదే దారిలో పలువురు నిర్మాతలు సైతం వ్యతిరేకిస్తున్నట్లు తెలియవచ్చింది.


## పార్టీని నడిపే పద్ధతిదేనా?

### ఎమ్మెల్యేలను కాపాడుకోవడంలో ఉత్తమ్, భట్టి విఫలం: జగ్గారెడ్డి ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వంపై, పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై పార్టీ సీనియర్ నేత, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు. పార్టీని నడిపే తీరు ఇది కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు శనివారం సాయంత్రం జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. పార్టీ భవిష్యత్తుపై చర్చించేందుకు నేరుగా భేటీ అయ్యేందుకు కూడా సమయం లేదా? అని రాష్ట్ర ముఖ్యనేతలను నిలదీశారు. జూమ్ మీటింగ్‌లతో ఉపయోగం ఏముంటుందని విమర్శించారు. పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాపాడుకోవడంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు కుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ఫెయిల్ అయ్యారని శనివారంనాడు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికం ఠాగూర్ సిస్టంను సెట్ చేయడం లేదన్న ఆయన పార్టీలో ప్రక్షాళన అవసరమని అభిప్రాయపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్‌ఎస్,బిజెపి పార్టీలు చెరో రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని, రేవంత్‌రెడ్డి రూ.50 కోట్లు ఖర్చు పెడితే అందరూ పనిచేసేవారన్నారు. ఉప ఎన్నికలో డబ్బు ఖర్చు పెడుతామని ఎఐసిసికి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. పార్టీ గెలిస్తే రేవంత్‌రెడ్డి ఖాతాలోకి... ఓడితే మిగతా వారికి అంటగడతారా? అని జగ్గారెడ్డి మండిపడ్డారు.

## తన చిన్నారితో జి20 సదస్సుకు హాజరైన ఇటలీ ప్రధాని

### విమర్శలను ఘాటుగా తిప్పికొట్టిన జార్జియా మెలోనీ




**రోమ్, నవంబరు 19:** ఇండోనేషియా వేదికగా ఇటీవల జి20 సదస్సు జరిగిన విషయం తెలిసిందే. తన ఆరేళ్ల చిన్నారితో కలిసి ఈ సదస్సుకు హాజరు కావడంపై ఇటలీ ప్రధాని జార్జియా మెలోని పై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే వాటిని ఆమె తిప్పికొట్టారు. నన్ను విమర్శిస్తోన్న వారికి ఒకటే ప్రశ్న. నేను నా కుమార్తెను ఎలా పెంచాలనేది మీకు సంబంధించిన విషయమని అనుకుంటున్నారా? కానేకాదు. తల్లిగా బాధ్యతల విషయంలో నాకు నచ్చినట్లుగా వ్యవహరించే హక్కు ఉంది. చిన్నారికి అమ్మ దూరంగా ఉందనే బాధ తెలియకుండా చేస్తూనే ఈ దేశం కోసం పనిచేసే హక్కు కూడా ఉంది అని కుండబద్దలు కొట్టారు. మెలోనీ తన కుమార్తెను జి20 సదస్సుకు తీసుకెళ్లడాన్ని విమర్శిస్తూ స్థానికంగా ఓ వార్తాపత్రికలో కథనం ప్రచురితమైన తర్వాత ఈ వివాదం మొదలైంది. కార్మికులు ఎవరూ తమ కుమార్తెలను ఫ్యాక్టరీకి తీసుకెళ్లరు. ఒకవైపు తన బిడ్డకు కూడికలు, తీసివేతలు చెబుతూనే మరోవైపు చైనాతో చర్చలు జరపడంలో మెలోనీకి ఎలాంటి సమస్యలు ఎదురుకావేమో! ఆమె స్థానంలో నేనుంటే బాలిలో పెద్దలతోనే కలిసి పర్యటిస్తా. ఏమైనా ఉంటే మీ నాన్నను అడుగు. నేను త్వరలోనే తిరిగొస్తా అని కుమార్తెకు చెబుతా అని అందులో వ్యంగ్యంగా రాసుకొచ్చారు. ఈ తరహా విమర్శలపై మెలోనీ తాజాగా గట్టిగా స్పందించారు. ఇటలీ ప్రతిపక్ష నేత, అజియోన్ పార్టీకి చెందిన మారా కార్ఫాగ్నా సైతం మెలోనీకి అండగా నిలిచారు. నేను నా కుమార్తెను సదస్సులకు, రాజకీయ సమావేశాలకు తీసుకెళ్లా. మాతృమూర్తుల అభిప్రాయాలను ఎవరూ నిర్ణయించకూడదు అని ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా బ్రదర్స్ ఆఫ్ ఇటలీ పార్టీకి చెందిన మెలోని ఇటీవలే దేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యారు. జి20 సభ్యదేశాల అధినేతల్లో ఆమె ఒక్కరే మహిళ కావడం గమనార్హం.


కాళోజీ నారాయణరావ్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్
తెలంగాణ రాష్ట్రం, వరంగల్, ఆటోనగర్ రోడ్, వరంగల్-506002
ఫోన్ నెం.0870-2454555, ఇ-మెయిల్ ఐడి: knruhswgl15@gmail.com

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం.04/KNRUHS/TS/2022-23, తేది: 19.11.2022
"కాళోజీ నారాయణరావ్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, తెలంగాణ రాష్ట్రం, వరంగల్ యందు ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసుల" ఏర్పాటుకు 22.11.2022 నుండి 06.12.2022 వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. ఇ-టెండరునకు సంబంధించి అన్ని వివరములను వెబ్‌సైటు: tender.telangana.gov.in పై చూడవచ్చును. సం/-. రిజిస్ట్రారు, KNRUHS, వరంగల్.
DIPR.No.9241-PP/CL/Advt/1/2022-23 తేదీ: 19.11.2022



తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ కార్యాలయం, PIU రంగారెడ్డి జిల్లా
సంక్షిప్త టెండర్ ప్రకటన
నం. TO/08/2022-23 తేది: 18.11.2022
హైదరాబాద్ ENC PR ఎర్రమంజిల్ కాలనీ కార్యాలయ సముదాయంలో AMC 2022-23 గ్రాంట్ క్రింద, రూ.54.50 లక్షల అంచనా వెలతో వార్షిక నిర్వహణ పనులు మొత్తం (9) నం॥ పనులు. జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ PIU రంగారెడ్డి జిల్లా కార్యాలయం నుండి టెండర్ షెడ్యూల్స్ 21.11.2022 నుండి 29.11.2022 సా.5.00గం.ల వరకు పొందవచ్చును మరియు జారీ అయిన తేదీ నుండి 30.11.2022న మ.3.00గం. వరకు పాల్గొనవచ్చును. ఇతర వివరాలు DPRE PIU RR జిల్లా కార్యాలయం నుండి పొందవచ్చును. ఇ-మెయిల్ ఐడి eepiurr@telangana.gov.in కార్యాలయం లాండ్ లైన్ నంబరు 040-23323834.
సం/-. జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్, PIU రంగారెడ్డి జిల్లా.
DIPR.No.2342-DP/CL/Advt/1/2022-23 తేదీ: 19.11.2022



తెలంగాణ ప్రభుత్వం
దమ్మాయిగూడ మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
EOI.No.E1/RDP/DMG/2022-23 తేది: 19.11.2022
దమ్మాయిగూడ మునిసిపాలిటీలో ప్రతిపాదిత రహదారులల, రోడ్ వెడల్పులో ప్రభావితం కానున్న నిర్మాణాల వ్యక్తిగత స్కెచ్‌ల తయారీ HMDA అనుమతి RDP ప్రకారం, రోడ్డు వెడల్పులో ప్రభావితం అయ్యే వ్యక్తిగత నిర్మాణాలకు సంబంధించి రోడ్ వెడల్పు మార్కింగ్‌ల నిమిత్తం పేరొందిన ఏజెన్సీ/సంస్థల నుండి దమ్మాయిగూడ మునిసిపల్ కమిషనర్ ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తున్నారు. HMDA ఈ మునిసిపాలిటీలో 2.10 కి.మీల పొడవు రోడ్ అభివృద్ధి ప్లాన్‌లు ఆమోదించింది. వాటిలో RDP అనుమతి పొందిన రోడ్ వెడల్పుతో 140 నిర్మాణాలు ప్రభావితం అవుతున్నాయి. ఆసక్తి గల ఏజన్సీ/సంస్థలు ఒక్కొక్క నిర్మాణానికి ఫైనాన్షియల్ ఆఫర్‌తో సహా సీల్డు కొటేషనులు ఆసక్తి వ్యక్తీకరణలు పంపించవలసినదిగా కోరడమైనది. మరియు అవసరమైన డాక్యుమెంట్‌లు ఈ కార్యాలయానికి 22.11.2022 మ.3.00గం. వరకు దాఖలు చేయవలెను. బిడ్స్ 22.11.2022న సా.5.00గం.కు తెరువబడును.
వివరణ : 1. HMDA అనుమతిపొందిన RDP ప్రకారం రోడ్ వెడల్పు కారణంగా ప్రభావితం అయ్యే వ్యక్తిగత నిర్మాణాలపై మార్కింగ్. 2. ప్రతిపాదిత రహదారులకు నిర్మాణాల యొక్క వ్యక్తిగత స్కెచ్‌ల తయారీ. కన్సల్టెన్సీకు నిబంధనలు రహదారి అభివృద్ధి ప్లాన్‌ల తయారీకి సంబంధించి ఇదే తరహా స్వభావ అనుభవం కన్సల్టెన్సీ కలిగివుండవలెను. బిడ్డర్ ఇంకా ఎక్కువ వివరాలకు కమిషనర్/మునిసిపల్ ఇంజనీర్‌ను సంప్రదించవచ్చును. దరఖాస్తుదారులు దమ్మాయిగూడ మునిసిపాలిటీ చెల్లింపునకు వీలుగా, కమిషనర్ పేరిట రూ.2000/- (రూపాయలు రెండు వేలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ తీసి (నాన్ రిఫండబుల్) EOI డాక్యుమెంట్‌తో సహా అందచేయవలెను.
సం/-. కమిషనర్, దమ్మాయిగూడ మునిసిపాలిటీ.
DIPR.No.9233-PP/CL/Advt/1/2022-23 తేదీ: 19.11.2022

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో ఈడీ తాఖీదులు అందుకుని విచారణకు హాజరైన హైదరాబాద్ వ్యాపారి చీకోటీ ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ క్యాసినో వ్యవహారం అనేది తెలుగు రాష్ట్రాల్లో నిషేధించబడినా భారత్‌లోని గోవాతో పాటు అనేక దేశాల్లో ఇది చట్టబద్ధంగా కొనసాగుతున్న జూద క్రీడగా తెలిపారు. క్యాసినోలు నిర్వహించడంవల్ల తాను ఏదో తప్పుచేశానని అనుకోవడం లేదని, ఇదంతా లీగల్‌గానే సాగిందని ఆయన వెల్లడించారు. దీనిపై ఈడీ అధికారులు తనను విచారించిన మాట నిజమేనని, అయితే తనను నమ్ముకుని తనతోపాటు క్యాసినోలకు వచ్చిన వారిపేర్లను తాను ఎక్కడా బయట పెట్టలేదని, ఇది ధర్మం కాదని ఆయన తెలిపారు. తనకు



రాజకీయాలతో సంబంధంలేదని, అన్ని పార్టీల నేతలతో పరిచయాలు వున్నాయని ఆయన చెప్పారు. తాను క్యాసినోలు నిర్వహించి తెలుగు రాష్ట్రాల నుంచి పలువురిని వాటికి తీసుకువెళ్లిన మాట వాస్తవమేనని, ఇందుకు సిగ్గుపడడం లేదని, తనలాంటి చాలామంది వీటిని నిర్వహిస్తున్నారని ఇదంతా అనేకచోట్ల జరిగేదనని ఆయన తెలిపారు. తాను నిర్వహించిన క్యాసినోలకు విఐపిలు, వివిఐపిలు వచ్చింది నిజమేనని, అయితే తాను వారి పేర్లు బయట పెట్టబోనని ఆయన తెలిపారు. కాగా ఇదే అంశంపై మెదక్ డిసిసిబి ఛైర్మన్ దేవేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ క్యాసినోలో ఎలాంటి నేరంలేదని అన్నారు. తాను గోవాలో క్యాసినోలకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. అయితే ఇందులో ఏదో జరిగిపోతుందని అనుకోవడం సరైంది కాదని ఆయన తెలిపారు.

# రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్న 'క్యాసినో'

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

హైదరాబాద్‌లోని సైదాబాద్‌కు చెందిన చిన్నపాటి రియల్టర్ చీకోటి ప్రవీణ్ విదేశాల్లో నిర్వహించిన క్యాసినోల వ్యవహారం తెలుగురాష్ట్రాల్లో రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. వాస్తవానికి ప్రవీణ్ విదేశాల్లో సొంతంగా వీటిని నిర్వహించలేదు. అక్కడి బడా క్యాసినోలకు ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు కొందరు ఇక్కడ ఏజెంట్లుగా వున్నారు. వీరంతా కలిసి తెలుగురాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, వారి బంధువులను, బడా బాబులను ప్రైవేటు విమానాలు, హెలికాప్టర్లలో నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేషియా సహా ఇంకొన్ని దేశాలలోని క్యాసినోలకు తీసుకువెళ్లడం చాలా కాలంగా జరుగుతోంది. ఇలా వెళ్లినవారు అక్కడ వారం పది రోజుల పాటు జల్సాగా గడిపి తిరిగి రావడం జరుగుతోంది. ఇంతవరకు భాగానేవున్నా ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు అక్రమంగా విదేశాలకు తరలివెళ్లినట్లు ఇదంతా ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్లు, డబ్బుల తరలింపులో హవాలా రాయుళ్ల హస్తంవున్నట్లు కేంద్ర దర్యాప్తుసంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఆలస్యంగా తెలుసుకుని విచారణ మొదలు పెట్టింది. నాలుగు నెలలక్రితం జరిగిన మొదటి దఫా విచారణలో మొదట చీకోటి ప్రవీణ్‌తోపాటు అతని అనుచరులు పాల్గొనగా మలిదఫాగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సోదరులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణ, అనంతపురం జిల్లా వైకాపా ఎంఎల్‌ఎ గురునాథ్ రెడ్డి, టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్, ప్రస్తుత నిర్మాత చార్మీ కౌర్‌లను ఈడీ విచారించింది. ఇదే సమయంలో మరికొందరికి ఈడీ తాఖీదులు ఇచ్చినట్లు తెలుస్తోంది. తాఖీదులు అందుకున్న వారు గుంబనంగా వుంటూ విచారణకు హాజరయ్యే వరకు ఎవరికీ చెప్పడం లేదు. దీంతో చీకోటి క్యాసినో వ్యవహారం తాలూకు విచారణ ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. క్యాసినో (మందు, మగువలతో పాటు ఆట పాటలతో పాటు సకల సౌకర్యాలు కలిగిన ఖరీదైన జూద గృహాలు) గురించి అందరికి తెలిసిందే. విదేశాల్లో అనేకచోట్ల ఇవివున్నా మన దేశంలో ఒక్కగోవాలోనే ఇలాంటివి వున్నాయి. పలు రాష్ట్రాల్లో పేకాట క్లబ్బులు వున్నా ఇంతటి వసతులు కలిగిన క్యాసినోలు మాత్రం ఎక్కడాలేవు. అయితే క్యాసినో ప్రియులు ఇప్పటికీ దేశంలో వేలసంఖ్యలో వుండడంతో గోవాలోని క్యాసినోలకు సంవత్సరం పొడవునా ఫుల్‌గిరాకి వుంటుంది. ఇక్కడి క్యాసినోలకు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలతోపాటు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో జూదగాళ్లు తరచూ వెళుతుంటారు. క్యాసినోల నిర్వాహకులకు ఆయా ప్రాంతాలలో లోకల్ ఏజెంట్లు వుంటారు. ఈక్రమంలో వారికి గోవాలోని క్యాసినో నిర్వాహకులు గిరాకీనిబట్టి కమీషన్లు అందజేస్తుంటారు. ఇలా గోవాలోని



క్యాసినోలకు లోకల్ ఏజెంట్లుగా పనిచేసిన కొందరు ఆ తరువాత శ్రీలంక, థాయ్‌లాండ్, నేపాల్, ఇండోనేషియా సహా ఇంకొన్ని దేశాల్లోవున్న విలాసవంతమైన క్యాసినోలలో వాటాలు పొందే వరకు లేదా వాటికి భారత్‌లో లోకల్ ఏజెంట్లుగా ఎదిగే స్థాయికి ఎదిగారు. ఇదే సమయంలో కొందరు క్యాసినో ఏజెంట్లు పొరుగునే వున్న చిన్నదేశం నేపాల్‌తో పాటు ఆ దేశానికి, సరిహద్దుల్లో భారత భూభాగంలో జన సంచారం తక్కువగా వుండే గ్రామీణప్రాంతాలలో సొంతంగా క్యాసినోలను ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగి దండిగా సంపాదించసాగారు. ఇలా ఈ స్థాయికి ఎదిగిన కొందరిలో హైదరాబాద్‌కు చెందిన సైదాబాద్‌వాసి చీకోటి ప్రవీణ్, బోయిన్‌పల్లి ఆర్య సమాజ్ ప్రాంతానికి చెందిన మాధవరెడ్డితో పాటు ఇంకొందరు కొన్నేళ్లుగా శ్రీలంక, నేపాల్, ఇండోనేషియాలలో క్యాసినోలను నిర్వహించడం, లేదా అక్కడి క్యాసినోల నిర్వాహకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని తెలుగు రాష్ట్రాలనుంచి జూదగాళ్లను స్పెషల్ ఫ్లైట్‌లు, హెలికాప్టర్లలో తరచూ ఆయా ప్రాంతాలకు తరలిస్తూ దండిగా సంపాదించినట్లు ఈడీ గుర్తించింది. కాగా చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిలతోపాటు వారి అనుచరులు కొందరుకొంతకాలంగా క్యాసినో ప్రియులను శ్రీలంకకు తీసుకువెళ్లి అక్కడ వారం రోజుల పాటు క్యాసినోలలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసే వారని ఈడీ గుర్తించింది. ఇందుకోసం ఒక్కోవ్యక్తి దగ్గర మూడు లక్షలరూపాయల నుంచి ఐదు లక్షలరూపాయల వరకువసూలు చేసే వారని ఈడీకి సమాచారం అందింది. శ్రీలంకలో ఏడాది గా ఆర్థిక, రాజకీయసంక్షోభం ఏర్పడడంతో క్యాసినోలఏజెంట్లు తమ మకాంను ఇండోనేషియా, నేపాల్‌కు మార్చారని, ఇదే సమయంలో నేపాల్ పశ్చిమ బెంగాల్‌కు సరిహద్దులోభారత్‌లో గల సిలిగురి, నేపాల్, బిహార్, యుపి సరిహద్దుల్లో గలగ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా ఎవరికి అనుమానం రాకుండా జూద గృహాలను నిర్వహించే వారని ఈడీ తేల్చినట్లు తెలిసింది. ఇందులో ప్రవీణ్, మాధవరెడ్డిలు గత జూన్ నెల పదవ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ఇండో నేపాల్ సరిహద్దులో ఓ క్యాసినో ఏర్పాటు చేసి ఇందుకోసం ప్రత్యేకంగా భారీగా ప్రైజ్ మనీని గెలుపొందిన వారికి చెల్లించారని ఈడీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ డబ్బు కోట్లరూపాయలలో వుందని ఈడీ గుర్తించింది. హైదరాబాద్, వైజాగ్‌ల నుంచి ప్రత్యేక విమానంలో మొదట పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురికి అక్కడినుంచి రోడ్డు మార్గం ద్వారా నేపాల్‌లోని క్యాసినోల స్థావరాలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిని తీసుకువెళుతున్నట్లు గుర్తించిన ఈడీ అధికారులుదీనిపై పక్కా సమాచారంతో హైదరాబాద్‌లో ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్ సహా ఏడుగురు వ్యాపారుల ఇళ్లపై గత ఆగస్టునెలలో రెండు దఫాలుగా మొత్తం ఎనిమిది చోట్ల దాడులు చేసి, కీలక పత్రాలను జప్తు చేయడం సంచలనం రేపింది. ఇదే సమయంలో ప్రవీణ్, మాధవ రెడ్డిలతో పాటు మరికొందరిని మూడు రోజుల పాటుగంటల తరబడి ప్రశ్నించి అనేక ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. విచారణ అనంతరం ఈడీ అధికారులు వీరి బ్యాంకు ఖాతాలను పరిశీలించి కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారని తెలిసింది. క్యాసినోలకు కావాల్సిన నగదును హైదరాబాద్‌లోనే ఇందులో పాల్గొనే వారినుంచి వసూలుచేసి, దీనికి బదులుడాలర్ల రూపంలో హవాలా రూపంలో క్యాసినో కేంద్రాలకు తరలించినట్లు ఈడీ తేల్చడం మరింత సంచలనం రేపింది. ఇందుకోసం హైదరాబాద్‌లోని బేగంబజార్, జూబ్లీహిల్స్ లో హవాలా ఏజెంట్లు రంగంలోకిదిగి పనులు చక్కపెట్టినట్లు ఈడీతేల్చింది. ఈక్రమంలోనే ఫెమా నిబంధనలు ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణకు వచ్చిన ఈడీ అధికారులు ఆకోణంలో సమాచారం సేకరించి క్యాసినో నిర్వాహకులను విచారించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో క్యాసినోలలో పాల్గొన్న రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, సినీతారల వివరాలను కూడా ఈడీ అధికారులు సేకరించినట్లు సమాచారం. మలి దఫాగా గత బుధవారంనాడు మంత్రి తలసాని సోదారులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్‌లను ఈడీ అధికారులు ఫెమా చట్టం తాలూకు నిబంధనలు, మనీ ల్యాండరింగ్ చట్టంలో భాగంగా విచారించినట్లు తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటితోకలిసి పలువిదేశాలకు క్యాసినోలకు వెళ్లినట్లు ఈడీగుర్తించి దీని ఆధారంగానే వీరిని విచారించిన ట్లుగా తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటి అనుచరులుగా వున్న ట్రావెల్ ఏజెంట్లు విదేశాలకు బుక్ చేసిన ఫ్లైట్ టికెట్లలో కొన్ని మహేష్ యాదవ్, ధర్మేందయాదవ్‌ల పేర్లువున్నట్లు ఈడీగుర్తించినట్లు తెలిసింది. విదేశాల్లో క్యాసినోలకు హాజరైనతీరు, ఈ సందర్భంగా జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి వీరిద్దరిని ఈడీ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. విదేశాలలో క్యాసినోలలో పాల్గొనేందుకు వెళ్లిన సమయంలో ఇక్కడి నుంచి తీసుకువెళ్లిన నగదు విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించారా? లేదా? అనే అంశంపైనా ఈడీ అధికారులు తలసాని సోదరులను ప్రశ్నించినట్లు సమాచారం. వీరి తరువాత మరుసటి రోజున అనంతపురం జిల్లా వైకాపా ఎంఎల్‌ఎ గురునాథ్ రెడ్డిని, టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, నిర్మాత చార్మి కౌర్‌లను, శుక్రవారం నాడు టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణలను ఈడీ విచారించింది. ఇందులో రమణ విచారణ సమయంలో అస్వస్థకు లోనవడంతో ఆసుపత్రికి తరలించారు. ఇదే కేసులో మంత్రి తలసారి పిఎ హరీష్‌తో పాటు మరికొందరికి ఈడీ తాఖీదులు జారీ చేసింది. దీంతో క్యాసినోల వ్యవహారంపై ఈడీ విచారణ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. ●

# పదవుల పంతం..

**ఎ.వి.వి ప్రసాద్**

పశ్చిమబెంగాల్

ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల కేంద్రంపైమరింత పదునైన బాణాలను సంధిస్తున్నారు. ఒకదాని తర్వాత మరొకటి ప్రయోగిస్తూనే ఉన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బద్ధవ్యతిరేక ముఖ్యమంత్రులలో ఆమె మొదటి వారు కావడంతో మిగిలిన వారి కంటెకాస్త ఎక్కువగానే ఆమె విమర్శలు చేస్తూ ఉంటారు. ఎప్పటికైనా ఏవిధంగానైనా తాను కూడా ప్రధాన మంత్రి కావాలన్నది ఆమె రాజకీయ సంకల్పం. అలా ఆమె ఇటీవల కాలుదువ్వుతున్న వాటిలో సిబిఐ, ఇ.డిలు, పార్లమెంటరీ కమిటీలు కనిపిస్తాయి. బెంగాల్ ప్రభుత్వాన్ని శక్తిహీనం చేయడానికి కేంద్రం ఇడి, సిబిఐలను ప్రయోగిస్తున్నదంటూ విరుచుకుపడుతున్న మమత తాజాగా పార్లమెంటరీ కమిటీలపై కూడా తమ యుద్ధాన్ని ప్రకటించారు. వారం రోజుల క్రితం బీర్భూమ్ జిల్లా పార్టీ అధ్యక్షుడు 'కెస్టో'ను పోలీసులు అరెస్టు చేసినప్పటి నుంచి ఆమె రగిలిపోతున్నారు. తమకు సంబంధం లేకపోయినా, వివిధ కేసుల కింద సిబిఐ, ఇడి ఇరికిస్తున్నాయనీ, తృణమూల్ కాంగ్రెస్ నేతలలో అధైర్యాన్ని పెంచడానికే కేంద్రం అటువంటి చర్యలకు పాల్పడుతున్నదనీ ఆమె ఆరోపిస్తున్నారు. వారి బెదరింపులు చూసి మీరు భయపడకండి. మిమ్మల్ని రక్షించుకోవడానికి నా ప్రాణం ఉన్నంత వరకు ప్రయత్నిస్తూనే ఉంటాను' అంటూ తమ నేతలలో ధైర్యాన్ని కలిగించడానికి ఆమె ప్రయత్నిస్తున్నారు. వారం రోజులుగా ఈ వివాదం రగులుతున్న సమయంలోనే కేంద్రం కొన్ని పార్లమెంటరీ కమిటీల అధ్యక్షుల్ని ప్రకటించడం, వాటిలో ఒక్కటి కూడా టిఎంసికి లభించకపోవడంతో ఆమె ఇప్పుడు మరింతగా కత్తులు నూరుతున్నారు. కేంద్రానికి రెండువారాల గడువు ఇస్తున్నాననీ, ఈలోగా తప్పుదిద్దుకొనకపోతే ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రకటిస్తామనీ ఆమె హెచ్చరిస్తున్నారు. ఆమె లేవనెత్తిన ఈ కొత్త వివాదాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే టిఎంసి వాదనలో నిజం ఉన్నదనే అనిపిస్తుంది. లోక్‌సభలో ఆధిక్యత కలిగిన జాతీయ స్థాయి ఉన్న ప్రాంతీయ పార్టీలలో తృణమూల్ కాంగ్రెస్ మొదట చెప్పుకోవలసిన పార్టీయే. అందులోసందేహం లేదు. లోక్‌సభలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తర్వాత, అధిక ప్రతిపక్ష ఎంపీలున్న పార్టీగాతృణమూల్ కాంగ్రెస్‌ను చెప్పవచ్చు. ఆ పార్టీకి 36మంది ఎంపీలుండగా, తర్వాత 34 మంది ఎంపీలతో డిఎంకె పార్టీ రెండోస్థానంలో ఉంది. అది కూడా జాతీయస్థాయి కలిగిన ప్రాంతీయపార్టీయే. కానీ ఆపార్టీకి మూడుకమిటీల అధ్యక్షులను ఇచ్చి తమకు ఒక్కటికూడా ఇవ్వకపోవడమేమిటన్నది ఆమెప్రశ్న. కేంద్రానికి అనుకూలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు పార్లమెంటరీ కమిటీల



మమతాబెనర్జీ


అధ్యక్ష పదవులు కట్టబెడుతున్నారనీ, కేంద్రాన్ని వ్యతిరేకించే వారికి మొండిచేయి చూపుతున్నారనేది ఆమె ఆరోపణ. గణాంకాలు పరిశీలిస్తే ఆమె ఆరోపణల్లోఅసత్యం లేదనే అనిపిస్తుంది. పార్లమెంటరీ కమిటీలను కేంద్రం ఇటీవల పునర్వ్యవస్థీకరించి కొత్తఅధ్యక్షులను నియమించింది. కొన్ని కమిటీలకు పాతవారినే కొనసాగించింది. వివిధ పార్లమెంటరీ కమిటీలకు మొత్తం 56మంది ఛైర్‌పర్సన్‌లను నియమించగా, వాటిలో ఒక్కటి కూడా తృణమూల్ కాంగ్రెస్‌కు లభించకపోవడంతో ఈఅంశం ఇప్పుడు తీవ్రవివాదాస్పదమవుతోంది. కేంద్రానికి అనుకూలంగా ఉండే విపక్షాలకుకూడా అధ్యక్ష పదవులు పంచిపెట్టారనీ, వ్యతిరేకించే వారికి నిబంధనల ప్రకారమైనా ఒక్కటి కూడా ఇవ్వలేదనీ టిఎంసి బాహాటంగానే నిప్పులు చెరుగుతోంది. అలా ఒక్కకమిటీ కూడాదక్కని పార్టీలలో ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్)కూడా ఉంది. ఆ పార్టీకి కూడా లోక్‌సభలో 10మంది ఎంపీలుఉన్నా, ఒక్క ఛైర్మన్ పదవి అయినా లభించకపోవడం గమనించవలసిన అంశం. ఆప్ కూడా కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విషయం తెలిసినదే. గుజరాత్‌కుజరుగనున్న ఎన్నికలలో బిజెపికి గట్టిపోటీఇస్తూ అధికారంలోకి రావడానికి యధాశక్తిప్రయత్నాలు చేస్తోంది. పంజాబ్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడమేగాక, మరో రెండుమూడు రాష్ట్రాలలోనైనా అధికారంలోకి రావాలనీ, అధికారం దక్కకపోతే కనీసం ప్రధాన ప్రతిపక్షంగానైనా ఉండాలనీ ఆప్ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలోని బిజెపికి 'కంటిలోని నలుసు'లా మారడంతో ఆ పార్టీకి కూడా ఒక్క ఛైర్మన్ పదవి దక్కలేదని భావిస్తున్నారు. అయితే 21 సీట్లున్న బిజెడి(బిజూజనతాదళ్)కి మాత్రం రెండు ఛైర్మన్‌పదవులు లభించాయి. ఆపార్టీ కేంద్రంతో 'రాజీ' ధోరణిలో సాగడం అందుకు కారణమైతే కావొచ్చు. జాతీయ ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు 5 ఛైర్మన్ పదవులు లభించగా, ఎపిలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీకి 2, తెలంగాణలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌కు ఒకటి లభించాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వారికి ఒక్క ఛైర్మన్ పదవి కూడా ఇవ్వరాదని భావిస్తే టిఆర్ఎస్‌కు కూడా లభించి ఉండకూడదు. ఎందుకంటే టిఎంసి కంటె ఎక్కువగానే టిఆర్ఎస్ కేంద్రాన్ని విమర్శిస్తూంటుంది గనుక. కానీ టిఆర్ఎస్‌కు ఒక్కటైనా ఇచ్చారుగనుక ( పార్టీకి ఉన్నఎంపీలు 16) కేంద్రం విధానం టిఎంసి విమర్శిస్తున్నట్లు అదికాదనే భావించాలి. కానీ తక్కువ ఎంపీలున్నవారికి కమిటీల అధ్యక్ష పదవులు లభించడం, పార్లమెంటులో మూడవ పెద్దపార్టీ అయిన టిఎంసికి ఒక్కటి కూడా లభించకపోవడం వివాదాస్పమవుతున్నది గనుక, అది భారీ తుపానుగా మారకుండా కేంద్రం తగినచర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. ఆ ఛైర్మన్ పదవులు లాంఛనమేగనుక ఇచ్చినంత మాత్రాన కేంద్రానికి వచ్చిన నష్టంగాని, పుచ్చుకొన్నవారికి వచ్చే లాభంగాని ప్రత్యేకంగా ఏమీ ఉండదు. ఆయాశాఖలు సక్రమంగా పనిచేస్తున్నాయా, లేదా అని పరిశీలించడమే ఈ కమిటీల ప్రధాన బాధ్యత. వాటిలోఅన్ని ప్రతిపక్షాలకు చోటు లభిస్తేనే ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించినట్లవుతుంది. ఈ మార్పు కనిపిస్తేనే మంచిది. ●

# 'స్పీకర్' రేసులో హాకీమ్‌జెఫ్రీస్!

**గన్ని మోహన్**

అమెరికా

ఉభయసభల్లో స్వల్ప స్థాయి పట్టుసాధించిన అమెరికా రిపబ్లికన్లు ఇపుడు బైడెన్‌కు చెక్‌పెట్టేపనిలోపడ్డారు. ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ప్రతినిధులసభకు స్వల్ప మెజార్టీ సాధించిన రిపబ్లికన్లు ఇపుడు స్పీకర్ పదవిపై ఫోకస్ పెంచారు. డెమొక్రాట్ల తరపున గడచిన రెండుదశాబ్దాలుగా స్పీకర్‌గా వ్యవహరించిన నాన్సీ పెలోసీ జనవరి నుంచి తాను ఈ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోవాలనుకుంటున్నట్లు ప్రకటించడంతో ఇపుడు రిపబ్లికన్లు స్పీకర్ పదవిని ఎలాగైనా సాధించే పట్టుదలతో కనిపిస్తున్నారు. అందుకు భిన్నంగా ఇపుడు డెమొక్రాట్లు కూడా తమ వ్యూహచాతుర్యం ప్రదర్శిస్తూ అన్నివర్గాలకు ఆమోదయోగ్యమైన నాయకుడిని రంగంలోనికి దించుతున్నారు. 82ఏళ్ల కాలిఫోర్నియా ప్రతినిధిగా ఎన్నికైన పెలోసీ సభలోనే తన ప్రసంగంలో తన వైఖరిని ప్రకటించారు. ఈమె ప్రసంగిస్తున్న సభకు అనేకమంది రిపబ్లికన్లు హాజరుకాకూడదని నిర్ణయించుకున్నప్పటికీ ఆమెమాత్రం తాను నాయకత్వ బాధ్యతలనుంచి తప్పుకుంటానని, అయితే శాన్‌ఫ్రాన్సిస్కో ప్రతినిధిగా కొనసాగుతానని వెల్లడించారు. చట్టసభకు 35ఏళ్లుగా ఇదేస్థానం నుంచి ఆమెఎన్నికవుతూ వచ్చారు. పెలోసీ తప్పుకుంటానని ప్రకటించడంతో ఇపుడు యుఎస్ కాంగ్రెస్ సభకు భారతీయ సంతతికి చెందినవ్యక్తి రేసులోకి వచ్చారు. డెమొక్రాట్ నేతగానే భారతీయ సంతతికి చెందిన హకీమ్‌జెఫ్రీస్ స్పీకర్ అవుతారన్న ప్రచారం ఊపందుకుంది. సభ మెజార్టీనేత స్టెనీ హోయర్, సభ మెజార్టీ విప్ జిమ్ క్లైబర్న్ కూడా హాకీమ్‌కు మద్దతిచ్చారు. రిపబ్లికన్ల పట్టు పెరిగిన సభలో వీరుకూడా తమపదవులనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రతినిధులసభ సభ్యుడు రాజాకృష్ణమూర్తి మాట్లాడుతూ హాకీమ్ జెఫ్రీస్ తకు బాగాపరిచయం ఉన్న నాయకుడని, అతనొక సమర్థుడైన భారతీయ సంతతికి చెందిన నాయకునిగా ఎదిగారని వెల్లడించారు. రానున్న సభకు డెమొక్రటిక్ మైనార్టీ నేతగా కొనసాగేందుకు జాఫ్రీపేరు రావడం కూడా సంతోషంగానే ఉందని పేర్కొన్నారు. 52ఏళ్ల హాకీమ్ బ్రూక్లిన్‌ప్రాంతానికి చెందినవారు. న్యూయార్క్, బింగ్‌హాంటన్, జార్జిటౌన్ వర్సిటీ, న్యూయార్క్‌వర్సిటీ లాస్కూలు నుంచి పట్టాలుపొందారు. న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించిన హకీమ్ కీలక విధానాలపైఎంతో కృషిచేసిన నేతగా పేరుంది. అంతేకాకుండా గిట్టుబాటు ధరల్లో గృహపథకం రూపకల్పనలో కీలకమైన వ్యక్తిగా నిలిచారు. జెఫ్రీస్ స్పీకర్‌పదవికి పోటీలో ఉంటానని ప్రకటించడంతో కాంగ్రెస్ ప్రతినిధులసభకు అమెరికాలో మొట్టమొదటి నల్లజాతీయుడిగా ముద్రపడ్డారు. ట్రంప్‌పై ప్రవేశపెట్టిన పదవీచ్యుతి తీర్మానం ప్రవేశపెట్టడంలో కీలకమైన డెమొక్రాట్‌గా కూడా నిలిచారు.



హాకీమ్‌జెఫ్రీస్

ట్రంప్ తన పదవిని, హోదాను దుర్వినియోగం చేస్తున్నారని, చట్టసభల్లో మనం ఉన్నది దేనికి? ఇటువంటి వాటినుంచి అమెరికా రాజ్యాంగం, దేశాన్ని పరిరక్షించడానికి కాదా? అంటూ ఆయన ఆనాడు ట్రంప్ పదవీచ్యుతి తీర్మానంలో కీలకంగా వ్యవహరించారు. గతవారంలోనే తానుసభస్పీకర్ పదవికిపోటీలో ఉన్నానని ప్రకటించడంతో ఇప్పటివరకూ చూస్తే ఎలాంటి పోటీలేని వ్యక్తిగా ఆయన ఒక్కరే కనిపించారు. జెఫ్రీస్ ఉద్యోగవర్గానికి చెందిన సోషల్ వర్కర్ కుమారుడు. బ్రూక్లిన్ నల్లజాతీయుల గుండెల్లో నిలిచి ఉన్న వ్యక్తిగా ముద్రపడ్డారు. ఎవరు ఏంచెప్పినా వినడం, ఏ ఒక్కరి ప్రశ్నకు వెంటనే స్పందించకుండా జాగ్రత్తగా ఓర్పుగా సంయమనంతో వ్యవహరిస్తాడని జెఫ్రీస్‌కు పేరుంది. ప్రతినిధులసభలో డెమొక్రాట్లు తమ నేతను సహజంగానే ఈనెల 30వ తేదీ ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతసభ స్పీకర్‌పెలోసీతోపాటు ఇతర సీనియర్ డెమొక్రాట్లు కూడా సభలో యువతరానికి ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించే లక్ష్యంతోఉన్నారు. 435 మంది సభ్యులున్న ప్రతినిధులసభకు ఇపుడు స్పీకర్ ఎన్నిక అనివార్యం అవుతోంది. ఇపుడు ప్రతినిధుల సభాపక్ష నేతగా ఉన్న స్టెని హోయర్ వయోభారంతో ఉన్నాడు. ఆయనసైతం నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు విముఖంగా ఉన్నారు. అలాగే సౌత్‌రోలినా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జేమ్స్‌క్లిబర్న్ పేరు కూడా వాడుకలో ఉంది. జోబైడెన్ ప్రాథమిక స్థాయి ఎన్నికల ప్రచారంలోనే క్లైబర్న్ ఎంతోకీలకంగా వ్యవహరించారు. ఇపుడు డెమొక్రాట్ల పక్షనేతగా ఆయనకూడా రేసులో నిలిచేఅవకాశం ఉన్నప్పటికీ హాకీమ్ జెఫ్రీస్‌కు ఎక్కువ మద్దతు లభిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. అలాగే అమెరికా ప్రతినిధులసభాపక్ష డెమొక్రట్ నేత విప్ పదవికిసైతం డిమాండ్‌పెరిగింది. మసాచుసెట్స్‌కు చెందిన కేథరిన్ క్లార్క్ఈ పదవికి పోటీపడుతున్నాడు. అటు సభాపక్షనేత, ఇటు విప్ పదవులకుసైతం డెమొక్రాట్లపరంగా డిమాండ్ పెరిగింది. విలక్షణరాజకీయ వేత్తగా పేరుపడిన నాన్సీ పెలోసీ తైవాన్‌పర్యటన సందర్భంగా ఎంతటి వివాదాలు చెలరేగినా మొక్కవోని ధైర్యంతో ఆమె తైవాన్‌లో పర్యటించి వచ్చారు. ఓపక్క చైనా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేసింది. ఒక దశలో అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని కూడా హెచ్చరికలుచేసినా నాన్సీ పెలోసీ తైవాన్ భూభాగంలో అడుగుపెట్టి చైనీయులకు సైతం వణుకు పుట్టించారు. అలాగే హాంకాంగ్‌ను కూడా పర్యటించిన పెలోసీ ముక్కుసూటి తత్వం, విలక్షణ రాజకీయాలకు పెట్టిందిపేరుగా నిలిచారు. గతనెలలోనే ఆమె భర్తపై ఇంట్లోనే జరిగిన దాడితో ఆమె కొంత కలవరపాటుకు గురవడంతోపాటు వయోభారం మీదపడుతుండటంతో ఆమె క్రియాశీలక రాజకీయాలనుంచి దూరంగా ఉండాలని భావించారు. అందువల్లనే నాయకత్వ భాధ్యతల్లో ఉండబోనని అయితే సభలోప్రతినిధిగా మాత్రం కొనసాగుతానని ఆమెప్రకటించి సంచలనం కలిగించారు. ఇపుడు ఈపదవికి రేసులో హాకీమ్ జెఫ్రీస్‌పేరుఒక్కటే ప్రముఖంగా వినవస్తుండటంతో మరోభారతీయమూలాలున్న నాయకుడు అమెరికా చట్టసభలకు నాయకత్వం వహించనున్నాడని స్పష్టం అవుతోంది. ●

# ఐటిరంగంపై ఆర్థిక మాంద్య ప్రభావం!



రుద్రరాజు

కోవిడ్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలు తీవ్ర సంక్షోభానికి గురయ్యాయి. అత్యధికులు ఉపాధిని కోల్పోయారు. ఆకలి మరణాలు సంభవించాయి. చాలా మంది చిన్నారులు అనాధులుగా మారారు. అయితే ఇంతటి క్లిష్ట సమయంలో కూడా ఐటి రంగం మాత్రం ఒక వెలుగు వెలిగింది. ఎన్నో కొత్త నియామకాలు చేపట్టింది. ఉద్యోగులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందించింది. ఏఒక్క పని దినం కూడా వృధాకాకుండా కొవిడ్ సమయంలో వర్క్‌ఫ్రమ్ హోమ్ చేపట్టి ఉద్యోగులకు అదనపు సౌకర్యాలు అందిస్తూ ఐటి రంగం అద్భుత ప్రగతిసాధించింది. ఈ సమయంలో నిపుణులైన ఉద్యోగులకు అద్భుత అవకాశాలు లభించాయి. ప్రాంగణ నియామకాలు ఎక్కువగా జరిగాయి. ఇంతటి ప్రగతి సాధించిన ఐటీ రంగం నేడు తీవ్రసంక్షోభంతో అతలాకుతలం అయ్యే పరిస్థితులు పొంచి ఉన్నాయి. ఈసంక్షోభం ఒక్కదేశానికి చెందిన సమస్య కాదు. ప్రపంచవ్యాప్తంగా నేడు ఐటిరంగంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. దీనికిగల కారణాలు పరిశీలిస్తే నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు అధికద్రవ్యోల్బణంతో అతలాకుతలం అవుతున్నాయి. ప్రధానంగా దీనిని అదుపు చేసే ఉద్దేశ్యంతో ద్రవ్య చలామణిని అరికట్టడానికి తొలుత అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచింది. ఇదే బాటలో మిగిలిన దేశాలు కూడా ఇదే మార్గాన్ని అనుసరిస్తున్న సంగతి మనకు విదితమే. మనదేశానికి చెందిన రిజర్వుబ్యాంకు కూడా వడ్డీ రేట్లను పెంచుతూ వచ్చింది. దీనికితోడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆరంభం కావడం వెరసి ఆర్థిక మాంద్యం ముందుకు వస్తుందనే భయాలు మరింత పెరిగాయి. అంతేకాదు ఆ సంకేతాలు రోజురోజుకు ఉధృతమవుతూ వస్తున్నాయి. కొవిడ్ విపత్తులో కూడా చెక్కు చెదరకుండా అభివృద్ధిబాటలో కొనసాగిన ఐటి రంగంపై ఇది పెనుప్రభావం చూపనుంది. ముమ్ముందు ఈరంగంలో 2008నాటి గడ్డు పరిస్థితులు పునరావృతంఅయ్యే అవకాశాలున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వీస్తున్న మాంద్యం గాలులు ఐటి రంగాన్ని నేరుగా తాకాయి. మారుతున్న ఈ పరిస్థితులలో మాంద్యం తీవ్రత రానున్న ఆరు నెలల నుంచి సంవత్సరంలోపు ఐటి రంగానికి ఎక్కువగా ఉంటుందని ప్రపంచ దేశాల సిఇఒలు సైతంహెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికలు దృష్టిలో ఉంచుకుని టెక్ కంపెనీలు ఇప్పటికే దిద్దుబాటు చర్యలు మొదలెట్టాయి. వ్యయ నియంత్రణకై విభిన్న మార్గాలు అమలుపరుస్తూ కంపెనీ ఉనికిని కాపాడుకోవడానికి సతమతం అవుతున్నాయి. దీనిలో భాగంగా చిన్న ఐటికంపెనీలే కాదు బడా కంపెనీలుసైతం ఉద్యోగులను తొలగించడంలో తమ వ్యూహాలను అమలుపరుస్తున్నాయి. కొత్తగా ప్రాంగణ నియామకాలు తగ్గిపోయాయి. క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎన్నో వడపోతల మధ్య ఎంపికచేసిన అభ్యర్థులకు ఆఫర్ లెటర్ వచ్చినప్పటికీ ఉద్యోగం లభిస్తుంది అనే నమ్మకం నేడులేకుండాపోయింది. ఆఫర్ లెటర్ విషయమై అభ్యర్థులు వివరణ కోరుతూఉంటే సమాధానం ఇచ్చేవాళ్లే కరువయ్యారు. కొన్ని కంపెనీలు అయితే ఆఫర్ లెటర్ ఇచ్చినవారికి మీకు వేరొక మంచి అవకాశంవస్తే ఉపయోగించుకోండి అంటూ ఉచితసలహాలు కూడా ఇస్తున్నాయి. మరికొన్ని కంపెనీలు అయితే ఇచ్చిన ఆఫర్ లెటర్లు కూడా వెనక్కి తీసుకుంటున్నాయి. హెచ్చు వేతనాలు తీసుకునే నిపుణుల వేతనాలలో సైతం కోతలు మొదలుపెట్టారు. ఉద్యోగులకు ఇచ్చే వేతనాల పెంపు వాయిదా వేయడం లేదా తక్కువ పెంపుతో సరిపెట్టే చర్యలద్వారా ఖర్చు తగ్గించుకునే ప్రయత్నాలు ఇప్పటికే మొదలయ్యాయి. ప్రమోషన్ల సంగతి సరేసరి. ఉద్యోగుల భారాన్ని తొలగించుకోవడానికి కొన్ని కంపెనీలు అయితే మూన్ లైటింగ్ అనేది ఒక సాకుగా చూపించి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. మరికొన్ని అయితే ఉద్యోగిలో సరైన నైపుణ్య ప్రమాణాలు లేవు అంటూ తీసేస్తున్నాయి. ఐటి బూమ్ ఉన్న సమయంలో ఈ లోపాలు కంపెనీలకు కనిపించలేదు. ఇటువంటి సందర్భంలో నూతన నియామకాలు విషయంపక్కనపెడితే గతంలో ఉన్న ఉద్యోగులకే తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో అన్న గ్యారంటీ లేకుండాపోయింది. ఈ సందర్భంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలు మొదలయ్యాయి. మరొకపక్క ఇంజినీరింగ్ పూర్తి చేసుకుని ప్రాంగణ నియామకం కోసం ఎదురు చూస్తున్న



వారికి నిరాశానిస్పృహలు మొదలయ్యాయి. ఇవన్నీచూస్తే ఐటి రంగంలో సంక్షోభం ఆరంభం అయ్యిందనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పటికే మాంద్యం ప్రభావం ఐటిపై స్పష్టంగా కనిపిస్తోంది. యాపిల్, గూగుల్, ఫేస్‌బుక్ వంటి దిగ్గజ కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు సిద్ధమయ్యాయి. ఉద్యోగులను క్రమంగా తగ్గించుకోవడం, తొలగించడం, లేఆఫ్స్ ఇవ్వడం, కొత్తగా నియామకాలు ఆపడం వంటివి చేస్తున్నాయి. అమెరికాలో అయితే ఈ ముప్పు పేరిట విభిన్న టెక్ కంపెనీలు ఇప్పటికే దాదాపు 45 వేల మందిని తొలగించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ ఐటిరంగానికి రానున్నది గడ్డుకాలమే అని చెప్పవచ్చు. కొత్త ప్రాజెక్టులు వస్తాయి అనే నమ్మకం లేకుండాపోయింది. అయితే భారత దేశం ప్రపంచవ్యాప్తంగా ఎన్నోసంక్షోభాలను చూసింది. చాలా వాటిని ధీటుగాఎదుర్కొంది. అలాగే ప్రస్తుతం అమెరికా, యూరప్‌లలో నెలకొన్న తాజా ఆర్థికమాంద్యం మనదేశ ఆర్థిక వ్యవస్థపై మాత్రం ప్రభావం చూపబోదని కొందరు నిపుణులుచెబుతున్నారు. వీరి దీమాకు కారణమేమంటే ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలో మన దేశం కీలకపాత్ర వహిస్తూ ఉంది. విదేశీ ఐటి దిగ్గజాలకు దీటుగా సమాధానం చెప్పగల కంపెనీలు ఇప్పుడు మనదేశంలోఉన్నాయి. కేవలం గడచిన 20 ఏళ్లలోనే అమెరికా, యూరప్ దేశాల ఐటి కంపెనీలకు సరితూగే కంపెనీలు ప్రస్తుతం మనదేశంలో కూడా ఉన్నాయి. మరి ఇన్నిసదుపాయాలు ఉన్నప్పుడు మనం భయపడాల్సిన అవసరంలేదు అనేదికొందరి ఆశావాహుల దృక్పథం. అయితే భారతదేశ ఐటిరంగం దేశీయంగా నిర్వహిస్తున్న కార్యకలాపాల కంటే అంతర్జాతీయంగా వివిధ దేశాలకోసం నిర్వహిస్తున్న కార్యకలాపాలే ఎక్కువ. అంటే మనదేశ ఐటి రంగం దాదాపుగా విదేశీ మార్కెట్లపైనే ఆధారపడి ఉందని అర్థం. భారత ఐటిరంగం ఇంత బలంగా తయారయ్యేందుకు ప్రధాన కారణం అమెరికా, ఐరోపా దేశాలే. కారణమేమంటే భారత ఐటిదిగ్గజ కంపెనీలకు పెద్దఎత్తున క్లయింట్స్ ఆర్డర్లు ఈ దేశాలనుంచే వస్తాయి. కనుక అక్కడ ఆర్థిక వ్యవస్థ సరిగా లేకుంటే అది భారత ఐటి కంపెనీలను కకావికలం చేసే అవకాశముంది. అమెరికా, ఐరోపా దేశాలకు ఐటిసేవలు అందిస్తూ విదేశీ వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాలతోనే మన ఐటి కంపెనీలు నిలదొక్కుకుంటున్నాయి. భారత దిగ్గజ ఐటి కంపెనీల రెవెన్యూల్లో 80 శాతానికిపైగా ఉత్తర అమెరికా, యూరోపియన్ మార్కెట్ల నుంచే వస్తుందంటే పరిస్థితి మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ఒక్కసారి ఆ దేశాల్లో ఐటి కంపెనీలు దెబ్బతింటే అది భారత ఐటి కంపెనీలు, ఉద్యోగులపై ఎంతగా ప్రభావితం చేస్తాయో అంచనా వేయడం పెద్ద కష్టమేమీ కాదు. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే దేశీయంగా కూడా కొన్ని కంపెనీలు ఉద్యోగులకు లే ఆఫ్స్ ఇచ్చినట్లు వార్తలొచ్చాయి. గత సంవత్సరం అక్టోబర్‌తో పోలిస్తే ప్రస్తుతం అక్టోబర్ నాటికి 18 శాతం నియామకాలు తగ్గాయని వివిధ నివేదికలు చెబుతున్నాయి. వేతనాల పెంపు విషయంలో కూడా నీలినీడలు కమ్ముకోవడం స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని బట్టి ఇప్పటికే ఐటి రంగంలో సంక్షోభం ఆరంభమైందని తెలుస్తూ ఉంది. సరిగ్గా ఇటువంటి పరిణామాలతోనే 2008 గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ వచ్చినప్పుడు వేలాది మంది ఐటిఉద్యోగులు రోడ్డుమీద పడిన సంగతి మనకువిదితమే. ఈసారి కూడా అదే పరిణామలు జరిగే అవకాశాలు ఎక్కువే ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా, యూరప్‌లలో గడిచిన కొన్నిదశాబ్దాల్లో ఎన్నడూ చూడనంత ద్రవ్యోల్బణం ఉండడమే ఇందుకు కారణంగా వారుచెబుతున్నారు. ఈ క్రమంలో ఆటోమేషన్, రోబోటైజేషన్ వైపు ఐటిరంగం మళ్లే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇదే జరిగితే యేటా ఇంజినీరింగ్, డిగ్రీపట్టాలతో నైపుణ్యలేమితో బయటికొచ్చే లక్షల మందికిఐటి కొలువులు సాధించడం కష్టమవుతుంది. ప్రాంగణ నియామకాలు బాగా తగ్గుతాయి. ఎక్కువ జీతం ఉన్నవారిని తొలగించి తక్కువ జీతానికి పనిచేసేవారిచే నియామకాలు జరుపుతాయి. ఐటి ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా నైపుణ్యంగల సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది ఉండదని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే నిపుణుల కొరతను పరిశ్రమ ఎదుర్కొంటున్నది. ఈసమయంలో ఉద్యోగం కోల్పోయినవారు లేదా వేతనాలలో కోత ఎదుర్కొన్న ఉద్యోగులకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం తథ్యం. ఎందుకంటే ఐటి ఉద్యోగులు తమకు వచ్చే అత్యధిక వేతనాలను దృష్టిలో ఉంచుకొని వేసుకున్న ప్రణాళికలు బ్యాంకులకు చెల్లించే ఈఎంఐలు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోకతప్పదు. ఈతరుణంలో కంపెనీలు శాశ్వత ఉద్యోగుల స్థానంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించడం మొదలు పెడతాయి. ఏదిఏమైనా భారత్‌లో మాత్రం ప్రస్తుతం ఐటి రంగంలో సంక్షోభం అయితే ఉంది కానీ భయానక పరిస్థితులు మాత్రం లేవనే చెప్పొచ్చు. ●



## అరుణాచల్‌ప్రదేశ్‌లో డోన్యీపోలో విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

**ఇటానగర్, నవంబరు 19:** అరుణాచల్ ప్రదేశ్‌లోని డోన్యీ పోలో విమానాశ్రయాన్ని గిరిజన పురోహితుల మంత్రాలు, పూజల నడుమ ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం ప్రారంభించారు. ఈ విమానాశ్రయం మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు కావడం విశేషం. ఈ విమానాశ్రయాన్ని రాష్ట్ర రాజధాని ఇటానగర్ నుంచి 15 కి.మీ. దూరంలోని హోలోంగి వద్ద ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులోని ఇతర నగరాలతో అనుసంధానించబడింది. ఈ విమానాశ్రయం నుంచి వాణిజ్య విమానాలతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి వచ్చినట్టయింది. కాగా, ఈ విమానాశ్రయానికి 2019లో ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన విషయం విదితమే.

## ర్యాగింగ్ పేరుతో విద్యార్థినికి బలవంతంగా ముద్దులు
## ఐదుగురి అరెస్ట్, 12మందికి టిసిలు

**బరంపూర్:** ఒడిశాలో ఓ విద్యార్థినిపై సీనియర్లు ర్యాగింగ్ పేరుతో లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి కళాశాల యాజమాన్యం కఠిన చర్యలు చేపట్టింది. ఈ ఘటనలో పాత్ర ఉన్నట్లు గుర్తించిన 12మంది విద్యార్థుల ను కాలేజీ నుంచి టిసి ఇచ్చి పంపించింది. మరోవైపు ఐదుగురు విద్యార్థుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ముగ్గురిని కోర్టులో హాజరు పరచగా, మరో ఇద్దరు మైనర్లు కావడంతో జువైనల్ జస్టిస్ బోర్డులో హాజరు పరిచి, బాలల సంరక్షణ కేంద్రానికి పంపించారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాం జిల్లాలోని బినాయక ఆచార్య కళాశాలలో ర్యాగింగ్ ఘటన జరిగింది. డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థిని పట్ల ర్యాగింగ్ పేరుతో సీనియర్లు వికృత చేష్టలకు పాల్పడ్డారు. కాలేజీలో చేరిన ఫ్రెషర్(పురుష) విద్యార్థితో విద్యార్థినికి బలవంతంగా ముద్దులు పెట్టించారు. ఫ్రెషర్ విద్యార్థి అభ్యంతరం చెప్పగా, అతన్ని సీనియర్లు కొట్టారు. బాధిత విద్యార్థిని అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు యత్నించగా, పక్కనే ఉన్న సీనియర్ ఒకరు చేయి పట్టుకొని ఆపి కర్రతో బెదిరించారు. ఈ ర్యాగింగ్ ఘటనను అక్కడే నిలబడి ఉన్న కొందరు సీనియర్ అమ్మాయిలు నవ్వుతూ చూస్తుండటం గమనార్హం. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈఘటనలో భాగస్వామ్యమున్న విద్యార్థులపై కళాశాలలోని క్రమ శిక్షణా కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా యాజమాన్యం చర్యలు తీసుకుంది. డిగ్రీ ఫస్ట్ తీవ్రతుడున్నట్టు ముగ్గురు విద్యార్థులు, ఫస్ట్ టు చదువుతున్న 9మంది విద్యార్థులకు టిసిలు ఇచ్చి పంపించింది. ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల్లో ఒకడైన సీనియర్ విద్యార్థి అభిషేక్ నాయక్, బిజూ జనతాదళ్ విద్యార్థి విభాగానికి చెందిన వాడని తెలిసింది. గతంలో ఓ లైంగిక వేధింపుల కేసు కూడా అతనిపై నమోదు కాగా, ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నాడు.



## మంచు చరియలు విరిగిపడి ముగ్గురు జవాన్ల మృతి

**శ్రీనగర్:** కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లా మచిల్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వద్ద మంచు చరియలు విరిగిపడిన ఘటనలో ముగ్గురు భారత జవాన్లు మృతి చెందారు. 56 రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన జవాన్లు శుక్రవారం పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న నియంత్రణ రేఖ వద్ద పెట్రోలింగ్‌కు వెళ్లినపుడు ఈ విషాదం జరిగింది. సైనికులపై మంచు చరియలు విరిగిపడ్డాయి. ఇద్దరు సైనికులు వాటి మధ్య చిక్కుకుపోయారు. దాంతో, వారిపై పడిన మంచు ముక్కల్ని తొలగించి మిలిటరీ ఆస్పత్రికి తరలించారు. పెట్రోలింగ్‌లో ఉన్న మరో సైనికుడు హైపో థర్మియా(శరీర ఉష్ణోగ్రత పడిపోవడం)కు గురయ్యారు. ఆయన్ని కూడా ఆస్పత్రికి తరలించారు. అయితే, వీరు ముగ్గురు చనిపోయారని భారత సైన్యం సంబంధించి శ్రీనగర్‌లో ఉన్న అధికారులు వెల్లడించారు. భారత్, పాక్ సరిహద్దు లోని హిమాలయాల ప్రాంతంలో ఇరు దేశాల సైనికులు ఇలాంటి ఘటనల్లో చనిపోవడం ఎప్పుడూ జరుగుతున్నదే. 2017లో జరిగిన ఇలాంటి మూడు ఘటనల్లో 20మంది భారత జవాన్లు చనిపోయారు.

## యుపి జైలులో 140 మందికి హెచ్‌ఐవి

**లక్నో, నవంబరు 19:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జైలులో హెచ్‌ఐవి సోకిన ఖైదీలు 140 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, జైలు లోపలికి వచ్చే ప్రతీ ఖైదీకి హెచ్‌ఐవి, టిబి పరీక్షలు చేయించడం తప్పనిసరి. దీంతో 2016లో జైలుకు వచ్చిన 49 మంది ఖైదీలు హెచ్‌ఐవి బాధితులని తేలింది. అప్పటి నుంచి ఆ ఖైదీలు జైలులోనే ఉంటున్నారు. ప్రస్తుతం ఆ వైరస్ సోకిన బాధితుల సంఖ్య 140కి చేరిందని అధికారులు తెలిపారు. అందులో 35 మందికి టిబి కూడా సోకిందని వివరించారు. హెచ్‌ఐవి బాధితులకు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నట్లు దస్నా జైలు అధికారులు తెలిపారు. దస్నా జైలు ఖైదీలతో కిక్కిరిసి పోయిందని అధికారులు చెప్పారు. జైలులో 1706 ఖైదీలను ఉంచేందుకు మాత్రమే సదుపాయాలు ఉండగా, ప్రస్తుతం 5500 మంది ఖైదీలు ఉన్నారని పేర్కొన్నారు. కాగా రోగనిరోధక శక్తిని నిర్వీర్యంచేసే ఈ వైరస్ సోకినవారికి సరైన చికిత్స తీసుకోకుంటే ప్రాణాంతకంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. హెచ్‌ఐవి ముదిరి ఎయిడ్స్‌గా మారుతుందని, దీనికిపూర్తిస్థాయిలో చికిత్సలేదని తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 556, మృతులు 17
## దేశంలో మొత్తం బాధితులు 4,46,68,523

**ప్రజాతంత్ర ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 556 కేసులు నమోదయ్యాయి. 17 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,68,523కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,31,171 మంది కోలుకోగా 6782 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,570కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,35,010కి చేరగా, 79,85,786 మంది వరకు కోలుకున్నారు. 1,48,403మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,24,999కి చేరింది. అందులో 67,51,596 మంది కోలుకున్నారు. 71,458మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,70,704కి చేరింది. అందులో 40,28,777మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,771కి చేరింది. అందులో 35,55,171 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచంలో ప్రతి దేశానికీ ఉగ్ర ముప్పు

## సమష్టికృషితోనే నిర్మూలన సాధ్యం

### నో మనీఫర్‌టెర్రర్ సదస్సులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, నవంబరు 19:** ప్రపంచదేశాల్లో పెచ్చుమీరుతున్న ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు ఏ ఒక్కదేశమో కృషిచేయడం కాకుండా సమిష్టికార్యాచరణతో ముందుకువెళ్లాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కోరారు. అంతర్జాతీయ సమాజం ఉగ్రవాదంపై ఉమ్మడిపోరును భుజంభుజం కలిపి కొనసాగించాలని కోరారు. సరిహద్దుల్లేని ఈ ఉగ్రవాద ముప్పును తుదముట్టించాల్సిందేనని ఆయన అన్నారు. మూడవ ఉగ్రవాదానికి సొమ్ముల్లేవ్ అన్న అంశంపై నిర్వహించిన అంతర్ మంత్రిత్వశాఖల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉగ్రవాదులకు నిధులసాయం, ఉగ్ర సంస్థలకు సొమ్ముల పంపిణీ వంటి వాటిని సమూలంగా నిర్మూలించాలన్నారు. కొన్ని దేశాలు వాటి సంస్థలు ఉగ్రవాదాన్ని వాటి ప్రభుత్వ పాలసీగా కొనసాగిస్తున్నాయన్నారు. ఇలాంటి ఉగ్రస్వర్గధామాల్లో వాటి నిరవధిక చర్యలను తుదముట్టించాలని, ఇందుకోసం ముందు ఆర్థిక మూలాలను దెబ్బతీయాలనికోరారు. అన్ని దేశాలు కూడా వారి భౌగోళిక సరిహద్దులను దాటి అంతర్జాతీయంగా పరస్పరం సహకరించుకోవాలన్నారు. కొన్ని దేశాలు కావాలనే ఉగ్రవాదులకు సహకారం అందిస్తున్నాయని అంతేకాకుండా ఉగ్రవస్థావరాలను ఆమోదిస్తున్నాయన్నారు. ఉగ్రవాదానికి ఎలాంటి అంతర్జాతీయ సరిహద్దుల్లేవని, అన్ని దేశాలు కూడా తమ రాజకీయాలను పక్కనపెట్టి పరస్పరం సహకరించుకోవాలని కోరారు. నిఘా సంస్థల సమాచారాన్ని పారదర్శకంగా పరస్పరం పంచుకోవాలని, దీనివల్ల అంతర్జాతీయ సంస్థలకు ఈ ఉగ్రవాదాన్ని మట్టుబెట్టే ఆస్కారం మరింత పెరుగుతుందన్నారు. ఇందుకోసం మొదటగా పారదర్శకతతో కూడిన సహకారం అవసరమన్నారు. అన్నిదేశాలు, అన్ని సంస్థలు ఇందుకోసం ప్రతిజ్ఞ పూనాలని పటిష్టమైన విధానంలో నిఘా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కదేశం కూడా ఉగ్రసంస్థలను ముందే పసి గట్టి అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు యువతలో ఉగ్ర భావాలను రెచ్చగొట్టేసంస్థలను ఉపేక్షించకూడదన్నారు. నోమనీఫర్ టెర్రర్‌సంసదేశంతోనే అన్ని దేశాలు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం శాశ్వత సచివాలయం కూడా ఏర్పాటుకావాలని భారత్‌లో ఇలాంటి కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. సహకారం, సమన్వయం, సంయుక్త కార్యాచరణ వంటివి ముఖ్యమని ఆయన అన్నారు. పరిశోధనా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, నిఘా ఏజెన్సీలు కీలకంగా పనిచేయాలన్నారు. గుర్తింపు, లక్ష్యం, నిర్మూలన అనే మూడు అంశాలే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అంతేకాకుండా ఇలాంటి సంస్థలపై న్యాయపరమైన చర్యలతోపాటు వాటి ఆస్తులను స్తంభింపచేసి, అవసరమైతే స్వాధీనం చేసుకోవాలని అమిత్‌షా సూచించారు.

## ఆప్ మంత్రికి జైల్లో మసాజ్..



**న్యూఢిల్లీ, నవంబరు 19:** ఆప్ మంత్రి సత్యేందర్ జైన్‌కు సంబంధించి బయటకు వచ్చిన ఓ విడియో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తీహార్ జైలులో ఆయనకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారంటూ తెలిపే జైలు సిసిటివి దృశ్యాలు ప్రస్తుతం చక్కర్లు కొడుతున్నాయి. బిజెపికి చెందిన పలువురు నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకు ధీటుగా ఆమ్ ఆద్మీ పార్టీ బరిలో నిలిచింది. దాంతో ఆ రాష్ట్రంలో ముక్కోణపు పోటీ నెలకొంది. ఈ సమయంలో ఆప్ పార్టీని ఇరకాటంలోకి నెట్టే అస్త్ర బిజెపికి లభించింది. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ మంత్రి సత్యేంద్ర జైన్ వ్యవహారమే ఇందుకు కారణం. హవాలా రాకెట్, మనీ లాండరింగ్‌కు సంబంధించిన ఆరోపణలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనను మే 30వ తేదీన అరెస్టు చేసింది. అయితే తీహార్ జైలులో ఆయనకు కొందరు సిబ్బంది మసాజ్ చేస్తున్న ఓ విడియో ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి ఆయన కాళ్లకు నూనె రాసి మసాజ్ చేశాడు. తర్వాత నలుగురైదుగురుజైలు గదిలోకి వచ్చి, జైన్‌తో మాట్లాడిన దృశ్యాలు కూడా బహిర్గతమయ్యాయి. జైల్లో జైన్‌కు వివిఐపి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఇటీవల ఆరోపణలు వచ్చిన క్రమంలోనే ఇవి బయటకు వచ్చాయి. అయితే ఈ విడియో ఇప్పుడు బిజెపికి అస్త్రంగా మారింది. ఆప్‌పై ఆ పార్టీ విరుచుకుపడింది. జైలులో వివిఐపి సదుపాయాలు అందుతున్నాయి. అలాంటి మంత్రికి కేజ్రీవాల్ మద్దతు పలుకుతారా? ఆయను తొలగించకూడదా? ఇది ఆప్ నిజస్వరూపాన్ని తెలియచేస్తోంది. నిబంధలన్నింటినీ చెత్తబుట్టలో పడేశారు అని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీరు అవినీతి, వివిఐపి సంస్కృతిని రూపుమాపడానికి పార్టీని ఏర్పాటు చేశారు. కానీ జైలులో ఒక అవినీతి నేతకు అన్ని సదుపాయాలు అందుతున్నాయి అని బిజెపి అధికార ప్రతినిధి గౌరవ భాటియా మండిపడ్డారు. అయితే దీనిపై బిజెపి ఆరోపణలను ఆప్ ఖండించింది. జైన్ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఆయనకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఆయన వేసుకునే మందులతోపాటు ఆక్యుప్రెజర్ కూడా చికిత్సలో భాగం అని వెల్లడించింది. గాయపడిన వ్యక్తి చికిత్సకు సంబంధించిన సిసిటివి దృశ్యాలను లీక్ చేసి, ఇలాంటి దారుణ వ్యాఖ్యలకు పాల్పడడం బిజెపికి మాత్రం సాధ్యమని వెల్లడించింది.

## క్షిపణి ప్రయోగ కేంద్రంలో కూతురితో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్

### మొదటిసారి కూతురిని ప్రపంచానికి చూపిన నియంత

**ప్యాంగ్యాంగ్:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్..తన కుటుంబ విషయాల్ని రహస్యంగా ఉంచుతారన్నది ఆయణ్ని నిశితంగా పరిశీలించే వారికి తెలిసిందే. అలాంటి నియంత లక్షణాలున్న కిమ్..ఇప్పుడు తన కూతురిని ప్రపంచానికి చూపించారు. శుక్రవారం ఖండాంతర క్షిపణి పరీక్షకు ముందు..ప్రయోగ కేంద్రాన్ని పరిశీలించేందుకు కిమ్ తన కూతురిని వెంట తీసుకొచ్చారు. ఇప్పటి వరకూ కిమ్‌కు ఎంతమంది పిల్లలు ఉన్నారన్నది తెలియదు. కిమ్‌కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడని గతంలో ఓ కథనం వెల్లడైంది. అయితే, వారెవరినీ ఇప్పటివరకు ప్రపంచంలో ఎవరికంటా కనపడకుండా ఉంచారు. దాంతో, ఒక బహిరంగ కార్యక్రమానికి కిమ్ తన కుమార్తెను తీసుకురావడం ఇదే మొదటిసారని పరిశీలకులు చెబుతున్నారు. 2013లో అమెరికన్ బాస్కెట్‌బాల్ స్టార్ డెన్నిస్ రోడ్‌మ్యాన్ ఉత్తరకొరియాలో తన పర్యటన గురించి వెల్లడించారు. తాను ఆ సందర్భంగా కిమ్ కుటుంబంతో గడిపానని తెలిపారు. కిమ్ కుమార్తె పేరు జుయె అని కూడా వెల్లడించారు. ఆ బాలికనే కిమ్ ఇప్పుడు తన వెంట తీసుకొచ్చినట్లుగా భావిస్తున్నారు. ఆ బాలికకు 12..13 ఏళ్లు ఉండొచ్చని అంచనా. అంటే మరో నాలుగైదేళ్లలో ఆ బాలికకు సైనిక బాధ్యతలు అప్పగించే అవకాశమున్నదంటున్నారు. అందుకే ఆమెకు దేశ రక్షణకు సంబంధించిన విషయాలను ప్రత్యక్షంగా అర్థమయ్యేలా చూపేందుకు తీసుకొచ్చినట్లుగా అంచనా వేస్తున్నారు. కిమ్ సతీమణి కూడా అరుదుగానే బయట కనిపిస్తారు. తన తర్వాత దేశాన్ని పాలించేందుకు వారసులను సిద్ధం చేసే ప్రణాళికతో కిమ్ ఉన్నట్లు భావిస్తున్నారు. తాను బాధ్యతలు నిర్వహించలేని స్థితికి చేరితే..అప్పటికింకా వారసులెవరూ



సిద్ధంకాని పక్షంలో తన సోదరికి తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించే యోచన కూడా ఉన్నట్లు అంచనా. శుక్రవారం ఉత్తర కొరియా పరీక్షించిన ఖండాం తర క్షిపణి జపాన్ ప్రాదేశిక జలాలకు సమీపంలో పడింది. అణ్వస్త్రాన్ని మోసుకు వెళ్లగల ఆ క్షిపణి అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో కిమ్ తన భవిష్యత్ ప్రణాళికలను ప్రపంచానికి పరోక్షంగా వెల్లడిస్తున్నట్లుగా భావిస్తున్నారు.

## ఇండోర్‌కువస్తే బాంబులతో చంపేస్తాం



### జోడోయాత్ర రాహుల్‌కు బెదిరింపులేఖలు

**ఇండోర్, నవంబరు 19:** భారత్‌జోడో యాత్రను నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీ యాత్ర ఆదివారం నుంచి మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నది. ఈనేపథ్యంలో ఇండోర్‌లో అడుగుపెడితే రాహుల్ గాంధీని బాంబులతో చంపేస్తాం అంటూ రాసిన ఒక లేఖ బైటికి వచ్చింది. దీనితో భద్రతా అధికారులు మరింతగా దర్యాప్తును చేస్తున్నారు. ఇండోర్‌లో అడుగుపెడితే చంపేస్తామంటూ రాసినలేఖ జుని పోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఒక స్వీట్ షాప్‌నుంచి లభించింది. దీనితో అక్కడ ఆ లేఖ ఎవరుపెట్టారో తెలుసుకునేందుకు స్థానికంగా ఉన్న సిసిసిఫుటేజిలను పరిశీలిస్తున్నారు. ఇండోర్‌లో బాంబులుపెట్టి మాజీ సిఎం కమల్‌నాథ్‌ను చంపుతాం. అలాగే నిన్ను మీ తండ్రి రాజీవ్‌గాంధీ దగ్గరకు పంపిస్తామని లేఖలో రాసి ఉంది. ఈలేఖను స్వాధీనంచేసుకున్న పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తుచేస్తున్నారు. అయితే ఇది ఆకతాయిలపనా లేక మరెవరైనా నిజంగానే రాహుల్‌గాంధీని చంపేందుకు స్కెచ్ వేసారా అన్న కోణంలో దర్యాప్తుసాగుతోంది. రాహుల్‌చేపట్టిన జోడోయాత్ర ప్రస్తుతం మహారాష్ట్రలో కొనసాగుతోంది. ఆదివారంతో మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈనెల 20న మధ్యప్రదేశ్‌కు వస్తుంది. ఏడోతేదీ తెలం గాణనుంచి మహారాష్ట్రకు వెళ్లిన యాత్ర నాందేడ్, హింగోలి, వాషిమ్ జిల్లాలు కవర్‌చేసింది. అకోలా, బుల్డానా జిల్లాలమీదుగా యాత్ర కొనసాగి మధ్యప్రదేశ్‌లోకివెళుతుంది. ఇందులోభాగంగా నవంబరు 24న రాహుల్‌గాంధీ ఇండోర్‌లోని ఖల్సా స్టేడియంలో బసచేస్తారు. ఈక్రమంలోనే ఆయన్ను చంపేస్తామని లేఖరావడం తీవ్రదుమారంరేపింది. ఈఘటనను పోలీసులు లైట్‌గా తీసుకోలేదు. భద్రతా సిబ్బందిని అప్రమత్తంచేసి భద్రతను మరింతపెంచే ఆలోచనలో ఉన్నారు. వీడీ సావర్కర్‌పై రాహుల్‌చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యం లోనే ఈ బెదిరింపులేఖ రావడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.


## చొరబాటుకు యత్నించిన పాకిస్థానీ హతం

**శ్రీనగర్, నవంబరు 19:** జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి సెక్టార్‌లోనినౌషేరా సమీపంలో ఒక చొరబాటుదారుడిని గుర్తించిన సరిహద్దుభద్రతా దళం సిబ్బంది పట్టుకునేందుకు ప్రయత్నించారు. తప్పించుకునేందుకు కాల్పులు జరపడంతో చొరబాటుదారుడు కాల్పుల్లో హతమైనట్లు పోలీసులు తెలిపారు. గతరాత్రి 11 గంటలప్రాంతంలో నౌషేరా సెక్టార్‌లోనే సరిహద్దుల నుంచి తప్పించుకుని భారత్‌లోకి చొరబడేందుకు మిలిటెంట్ ఒకడు ప్రయత్నించాడని అయితే లొంగిపోవాలని పదేపదే హెచ్చరించినా కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో చనిపోయినట్లు వెల్లడించారు. నౌషేరాలోని కలాల్‌ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ఇటీవలికాలంలో సరిహద్దుల్లో పటిష్టమైన భద్రతా వ్యవస్థపనిచేస్తుండటంతో చొరబాట్లు తగ్గాయి. కానీ శీతాకాలం కావడంతో సిబ్బందిని ఏమార్చి చొరబాట్లకు ప్రయత్నించే కుట్రలకు మిలిటెంట్లు పాల్పడుతుండటంతో భద్రతా సిబ్బంది మరింత అప్రమత్తం అయ్యారు. ఇందులోభాగంగానే నౌషేరా సెక్టార్‌లో చొరబాటుకు యత్నించిన మిలిటెంట్‌ను మట్టుబెట్టినట్లు సైన్యం వెల్లడించింది.

## 64.27 కోట్లకుపెరిగిన కరోనా కేసులు
## 66.25 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కొన్నిదేశాల్లో తగ్గుతుంటే మరికొన్ని దేశాల్లో పెరుగుదలనమోదవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.25 లక్షలమంది చనిపోయారు. మరో 36.122 మందిపరిస్థితి విషమించింది రికవరీలు 62.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 23.67 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.55 లక్షలమంది చనిపోయారు. మరో 7469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.11 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 37.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.896 కోట్లమందికికరోనా సోకి వారిలో 15.60 లక్షలమందిచనిపోయారు. మరో 7986 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.41కోట్లకుపైగా నమోదుకాగా మరో29.47లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.70కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.94 లక్షలమందిచనిపోయారు. మరో 9415మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.91 కోట్లకుపైగ నమోదుకాగా మరో 63.95 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.47 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే మరో 13.34 లక్షలమంది చనిపోయారు.రికవరీలు 6.30కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,85లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లోకూడా కరోనా కేసులుపెరుగుతున్నాయి. ఇప్పటివరకూ 1.27కోట్లమందికి కరోనా సోకి వారిలో 2,57,992మందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.26లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.28కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో ఇప్పటివరకూ 21,997 మందిచని పోయారు. రికవరీలు 1.25 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది.మరో 2,85,860 మంది ఇప్పటికీ వైరస్‌తో చికిత్సకోసం ఆసుపత్రుల్లోచేరి సతమతం అవుతున్నారు.

## అత్యంత పురాతన గెలాక్సీని గుర్తించిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్



**కేప్ కెనావెరాల్:** ఇప్పటివరకూ ఖగోళ శాస్త్రవేత్తల కంటపడని తొలినాటి గెలాక్సీ లను(పాలపుంతలను) అమెరికాకు చెందిన నాసా ఏర్పాటు చేసిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్ గుర్తించింది. తాజాగా ఈ టెలిస్కోప్ రెండు గెలాక్సీలను గుర్తించింది. అందులో ఒకటి బిగ్‌బ్యాంగ్ (మహా విస్ఫోటనం) తర్వాత 35 కోట్ల సంవత్సరాలకు ఏర్పడింది కాగా, రెండోది 45 కోట్ల సంవత్సరాల తర్వాత ఏర్పడింది. ఇప్పటివరకూ ఉన్నరికార్డుల ప్రకారం హబుల్ టెలిస్కోప్ గుర్తిం చింది 40 కోట్ల సంవత్సరాల క్రితంది. అదే అత్యంత పురాతనమైందిగా భావిం చారు. తాజాగా ఆవిష్కరించిన గెలాక్సీ, బిగ్‌బ్యాంగ్ అనంతరం 35 కోట్ల తర్వా తదని రుజువైతే ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించినవాటిలో ఇదే పురాతనమైనదిగా రికార్డులకెక్కనున్నది. ఖగోళ శాస్త్రవేత్తల ప్రకారం విశ్వంలోని సమస్తం మహా విస్ఫోటనం అనంతరం ఏర్పడినవే. గెలాక్సీలు, గెలాక్సీ కేంద్రకాల చుట్టూ తిరిగే నక్షత్రాలు, నక్షత్రాల చుట్టూ తిరిగే గ్రహాలుసహా విశ్వంలోని సమస్తం బిగ్ బ్యాంగ్ అనంతరం కాలక్రమేణా ఏర్పడినవే. బిగ్‌బ్యాంగ్‌కు ముందు విశ్వంలోని సమస్తం ఒకే ఒక ముద్దగా(సింగ్యులారిటీ స్థితిలో) ఉండేవి. బిగ్‌బ్యాంగ్ జరిగి దాదాపు 1380 కోట్లు గడిచిందని లెక్కలు వేశారు. అయితే, మొదటి గెలాక్సీలు ఎప్పుడు ఏర్పడ్డాయన్నదానిపై ఇంకా ఏకాభిప్రాయంగానీ, స్పష్టతగానీ ఖగోళశాస్త్రవేత్తల్లో లేదు. సైన్స్ విషయాలు ఏవైనాఆధారాలతో చూపించాల్సిందే. తాజా ఆవిష్కరణతో గెలాక్సీల ఏర్పాటు గతంలో అనుకున్నదానికంటే ముందుగానే జరిగి ఉంటుందనే అంచనాకు వచ్చేందుకు వీలు కల్పిస్తుంది.

## ఎయిర్‌పోర్టులో ఫైర్ ట్రక్కును ఢీకొట్టిన విమానం, ఇద్దరు మృతి

**లీమా, నవంబరు 19:** పెరూ విమానాశ్రయంలో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. రన్ వేపై నుంచి టేకాఫ్ అవుతున్న లాటమ్ ఎయిర్‌లైన్స్ విమానం ఓ ఫైర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా రన్‌వేను రాసుకుంటూ వెళ్లడంతో మంటలు చెలరేగాయి. విమానానికి ప్రమాదం సంభవించడంతో అందులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అయితే ఈ ప్రమాదంలో విమానంలోని ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. కానీ విమానం ఢీకొట్టడంతో అగ్నిమాపక వాహనంలోని ఇద్దరు ఫైర్ ఫైటర్స్ ప్రాణాలు కోల్పోయారు. లాటామ్ పెరూ తెలిపిన వివరాల ప్రకారం, ఎల్‌ఎ 2213 విమానం లీఆ-జులియకా రూట్ కవర్ చేస్తోంది. టేకాఫ్ అవుతున్న సమయంలో రన్ వేపై ఉన్న ఓ ఫైర్ ట్రక్కును ఢీకొట్టింది. దీంతో విమానం ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి. రన్ వును రాసుకుంటూ వెళ్లడం నిప్పులు కురిశాయి. వెంటనే అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని బయటకు తీసుకొచ్చారు. అయితే చాలా మంది ప్రయాణికులకు ఈ ప్రమాదంలో గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. పెరూ ఆరోగ్యమంత్రి మాట్లాడుతూ, గాయపడిన 20మంది ప్రయాణికులకు ఆసుపత్రిలో చికిత్స అందించామని చెప్పారు. స్వల్పంగా గాయపడిన 61 మంది ప్రయాణికులకు సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స అందించినట్లు మంత్రి తెలిపారు. కాగా ఈ విమాన ప్రమాదంపై పెరూ అధ్యక్షుడు పెడ్రో క్యాస్టిలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన ఫైర్ ఫైటర్స్ కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సమితిలో మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాకిస్థాన్

**న్యూయార్క్, నవంబరు 19:** ఐక్యరాజ్యసమితిభద్రతా మండలి సంస్కరణల అంశంపై సర్వప్రతినిధులసభలో మళ్లీ పాకిస్థాన్ భారత్‌పై నోరుపారేసుకుంది. మరోసారి జమ్ముకాశ్మీర్‌సమస్యను లేవనెత్తింది. దీనితోపాకిస్థాన్‌తీరును భారత్ మరోసారి సమితిలోనే ఎండగట్టింది. పాకిస్తాన్ అసత్యాలప్రచారంకోసం అంతర్జాతీయ సంస్థలను వేదికచేసుకుంటున్నదని, ఈ తీరును అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించాలనిసూచించింది. పాకిస్థాన్ అసత్యాలనుప్రచారంచేసేందుకు ఇప్పటికీ కృషిచేస్తోందని మండిపడింది. సభలో సమితి భారత శాశ్వత మిషన్ కౌన్సెలర్ ప్రతీక్ మాథుర్ మాట్లాడుతూ అత్యున్నత సభను పాకిస్థాన్ దుర్వినియోగం చేస్తోందన్నారు. కట్టడిచేసేందుక భారత్ రైట్ ఆఫ్ రిప్లై హక్కు వినియోగించుకుంటుందన్నారు. సమితి భద్రతా మండలి సంస్కరణలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంపై చర్చించేందుకు యుఎన్‌జిఎ సమావేశం అయితే పాక్‌ప్రతినిది సంబంధం లేకుండాజమ్ముకాశ్మీర్‌పై అనవసర వ్యాఖ్యలుచేసారన్నారు. ఎప్పటికీ జమ్ముకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పాకిస్తాన్ ఎప్పటికీ అదేగుర్తుంచుకోవాలన్నారు. యుద్ధంలో అతలాకుతలమైన ఆఫ్ఘన్‌ప్రజలకు సాయంచేయడంలో తన నిబద్ధతను భారత్‌స్పష్టంచేసింది. ఆఫ్ఘన్ పరిస్థితులపై భారత్ తీవ్రఆందోళన వ్యక్తంచేసింది. భద్రతా మండలి అరియా ఫార్ములా సమావేశం ఉద్దేశించి సమితిలో భారత శాశ్వతమిషన్‌ప్రతినిది ఆర్‌మధుసూధన్ మాట్లాడుతూ భారత్‌కు పొరుగుదేశంగా ఉన్న ఆఫ్ఘనిస్థాన్ దీర్ఘకాలభాగస్వామి అని చెప్పారు. తాలిబన్ స్వాధీనానికి ముందు భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లో అభివృద్ధి, పునర్నిరామణం, సామర్థ్యం పెంపుదల లక్ష్యంగా 300 కోట్ల డాలర్లను వెచ్చించి ప్రాజెక్టులు అమలుచేసిందని మధుసూధన్ గుర్తు చేసారు.

## శ్రద్ధావాకర్ శరీరభాగాల కోసం
## నిందితుడిని పలుచోట్ల తిప్పిన పోలీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 19:** అఫ్తాబ్ అమీన్ చేతిలో హత్యకు గురైన శ్రద్ధావాకర్‌కు చెందిన మరిన్ని శరీర భాగాలను కనుగొనేందుకు ఢిల్లీ పోలీసులు ప్రయత్నిస్తున్నారని అధికారులు తెలిపారు. అందులో భాగంగా నిందితుడు అఫ్తాబ్ అమీన్‌ను పూనావాలను శనివారం పోలీసులు దక్షిణ ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాలకు తీసుకెళ్లారు. పోలీసులు కథనం ప్రకారం అఫ్తాబ్ తన ప్రియురాలు శ్రద్ధా



వాకర్ (27)ను గత మే నెల 18న గొంతుకోసి చంపాడని, ఆ తర్వాత ఆమె శరీరాన్ని 35 భాగాలు కోసి ఫ్రిడ్జ్‌లో పెట్టాడు. దక్షిణ ఢిల్లీలోని మెహరౌలీలోని తన నివాసంలోని ఫ్రిడ్జ్‌లో ఆ 35 భాగాలను దాదాపు మూడు వారాలపాటు దాచి ఉంచి వాటిని నగరమంతటా చాలా రోజులపాటు కేవలం అర్థరాత్రి వేళల్లో మాత్రమో పారవేశాడని అధికారులు అన్నారు. మృతదేహాన్ని కోసేందుకు ఉపయోగించిన రంపాన్ని నిందితుడు మెహరౌలీ-గురుగావ్ రోడ్డులోని ఓ షాపు నుంచి కొనుక్కొచ్చాడని పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే ఈ కేసులో నిందితుడు అఫ్తాబ్ నుంచి సేకరించిన వివరాల మేరకు పోలీసులు ఇంతవరకు మృతురాలు శ్రద్ధవాకర్ చెందిన 13 శరీరభాగాలను స్వాధీనం చేసుకు న్నారని, అయితే అవన్నీ ఎముకలు లేనివేనని అన్నారు. కాగా, మృతురాలి తల భాగం జాడ మాత్రం ఇంతవరకు తెలియలేదన్నారు. ఇదిలా ఉండగా గురుగావ్ ప్రాంతంలో శుక్రవారం కనుగొన్న మృతురాలి మరికొన్ని శరీరభాగాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అలాగే అఫ్తాబ్ నివాసం నుంచి పదునైన కత్తి వంటి దానిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, బహుశా దానితోనే శ్రద్ధావాకర్ మృతదేహాన్ని ముక్కలుగా కోసి ఉండవచ్చనే అనుమానంతో ఆ పదునైన కత్తి వంటి దానిని కూడా ఫోరెన్సిక్ పరీక్షకు పంపనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు పోలీసులు స్వాధీనం చేసుకున్న మృతురాలి అస్థిపంజర అవశేషాల డిఎన్‌ఎతో పోల్చి చూసేందుకుగాను మృతురాలి తండ్రి, సోదరుడి రక్త నమూనాలను సేకరించారని పోలీసులు శుక్రవారం తెలిపారు. నిందితుడి మోసపూరిత వ్యవహార శైలి దృష్టి కోణంలో పోలీసులు అఫ్తాబ్‌కు నార్కో-అనాలసిస్ పరీక్ష నిర్వహించారని దాన్ని కోర్టు ఆమోదించాల్సి ఉందని వారు అన్నారు. ఐదు రోజుల వ్యవధిలో నిందితుడు అఫ్తాబ్ సంబంధించిన నార్కో అనాలిసిస్ పరీక్ష పూర్తి చేయాలని ఢిల్లీ కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసిందని పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.


హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

# యువతను అత్యంత ప్రభావితం చేసిన ఘనత ఉస్మానియా వర్సిటీకే సొంతం

● బాలుర హాస్టల్ భవనానికి మంత్రులు సబిత, తలసాని శంకుస్థాపన

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 19, ప్రభాతవార్త:** యువతను అత్యంత ప్రభావితం చేసిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీకే దక్కిందని మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఓ.యూ క్యాంపస్‌లో రూ. 40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బాలుర హాస్టల్ నిర్మాణానికి శనివారం మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం ఆదేశాలతో గ్రామీణ విద్యార్థులు ఎక్కువగా చదువుకునే ఓ.యూలో మెరుగైన వసతి కల్పించేందుకు నూతనహాస్టల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసినందు వల్లే పెద్దసంఖ్యలో విద్యార్థినులు ఓయూలో సీట్లు సంపాదించటం ఓ మహిళగా తనకు గర్వంగా ఉందన్నారు. వీలైనంత త్వరలో హాస్టల్ నిర్మాణం పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రానున్న కాలం ఓ.యూకు స్వర్ణయుగమని వైస్‌చాన్సలర్ ప్రొ. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వర్సిటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు, ప్రపంచస్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తమ విశ్వవిద్యాలయంగా ఓ.యూ అందుకోవడం గర్వకారణం అన్నారు. సుమారు 660 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం ఇందులో కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభివాణి దేవి, విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, ఓ.యూ రిజిస్టార్ ప్రొ.లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్లు మల్లేశం, మంగు, సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు.

# రాంగ్‌సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్‌లపై భారీ వడ్డన

**21వ తేదీ నుంచి వాహనదారులకు అవగాహన**

**28వ తేదీ నుంచి నగరంలో స్పెషల్‌డ్రైవ్**

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో రాంగ్‌సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు పెరగడంతో పాటు అన్యాయంగా వాహనదా రులతో పాటు ఇతరులు మరణిస్తుండడంతో ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని సిటీ ట్రాఫిక్ విభాగం నిర్ణయించింది. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల జరిగిన ప్రమాదాలలో 2020లో 15 మంది, 2021లో 21 మంది, ఈ ఏడాది ఇప్పటి వరకు 15 మంది మరణించారు. ఇదే సమయంలో త్రిబుల్ రైడింగ్ వల్ల జరిగిన ప్రమాదాలలో 2020లో 24 మంది, 2021లో 15 మంది, ఈ ఏడాది ఇప్పటి వరకు ఎనిమిది మంది మరణించారు. ఈ తరహా ఘటనల్లో వాహనదారులతో పాటు ఇతరులు కూడా గాయపడడం లేదా మరణిస్తున్న ఉదంతాలు పెరుగుతున్నాయి. వీటిని నివారించేందుకు నడుం బిగించిన సిటీట్రాఫిక్ విభాగం ఇకముందు రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేసే వాహనదారులకు 1700 రూపాయలు, త్రిబుల్ రైడింగ్ చేసే వాహనదారులకు 1200 రూపాయలు జరిమానా విధించాలని నిర్ణయించారు. ఈ నెల 21వ తేదీ నుంచి దీనిపై వాహనదారులను చైతన్యపరుస్తామని సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ తెలిపారు. కాగా ఇదే అంశంపై ఈ నెల 28వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయంలో వాహనదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ఆపరేషన్ రోప్ లో భాగంగా దీనిని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బిజెపి నాయకురాలిగా వ్యవహారిస్తోన్న గవర్నర్

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బిజెపి నాయకురాలిగా వ్యవహ రిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై జరిగిన దాడి విషయంలో తమకు సంబంధం లేని విషయంలో గవర్నర్ వ్యాఖ్యానించడం సమంజసం కాదన్నారు. కేరళ, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో గవర్నర్‌ను ఉపయోగించి బీజేపీ రాజకీయం చేస్తున్నదన్నారు. అదే తరహాలో రాజకీయాలు ఇప్పుడు తెలంగాణలో మొదలు పెట్టారని మండిపడ్డారు. సమస్యను పరిష్కరించాలిన తప్పు.. కక్ష పూర్తింగా వ్యవహారించడం గవర్నర్‌కు తగదన్నారు. అలాంటి గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐ జాతీయ మహాసభల్లో పిలుపునిచ్చిందని చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. గవర్నర్ వ్యవస్థ రద్దుకై ప్రత్యక్ష పోరాటాలు చేయనున్నట్టు చెప్పారు. అందులో భాగంగానే డిసెంబర్ 7న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టన్నుట్టు ప్రకటించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సీబీఐ, ఐటీ దాడులు ప్రతిపక్షాలపై చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో కేంద్రం, రాష్ట్రాలకు సహాయకారిగా ఉండి దేశ సమగ్రత అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఇదే విషయం సర్కారియా కమిషన్ కూడా చెప్పిందన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చేస్తుందని అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందన్నారు. బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు విధానాలను ఎండగట్టేందుకు కలిసివచ్చే ప్రగతిశీల, లౌకిక, ప్రజాతంత్ర వామపక్ష శక్తులతో కలిసి పోరాడుతామని చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు.

# రాష్ట్రంలో సిటెట్ కేంద్రాలు బ్లాక్

అదనంగా దరఖాస్తు చేసుకునే వారికి పరీక్షా కేంద్రాలు లేవు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్)-2022కి సంబంధించి తెలంగాణకు కేటాయించిన పరీక్షా కేంద్రాలు బ్లాక్ అయ్యాయి. కేంద్ర సీటెట్ అధికారులు తెలంగాణ రాష్ట్రంలోని 6 జిల్లాల్లో 30వేల మందికి పరీక్ష రాయడానికి అనుమతించారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో 30వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. శనివారం నుంచి దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు ప్రయత్నిస్తుండగా.. రాష్ట్రంలోని పరీక్షా కేంద్రాలు బ్లాక్ అయినట్టు వెబ్‌సైట్‌లో చూపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్క హైదరాబాద్‌లోనే 19,967 మందికి కేంద్రాలను కేటాయించగా.. ఇప్పటికే ఆ సంఖ్య పూర్తయింది. శనివారం నుంచి దరఖాస్తు చేసుకునే వారికి తెలంగాణ రాష్ట్రంలోని 6 జిల్లాల్లోని పరీక్షా కేంద్రాల్లో ఖాళీలు లేవు. శనివారం నుంచి దరఖాస్తు చేసుకునే వారు పక్క రాష్ట్రాలకు వెళ్లి రాయాల్సిన పరిస్థితి నెలకొంది.



సమావేశంలో మాట్లాడుతున్న శివాజీ, రామేశ్వరయ్యశెట్టి తదితరులు

# రాష్ట్ర ఇంజినీర్లకు రివర్షన్ ఇస్తే పోరాటం తప్పదు

ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.శివాజీ

**హైదరాబాద్, నవంబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉద్యోగులతో సంప్రదించకుండా ఇంజనీర్లకు రివర్షన్ ఇచ్చి అన్యాయం చేయాలని చూస్తే తాము చూస్తూ ఊరుకోమని, ఎంతటి పోరాటానికైనా వెనకడుగు వేసేది లేదని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ కౌన్సిల్ సమావేశంలో హెచ్చరించింది. శనివారం ఖైరతాబాద్‌లోని ఓప్రైవేట్ హోటల్‌లో టిఈఈఏ అధ్యక్షులు ఎన్.శివాజీ అధ్యక్షతన ఏడుగంటలపాటు నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సుదీర్ఘంగా ఉద్యగుల సమస్యలపై చర్చించారు. ఇటీవల కాలంలో ఏపీనుంచి వచ్చిన వారికి పదోన్నతులు ఇవ్వడానికి ఏడు సంవత్సరాలుగా పైపోస్టులో పనిచేసిన వారికి రివర్షన్ ఇవ్వాలని యాజమాన్యం ఆలోచన చేస్తుందని, ఒక్క తెలంగాణ ఇంజనీర్‌కు రివర్షన్ ఇచ్చినా తమ ఉద్యమం తప్పదని సమావేశంలో తీర్మాణించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకభూమిక పోషించిన విద్యుత్ ఉద్యోగులు తర్వాత బంగారు తెలంగాణ కోసం అన్ని వర్గాల వారికి నిరంతరం విద్యుత్ సరఫరాకు రాత్రింబవళ్లు కృషి చేస్తుంటే యాజమాన్యం తమకు తెలియకుండానే ఇంజనీర్లకు రివర్షన్ ఇవ్వాలనుకుంటే తాము అంగీకరించేది లేదన్నారు. ఆంధ్రాకు సంబంధించిన 84మంది ఇంజనీర్లకు మాత్రమే పదోన్నతులు ఇవ్వాల్సిందిగా కోర్టు ఆదేశించిన విషయాన్ని యాజమాన్యం పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఏడు సంవత్సరాలపాటు ఒక క్యాడర్‌లో పనిచేసిన వారికి తిరిగి అకారణంగా రివర్షన్ ఇచ్చి వెనక్కు పంపడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు. ఇరిగేషన్, అర్అండ్‌బి, పోలీస్ డిపార్ట్‌మెంట్లలో సర్దుబాటు చేసిన విధంగా నాన్‌క్యాడర్ పోస్టులను క్రియేట్ చేసి సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ యాజమాన్యం పట్టించుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.


**21, 22 తేదీల్లో నిరసనలు ..23న చలో విద్యుత్‌సౌధ**

తెలంగాణ విద్యుత్ ఇంజనీర్లకు రివర్షన్ ఇవ్వాలనే కుట్రలకు వ్యతిరేకంగా అన్ని సర్కిల్ కార్యాలయాల్లో, ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఇంజనీర్లు ఈనెల 21, 22 తేదీల్లో నల్లబ్యాడ్జీలు ధరించి, మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నాలు నిర్వహించాలని అధ్యక్షులు శివాజీ, ప్రధాన కార్యదర్శి రామేశ్వరయ్యశెట్టిలు పిలుపునిచ్చారు. 23న కేంద్రప్రభుత్వ విద్యుత్ సవరణ బిల్లు -2022ను వ్యతిరేకించడంతోపాటు ఇంజనీర్ల రివర్షన్, పిఆర్‌సి ప్రకటన డిమాండ్‌తో చలో విద్యుత్‌సౌధ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో తుల్జారాంసింగ్, రవికుమార్, తిరుపతయ్య, సంపత్‌రావు, లింగ మూర్తి, పండరి, రాములు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా

చెరువులో మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 19, ప్రభాతవార్త:** వారంతా ఒకే స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు... శని వారం స్కూల్‌కు హాఫ్ డే కావడంతో మధ్యాహ్నం ఇంటికి వెళ్లిన తరువాత ఈతకు వెళ్లాలని మొత్తం 9మంది విద్యార్థులు ప్లాన్ చేసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో తమ కాలనీకి కొద్దిదూరంలో, ఔటర్ రింగురోడ్డుకు ఆనుకొని ఉన్న ఓ చెరువు వద్దకు ఈతకు వెళ్లారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు ఈతకొట్టేందుకు చెరువులోకి దిగగా, ఈత రాక నీటిలో మునిగి చనిపోయారు.


షాబాజ్(ఫైల్)


దిలీప్(ఫైల్)

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలి టెలికంనగర్‌లో నివాసం ఉంటూ బ్యూటీషియన్‌గా పనిచేస్తున్న షహనాబేగం కుమారుడు ఎస్‌కె.షాబాజ్(15) గచ్చిబౌలి డైమండ్‌హిల్స్‌లో ఉన్న శ్రీవిద్యాభారతి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే షాబాజ్ తండ్రి వీరి నుంచి విడిగా ఉంటున్నాడు. కాగా నేపాల్ నుంచి గత 14 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి టెలికంనగర్‌లో నివాసం ఉంటూ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ప్రేమ్ బోగటి అతని భార్య మీనా, కుమారుడు పవన్ బోగటి(12)లో కలిసి నివాసం ఉంటుండగా, పవన్ స్థానికంగా ఉన్న విద్యాభారతిలోనే 7వ తరగతి చదువుతున్నాడు. నేపాల్ నుంచే గత నాలుగేళ్ల క్రితం వచ్చి టెలికంనగర్‌లో నివాసం ఉంటూ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న అమిత్ తాపా తన భార్య విమల, కుమారుడు దిలిప్ తాపా(13)లో కలిసి ఉంటున్నాడు. దిలిప్ తాపా సైతం విద్యాభారతిలోనే 6వ తరగతి చదువుతున్నాడు. ఒకే కాలనీ, ఒకే స్కూల్ కావడంతో వీరంతా స్నేహితులయ్యారు.

కాగా శనివారం స్కూల్‌కు వెళ్లిన వీరు హాఫ్ డే కావడంతో మధ్యాహ్నం 1గంటకు ఇంటికి వచ్చారు. స్కూల్‌లోనే వీరితో పాటు ఇదే స్కూల్‌లో చదువుతూ టెలికంనగర్‌లోనే నివాసం ఉంటున్న 7వ తరగతి విద్యార్థులు అభిరామ్, ఈ.రిషీ, 9వ తరగతి చదువుతున్న జి.హేమంత్, 6వ తరగతి చదువుతున్న బీ, వై.మనోజ్, 5వ తరగతి చదువుతున్న వై.సూర్య ప్రభాకర్‌లు కలిసి ఈతకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారు. గతంలో షాబాజ్ అతని స్నేహితులతో కలిసి నానక్‌రాంగూడ పటేల్‌కుంటకు ఈతకు వెళ్లినట్లు చెప్పడంతో, స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తరువాత 9మంది కలిసి టెలికంనగర్ సమీపంలోని ఔటర్ రింగురోడ్డుకు ఆనుకొని ఉన్న పటేల్‌కుంట వద్దకు ఈతకు వెళ్లారు. పటేల్‌కుంట గోల్ఫ్‌కోర్సు ఆవరణలో ఉండగా, ఔటర్ పక్కన ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఓ ప్రాంతంలో ఫెన్సింగ్ కట్ చేసి ఉండగా, అందులో నుంచి లోపలికి ప్రవేశించిన 9మంది పటేల్‌కుంట వద్దకు చేరుకున్నారు. కుంటలో నీటిని చూసిన మిగిలిన వారు లోతు ఎక్కువగా ఉందని భయపడి లోపలికి దిగకుండా గట్టునే ఉండగా, షాబాజ్, పవన్, దిలీప్‌లు నీటిలోకి దిగారు. మిగిలిన విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు చెరువు నుంచి కొద్దిదూరం వచ్చారు. ఈ క్రమంలో చెరువులోకి దిగిన ముగ్గురికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోతూ కనిపించారు. దీంతో బయట ఉన్న వారి స్నేహితులు ఔటర్ రింగురోడ్డు మీదకు వచ్చి వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు విషయం చెప్పారు.

కాగా కొందరు ఆటో డ్రైవర్లు చెరువులో చిన్నారులు మునిగిపోవడం గమనించి 100 ఫోన్ చేశారు. దీంతో సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలానికి బయలుదేరడంతో పాటు నానక్‌రాంగూడ స్థానికులకు సమాచారం అందించారు. చెరువు వద్దకు చేరుకున్న పోలీసులు, నానక్‌రాంగూడ గ్రామస్థులు కలిసి చెరువు నీటిలో మునిగిన విద్యార్థులను బయటకు తీసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. నీటిలో మునిగి అప్పటికే షాబాజ్, పవన్, దిలీప్‌లు మృతిచెందారు. దీంతో స్థానికులతో కలిసి పోలీసులు ముగ్గురు విద్యార్థుల మృతదేహాలను బయటకు తీశారు. ఈమేరకు తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఒకే కాలనీకి చెందిన ముగ్గురు చిన్నారులు మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చనిపోయిన ముగ్గురు టెలికంనగర్ వాసులు కావడంతో కాలనీలో విషా దఛాయలు అలుముకున్నాయి.


సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

# ఎస్సీ వర్గీకరణకు ఏ పార్టీ మద్దతిచ్చినా ఊరుకోం

ఇప్పటికే 14 రాష్ట్రాలు వ్యతిరేకించాయి

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** వచ్చేశీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు ఏపార్టీ మద్దతిచ్చినార్టీ వచ్చే ఎన్నికల్లో ఆపార్టీకి ఓటుతో బుద్ధిచెబుతామని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లోని మాలమహానడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణను 14రాష్ట్రాలు ఇప్పటికే వ్యతిరేకిం చాయని గుర్తుచేశారు. త్వరలో ఎస్సీవర్గీకరణు వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాలు, అన్ని రాజకీయ పార్టీలు ఎంపిల మద్దతు తీసుకుని వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై ఉత్తరప్రదేశ్‌లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉషామెహ్రా కమిటీ, రాంచందర్‌రావు కమిషన్‌లు ఎస్సీవర్గీకరణను తిరస్కరించాయని సుప్రీంకోర్టు సైతం కొట్టేసిన అంశాన్ని మళ్లీతెరపైకి తేవడమేంటని ప్రశ్నించారు. కావున మాలమాదిగలు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారంవైపు పయనించాలని చెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మన్నె శ్రీధర్‌రావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, ఖైరతాబాద్ అధ్యక్షులు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది.. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు - మన బడి కార్యాక్రమంలో 25 శాతం స్కూళ్లలో ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్రంలోని 1639 పాఠశాలల్లో తెలంగాణ పౌర స్పందన వేదిక నాలుగు అంశాలపై సర్వే నిర్వహించినట్టు వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యాం తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1639 ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మను ఊరు-మన బడి పనులు పురోగతి, పారిశుద్యం పరిస్థితి, మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థుల సంఖ్య అంశాలపై సర్వే నిర్వహించినట్టు తెలిపారు. పౌరస్పందన వేదిక అధ్వర్యంలో ఆన్‌లైన్ సర్వేను నవంబర్ 1 నుంచి 15 వరకు నిర్వహించారు. అత్యధికంగా సూర్యాపేట జిల్లా-307, నల్లగొండ జిల్లా-254, ఖమ్మం జిల్లా-205, కుమురంభీం జిల్లా- 92, భద్రాద్రి జిల్లా- 69, రంగారెడ్డి జిల్లా-67 ఎక్కువ స్పందన వచ్చినట్టు నాయకులు తెలిపారు. 1639 పాఠశాలల్లో 1043 స్కూల్స్‌లో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. పాఠశాలల్లోని పారిశుద్య కార్యక్రమాలు 47 శాతం పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఖర్చులు భరించి పనులు చేయిస్తున్నారని చెప్పారు. అలాగే 1639 పాఠశాలల్లో 910 పాఠశాలలు మన ఊరు- మన బడి పథకంలో ఎంపికయ్యాయని తెలిపారు. వాటిలో 14 స్కూల్స్‌లో 100 శాతం పనులు పూర్తికాగా.. 65 పాఠశాలల్లో 75 శాతం, 87 పాఠశాలల్లో 50 శాతం, 317 పాఠశాలల్లో 25 శాతం పనులు పూర్తయినట్టు తెలిపారు. 277 స్కూల్స్‌లో అయితే ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం భోజనాన్ని ఏజెన్సీల ద్వారా వండుతున్న వాటిలో సుమారు 90 శాతం మంది మధ్యాహ్న భోజనాన్ని తింటున్నారని.. అదే సెంట్రలైజ్ కిచెన్ ద్వారా సరఫరా అయ్యే వాటిలో 30 నుంచి 60 శాతం మంది విద్యార్థులు మాత్రమే మధ్యాహ్న భోజనం తింటున్నారని చెప్పారు. ఉపాధ్యాయుల కొరత లేదని చెబుతున్న పాఠశాల విద్య డైరక్టర్ ఈ సర్వే ఆధారంగానైనా చర్యలు తీసుకోవాలని కోరారు. మన ఊరు - మన బడి కార్యక్రమాల పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**హెచ్‌ఎం, టీచర్లు సొంత డబ్బుతోనే స్కూళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు**

**మన ఊరు-మన బడి కార్యక్రమాలు 25 శాతం పాఠశాలల్లో ప్రారంభమే కాలేదు**

**తెలంగాణ పౌరస్పందన వేదిక సర్వేలో వెల్లడి**


# జిఎస్టీ అధికారులమంటూ కోట్లలో వసూళ్లు

రూ.28కోట్లు మోసపోయిన 18మంది బాధితులు

20వేల నగదు, 3 సెల్‌ఫోన్లు, వాహనాలు, బంగారం స్వాధీనం

నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలింపు

**హైదరాబాద్ (జీడిమెట్ల), నవంబరు 19, ప్రభాతవార్త:** జీఎస్టీ అధికారులమంటూ బాధితులను కోట్లలో మోసం చేసిన నిందితులను అరెస్టు చేసి శనివారం బాలానగర్ డిసిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో డిసిపి సందీప్ నిందితుల వివరాలు వెల్లడించారు. సిరిసిల్లకు చెందిన నారాయణగౌడ్(57), వరంగల్‌కు చెందిన శైలజ(37) నిందితులిద్దరు గత కొన్ని నెలలుగా జీఎస్టీ అధికారులమంటూ తెలంగాణ రాష్ట్రంలోని వేరు



సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ డిసిపి సందీప్

వేరు చోట్లలో పలు మోసాలకు పాల్పడ్డారు. నారాయణగౌడ్ నగరంలోని రియల్ ఎస్టేట్ బిల్డర్లు, లిక్కర్, సిమెంట్, గోల్డ్, స్టీలు వ్యాపారస్తులను తాను జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగం చేస్తున్నానని వారితో పరిచయాలు పెంచుకున్నాడు. ఈ క్రమంలో వ్యాపారస్తులతో మీరు చేసే వ్యాపారాలకు జీఎస్టీ లేకుండా అధిక మొత్తంలో సంపాదించుకోవడానికి సహకరిస్తానంటూ నమ్మబలికి శైలజను జీఎస్టీ డిప్యూటీ కమిషనర్‌గా వారికి పరిచయం చేశాడు. నిందితుల మాటలకు లోబడి వ్యాపారస్తులు, అమాయకుల నుంచి పలు ధఫాలుగా రూ.28కోట్లు వసూలు చేసి తప్పించుకొని తిరుగుతున్నారు. అయితే బాధితులు పలుమార్లు ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో మోస పోయామని గుర్తించిన బాధితులు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల వివరాలు సేకరించి బాలానగర్ ఎస్‌ఓటీ,పేట్‌బషీరాబాద్ పోలీసులు ఒక టీమ్ గా ఏర్పాడి వారిని ట్రాప్ చేసి చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితులను విచారించగా అధిక మొత్తంలో మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులైన నారాయణగౌడ్, శైలజలపై 13 పోలీస్ స్టేషన్లలో పలు సెక్షన్లపై కేసులు నమోదైదందని, వీరి వద్దనుంచి రూ.20వేల నగదు, 3సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనం, ఫోర్ వీలర్ వాహనం, డ్యాంకుమెంట్లు, బంగారు నగలు, ఏటీం కార్డ్స్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

# బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టేదాక ఉద్యమం

● 24న చలో ఢిల్లీ.. పార్లమెంట్ ముట్టడి

● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రిజర్వేషన్లపై విధించిన గరిష్ఠ పరిమితి 50శాతాన్ని సుప్రీంకోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన రాజ్యాంగపరంగా అవరోధాలు లేనందున బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని, బిసి రిజర్వేషన్లను విద్యా ఉద్యోగ రంగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న ఛలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి పార్లమెంట్ ముట్టడి చేయనున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య తెలిపారు. అమేరకు శనివారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోర్ కమిటీ సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బిసి రిజర్వేషన్లను కేంద్రంలో 27శాతం నుంచి 50శాతానికి పెంచాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఆందళన మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈపిలుపునందుకుని దక్షిణాది రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణ, కర్ణాటక ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున బిసి సంఘాలు చలో ఢిల్లీకి తరలివస్తున్నట్లు పేర్కన్నారు. అలాగే లోక్‌సభలో 94మంది సభ్యులు, 8బిసిపార్టీలు ఉన్నాయని వీరంతా పార్టీలకు అతీతంగా బిసిబిల్లుకు మద్దతివ్వాలన్నారు. లేకపోతే బిసివర్గాలకు చెందిన లోక్‌సభ సభ్యులకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు.


సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం తదితరులు

**హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకాల్లో రిజర్వేషన్లు పెట్టాలి**

హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జీల నియామకాల్లో బిసి,ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు పెట్టాలని ఆర్.కృష్ణయ్య డిమండ్ చేశారు. ఈమేరకు విద్యానగర్‌లోని బిసి భవన్‌లో బిసి న్యాయవాదులు సంక్షేమసంఘం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి సదస్సుకు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్, కోర్టుల్లో జడ్జిల నియామకాల్లో బిసి,ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై న్యాయపోరాటం చేస్తామన్నారు. అడ్వకేట్లు సైతం ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈకార్యక్రమం లో నీలం వెంకటేష్, పవర్ కుమార్ యాదవ్, జ్ఞానేశ్వర్‌యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

## అర్వింద్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు బెయిల్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్19: ఎంపీ అర్వింద్ ఇంటిపై దాడి కేసులో అరెస్టయిన గంటల్లోనే నిందితులకు బెయిల్ వచ్చింది. ఎనిమిది మంది టీఆర్ఎస్ కార్యకర్తలకు నాంపల్లి కోర్టు బెయిల్ ఇచ్చింది. నిందితులకు బెయిల్ మంజూరు చేయాలని వారి తరఫు న్యాయవాది తిరుపతి వర్మ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టులో నిందితుల తరఫున వాదనలు వినిపించారు. తిరుపతి వర్మ వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు... ఎనిమిది మందికి బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరికి ఇద్దరి పూచీకత్తు, రూ.5వేల వర్స నల్ బాండ్ మీద విడుదలకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. మన్నె గోవర్ధన్‌రెడ్డి, రాజారాం యాదవ్, సత్యనారాయణ,భీమ్‌రాజు, కరాటే స్వామి,చింత శ్రీకుమార్,ఆంజనేయులు, జంగయ్య తదితరులు అర్వింద్ ఇంటిపై దాడి కేసులో శుక్రవారం సాయంత్రం అరెస్ట్ అయ్యారు. శనివారం సాయంత్రం వరకే వారికి బెయిల్ దొరికింది. బంజారాహిల్స్‌లోని ఎంపీ అర్వింద్ ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తలు కొందరు శుక్రవారం దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి ఫర్నిచర్,దేవుడి ఫోటోలు,అద్దాలు ధ్వంసం చేశారు. అర్వింద్ తల్లిని బెదిరించారు. దీంతో అర్వింద్ తల్లి విజయలక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకు కంప్లయింట్ చేశారు.వలువురు టీఆర్ఎస్‌నాయ కులపై బంజారాహిల్స్ పోలీసులు నాన్ బెయి లబుల్ కేసులు నమోదుచేశారు. ఇదే ఘటనపై ఎమ్మెల్సీ కవితపై ఎంపీఅర్వింద్ కూడా ఫిర్యాదు చేశారు.

## తెలంగాణలో రావణ రాజ్యాన్ని అంతం చేస్తాం: తరుణ్‌చుగ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్19: ఎంపీ అర్వింద్ ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తల దాడి ఘటనపై అర్వింద్‌ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్ పరామర్శించారు. శనివారం సాయంత్రం ఆయన అర్వింద్ ఇంటికి వచ్చారు. దాడిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరుణ్‌చుగ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఈ రావణ రాజ్యాన్ని అంతం చేస్తామని వెల్లడించారు.

## అర్వింద్ భాష మార్చుకోవాలి: మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్19: నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ నోరుతెరిస్తే అన్నీ అబద్ధాలేనని, ఆయన సంస్కారం లేకుండా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర మంత్రివేముల ప్రశాం త్‌రెడ్డి విమర్శించారు.ఎంపీ అర్వింద్ తన భాష మార్చుకోవాలని మంత్రి హెచ్చరించారు. శనివారం టీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే గణేశ్ గుప్తా, ఎమ్మెల్సీలు గంగాధర్ గౌడ్,రాజేశ్వర్‌రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేల ఎర కేసుకు సంబంధించి రోజుకో నేత పేరు బయట పడుతోందని,కొందరికి సిట్ ఇప్పటికే నోటీసులు సైతం జారీ చేసిందన్నారు. ఈ కేసు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే బీజేపీ నేతలు డ్రామాలాడుతున్నారని చెప్పారు.

## కృష్ణా జలాల వివాదంపై 70 లేఖలు రాసినా స్పందించరా?

### కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ఈఎన్సీ లేఖ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్19: కృష్ణా జలాల వివాదాలపై మొదటి ట్రిబ్యునల్ తీర్పులోని అంశాలను అమలు చేయాలని కోరుతూ రాసిన 70 లేఖలపై కృష్ణా నది యాజమాన్య బోర్డు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందనా లేదని తెలంగాణ ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. వాటిపై కృష్ణా నదీ యాజమాన్యబోర్డు కానీ, కేంద్ర జలశక్తి శాఖ కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంటూ కెఆర్ఎంబీ చైర్మన్‌కు శనివారంనాడు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. ముఖ్యమైన ఏడు అంశాలను లేఖలో పేర్కొని, 70 లేఖలకు సంబంధించిన వివరాలను కూడా అందులో పొందుపర్చారు.

తాగునీటి కోసం తీసుకున్న జలాల్లో 20శాతం మాత్రమే లెక్కించాలని ట్రిబ్యునల్ చెబుతోందని, ఈ విషయాన్ని పలు లేఖల్లో పేర్కొన్నప్పటికీ బోర్డు ఎప్పుడూ అమలు చేయలేదని తెలిపింది. ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ఏడాదిలో కేటాయించిన జలాల్లో మిగిలిన నీటిని వచ్చే ఏడాదికి క్యారీ ఓవర్ చేయాల్సి ఉంటుందని,దీనిపై పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి స్పందనా లేదని పేర్కొంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య 2015,2017 సంవత్సరాల్లో అడ్‌హాక్ ప్రాతిపదికన మాత్రమే కేటాయింపులు చేశారని,తెలంగాణకు 70శాతం నీటిని కేటాయించాల్సి ఉందని తెలిపింది. రెండో ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50శాతం అయినా కొనసాగించాలన్న తెలంగాణ విజ్ఞప్తిని పట్టించుకోలేదని, చైర్మన్ ఏకపక్ష నిర్ణయాన్ని రూల్ కర్వ్స్ ఖరారు కోసం సమావేశం, వివరాలు ఇవ్వాలని కేంద్ర జల సంఘాన్ని, బోర్డును కోరినా ఇవ్వలేదని లేఖలో గుర్తు చేశారు. చెన్నై తాగునీటి సరఫరా కోసం 1976,77లో ఇచ్చిన ఒప్పందాలను లోబడి రూల్ కర్వ్స్ ఖరారు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. పోలవరం నుంచి గోదావరి జలా లను కృష్ణాకు మళ్లించేందుకు అనుమతులు ఇచ్చినప్పటికీ రూల్ కర్వ్స్ సవరించలేదని వివరించారు.

తెలంగాణకు జల విద్యుత్ ఉత్పత్తి చాలా అవసరమని, శ్రీశైలం, నాగార్జునసాగర్ వద్ద జల విద్యుత్ ఉత్పత్తి రూల్ కర్వ్స్ సవరణ చేయాలని కోరినా పట్టించుకోలేదని తెలిపారు. స్పిల్‌వే ద్వారా విడుదల చేసే నీటిని లెక్కించరాదన్న ఏపీ ప్రతిపాదన తమకు అంగీకారం కాదని పలుమార్లు చెప్పినప్పటికీ ఆర్ఎంసీ పట్టించుకోలేదని తెలంగాణ పేర్కొంది.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కాల్వలపై రియల్ టైం డేటా అక్విజేషన్ సిస్టం ఏర్పాటు చేయాలని మరోమారు కోరింది. ఆర్డీఎస్ ఆనకట్ట ఆధునీకరణ పనులు సాగకుండా ఏపీ పదేపదే ఆటంకాలు సృష్టిస్తోందని, ఈ విషయమై పలుమార్లు లేఖలు రాసినట్లు పేర్కొంది. ఏపీ చేపట్టిన పనులు నిలుపదించాలని,అప్పటి వరకు డీపీఆర్‌ను పక్కన పెట్టాలని కోరినట్లు గుర్తు చేసింది. పలుఅంశాలు ఇంకా పరిష్కారం కాలేదన్న తెలంగాణ వాటన్నింటిని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి అమలు చేయాలని కృష్ణానది యాజమాన్య బోర్డును కోరింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏవైనా ఆదేశాలు అవసరమైతే వారి దృష్టికి తీసుకెళ్లాలని కెఆర్ఎంబీకి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.




## ప్రసాదం తయారీకి జేసీబి,కాంక్రీట్‌మిక్సర్లు

### మధ్యప్రదేశ్ పుణ్యక్షేత్రంలో నిర్వాహకుల వింత పోకడలు

భింద్(ఎంపి), నవంబరు 19: మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలోని దంద్రావా ధామ్ అనే పుణ్యక్షేత్రంలో ప్రసాదం తయారీకి ప్రొక్లెయిన్లు, కాంక్రీటు మిక్సర్లను వినియోగిస్తున్న తీరు ఆశ్చర్యం కలిగించింది. ఏటా సియారామ్ మిషన్‌బాబాతో అక్కడ 11 రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. ప్రముఖ ప్రవచనకర్త ధీరేంద్రకుమార్‌శాస్త్రి అక్కడ పురాణకథలు,ప్రవచనాలు చెప్తుతారు. ఆలయాన్ని దర్శించుకోవడంతోపాటు ధీరేంద్రప్రవచనాలు వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు. వందలు వేలుకాదు దేశ నలుమూలలనుంచి లక్షల్లో వస్తారు. తాత్కాలిక వసతులు ఏర్పాటుచేసుకుని రెండుమూడురోజులు అక్కడే ఉంటారు. వారికి ఆలయ నిర్వాహకులే భోజనం, ప్రసాదాలను పంపిణీచేస్తుంటారు. లక్షలమందికి భోజనప్రసాదాలుచేయడం చిన్నవిషయం కాదు. అందుకే పెద్ద యంత్రాలను ఉపయోగిస్తారు. ఒ గౌండ్‌లోకిచెన్ ఏర్పాటుచేసి అక్కడే వివిధరకాలు వండుతారు. ప్రతిరోజూ 30 ట్రాలీల భోజనంతో పాటు ప్రసాదం కోసం 40 ట్రాలీలు మల్‌పువా, 20 ట్రాలీల ఖీర్‌సిద్ధంచేస్తారు. ఇందుకోసం రోజు 300 క్వింటాళ్ల ఆలుగడ్డలు, 1.5 టన్నులపాలు, ఒక టన్ను బియ్యం, 75 క్వింటాళ్ల చక్కెర, 15 టన్నులమైదాను ఉపయోగిస్తారు. పిండిని కలిపేందుకు కాంక్రీట్‌మిక్సర్ యంత్రాలు, వంటకాలను పాత్రల్లోవేసేందుకు జేసీబీలను వినియోగిస్తారు.పైగా వండిన వంటకాలు తరలించేందుకు పెద్దపెద్ద ట్రాలీలు ఉపయోగిస్తారు. ఇక్కడ ఉయోగించే ఒకపాత్ర రాష్ట్రంలోనే అతిపెద్ద. ఈనెల 15వ తేదీనుంచి ఇక్కడ ధీరేంద్ర ప్రవచనాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది సుమారుగా నాలుగు లక్షలమంది వచ్చినట్టు సమాచారం. జిల్లా ఎస్పీ శైలేంద్రసింగ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# సాధారణ ఎన్నికలా.. బరిలోకి 'ఉపాధ్యాయ ఎమ్మెల్సీ'లు

➤ తీసుకున్నట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అధికారికంగా ప్రకటించారు. అయితే గత రెండుసార్లు కాటేపల్లి జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచిన సందర్భంలో అధికార టీఆర్ఎస్ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. మరి ఈ సారి టీఆర్ఎస్ పార్టీ చెన్నకేశవరెడ్డికి అధికారికంగా మద్దతు ప్రకటిస్తుందా? లేదా? అనేది ఇప్పటి వరకు తేలలేదు. ఇక ఉపాధ్యాయ సంఘాల్లో ప్రధాన సంఘం టీఎస్ యూటీఎఫ్. ఈ సంఘం గత రెండు ఎన్నికల్లో తమ అభ్యర్థులను పోటీలో పెట్టింది. ఈసారి కూడా టీఎస్ యూటీఎఫ్ తమ అభ్యర్థిని బరిలో నిలిపింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన పి మాణిక్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఉపాధ్యాయ సంఘాల్లో మొదటగా ఏర్పడిన సంఘంగా పేరున్న ఎస్‌టీయూ టీఎస్ కూడా ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనుంది. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి.. 36 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి.. పదవీ విరమణ పొందిన భుజంగరావును ఎస్‌టీయూ టీఎస్ తరఫున పోటీ చేయించాలని ఎస్‌టీయూ టీఎస్ నిర్ణయించి ప్రకటించింది. టీటీఎఫ్ నుంచి అభ్యర్థిగా డాక్టర్ విజయ్ బాబును ప్రకటించింది. టీయూటీఎఫ్ నుంచి మాజీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన మల్లారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్(బీసీటీఏ) తరఫున విజయ కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. తెలంగాణ స్కూల్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్‌టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినని సంతోష్ కుమార్ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా అభ్యర్థి ఉండే అవకాశం ఉంది. తెలంగాణ పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు, టీపీసీసీ సభ్యులు అయిన గాలెరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే హర్షవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలోనే తనకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని టీపీసీసీ అధ్యక్షులు, ఇతర పెద్దలతో ముందుగానే ఒప్పందం చేసుకుని చేరినట్టు హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. తాను పదైనిమిదిన్నర సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి .. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని.. పెన్షన్ కూడా లేకుండా.. ఉపాధ్యాయ సమస్యల కోసం పనిచేస్తున్నానని .. అందుకు తనకు ఒకసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అవకాశమివ్వాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు చెప్పారు. ఇక బీజేపీ పార్టీ నుంచి కూడా ఎమ్మెల్సీగా పోటీలో ఉండే అవకాశం ఉంది. అనుబంధ ఉపాధ్యాయ సంఘంగా కొనసాగుతున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్)కు సుమారు 6 మంది తమకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్టు సంఘం నాయకులు చెబుతున్నారు. వారిలో ఒకరిని గానీ.. లేదా వేరే వారిని గానీ బీజేపీ ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. 3, 4 రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశముంది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్దన్‌రెడ్డికూడా రెబల్‌గా పోటీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

### గతం కంటే పెరగనున్న అభ్యర్థులు..

2017లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వారిలో ప్రధానంగా నలుగురి మధ్యనే పోటీ కొనసాగింది. కానీ ఈసారి మాత్రం పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య గతం కంటే పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సుమారు 20 మంది వరకు పోటీలో ఉండే అవకాశం ఉంది. వారిలో తిరిగి నలుగురు మధ్యనే పోటీ ఉండే అవకాశం ఉంటుంది.

### గత ఎన్నికల్లో 23,000 మంది ఓటర్లు..

గత ఎన్నికల్లో మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 23,000 మంది ఓటర్లు ఉన్నట్టు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. అయితే ఈ సారి అతికష్టం సుమారు 27,000 వరకు ఎన్‌రోల్ అయ్యే అవకాశం ఉంటుందని సంఘాలు అంచనావేస్తున్నాయి. గత ఎన్నికల్లో ఎన్‌రోల్‌మెంట్‌లో కొంత గందరగోళం ఉన్న నేపథ్యంలో ఓటర్లుగా తక్కువ మంది నమోదు చేసుకున్నారని సంఘాల నేతలు చెబుతున్నారు. కానీ ఈసారి టీచర్లను నమోదుచేసుకునే వారు నియోజకవర్గంలో బోధన చేయాల్సిన అవసరం లేదనే విషయం స్పష్టమైనందున ఎక్కువ మంది ఎన్‌రోల్ చేసుకునే అవకాశం ఉంటుందని.. అందుకే ఈ సారి 27,000మంది వరకుటర్లుగా నమో దయ్యే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి.

## కార్లరేస్‌కు భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త: నగర వాసులకు కొత్త అనుభూతులు తీసుకువచ్చిన ఫార్ములా 3 కార్ రేస్ శనివారం నాడు సచివాలయంలో పాటు దాని పరిసర ప్రాంతాలలో గంటల తరబడి ట్రాఫిక్ జాంకు దారితీసింది. ఈ రేస్ కారణంగా నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ మార్గం, ఎన్టీఆర్ ఫ్లై ఓవర్ మార్గాన్ని ఇప్పటికే పూర్తిగా మూసివేయగా వీటికి అనుబంధంగా వున్న మార్గాలలో సైతం వాహనాల రాకపోకలను నిషేధించడం తెలిసిందే. శుక్రవారం వరకు ఫార్ములా 3రేస్ కోసం ఎంపిక చేసిన మార్గాలలో రహదారుల నిర్మాణం జరుగగా శనివారం మధ్యాహ్నం తరువాత కార్ల రేస్ సాగింది. బుద్ధ భవన్ నుంచి సాగిన ఈ రేస్ సంజీవయ్య పార్క్, నెక్లెస్ రోడ్ మీదుగా తెలుగుతల్లి జంక్షన్ వరకు చేరుకుని అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో అదే మార్గంలో సాగింది. దీని ప్రభావంగా నగరంలోని ప్రధాన మార్గాలలో ఒకటైన ఖైరతాబాద్ గంజ్, సనత్‌నగర్ మార్గం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వాహనాలతో క్రిక్కిరిసి పోయింది. ఇదే సమయంలో మాసాబ్ ట్యాంక్ నుంచి లకిడీకాపూల్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ మార్గం, బషీర్‌బాగ్, లిబర్టీ మార్గం, పంజా గుట్ట, బంజారాహిల్స్, మొహిదీపట్నం, జూబ్లీహిల్స్ మార్గాలలోనూ భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ట్రాఫిక్ జాం సమయంలో వాహనాలు అడుగు ముందుకు వేసేందుకు ఐదు నిమిషాలు పట్టిందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా లకిడీకాపూల్ కూడలి, రవీంద్ర భారతి, ఇక్బాల్ మినార్ కూడలి, ఖైరతాబాద్ జంక్షన్‌లలో వాహనాలు ఇరుకుపోతే రాలనంతగా అన్నట్లుగా క్రిక్కిరిసిపోయాంట్రాఫిక్ జాంలో ట్విస్ట్ ఏమిటంటే తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పైన మధ్య భాగంలో కొందరు వాహన దారులు తమ వాహనాలను ఆపేసి, పై నుంచి కింద భాగంలో నడిచిన కార్ రేస్‌ను తిలకించారు. దీనివల్ల కూడా ఫ్లై ఓవర్‌పై మరింత ట్రాఫిక్ జాం ఏర్పడింది.

## వాణిజ్యం

## 25 వరకూ హెచ్‌డీఎఫ్‌సి బిజినెస్ సైకిల్ ఫండ్ ఎన్ఎఫ్ఓ

ముంబై, నవంబరు 19: హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సి బిజినెస్ సైకిల్ ఫండ్‌ను ప్రారంభించింది. ఎప్పుడు ఎలాంటి బిజినెస్ సైకిల్ వాగుతుందో అందులో ఆ ఫండ్ పెట్టుబడి పెడుతుంది. ఈ ఫండ్ ఎన్ఎఫ్ఓ. నవంబరు 11న ప్రారంభమైంది. నవంబరు 25న ముగుస్తుంది. ఫండ్ రంగాలు, ఉప రంగాలు, మార్కెట్ విలువ అనేక స్టాక్‌లలో వైవిధ్య భరితంగా పెట్టుబడులు ఉంటాయి. పోర్ట్‌ఫోలియో లను చక్కగా ఉంచడం అనేది రిబాలెన్సింగ్ యాక్టివిటీగా ఉండాలి. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి, ఫండ్ మేనేజ్‌మెంట్ బందంలో బలాన్ని పెంచుతూ, టాప్ డౌన్, బాటమ్ అప్ విధానం పెట్టుబడులు పెడు తోంది. ఈ ఎన్ఎఫ్ఓ. ప్రారంభం ప్రతి భారతీయు నికి సంపద సృష్టికర్తగా ఉండే దిశలో మరో ముందడుగు అని హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవనీత్ మునోట్ చెప్పారు. ఫండ్ మేనేజ్‌మెంట్, ఈక్విటీ రీసెర్చ్‌లో 20ఏళ్ళ అను భవం ఉన్న రాహుల్ బైజాల్ ఈ ఫండ్‌కు మేనేజర్‌గా ఉన్నారు. చరిత్ర అంతటా బిజినెస్ సైకిళ్లను మేము గమనించాము. అవి ఫండమెంటల్స్‌పై ఎలా ప్రభావం చూపుతాయి. హెచ్‌డిఎఫ్‌సి బిజినెస్ సైకిల్ ఫండ్ మెరుగైన రిస్క్ సర్దుబాటు చేసిన రాబడిని సాధించడం. పెట్టుబడి దారులకు సంపద సృష్టికి సహాయపడే లక్ష్యంతో తమ వ్యాపార చక్రాలలో అనుకూలంగా ఉన్న కంపెనీలను ఎంపికచేయడం కోసం టాప్-డౌన్, బాటమ్-అప్ విధానాన్ని తీసుకువస్తుంది అని అన్నారు.





## తగ్గిన వెండి ధరలు

ముంబై, నవంబరు 19: బులియన్ మార్కెట్లో బంగారం ధర రూ.53,170కి చేరింది. వెండి మాత్రం రూ.300 తగ్గి రూ.61,900కి పడిపోయింది. చెన్నైలో 22 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.49,500, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.54వేలుగా ఉంది. రూ.48,890గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.53,340గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,740, 24 క్యారెట్ల ధర రూ.53,170గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,790గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.53,220గా ఉండగా, కేరళలో 22 క్యారెట్ల ధర రూ.48,740గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.రూ.53,170గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.53,180గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.48,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.53,170గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.48,740గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.53,170గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో కిలో వెండిపై రూ.1300 వరకు తగ్గు ముఖం పట్టగా, ఢిల్లీ, కోల్‌కతాలో పాటు ఇతర నగరాల్లో స్థిరంగా కొనసాగుతోంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.67వేలు, ముంబైలో రూ.60,900, ఢిల్లీలో రూ.60,900, కోల్‌కతాలో రూ.60,900, బెంగళూరులో రూ.67వేలు, కేరళలో రూ.67వేలు, హైదరాబాద్‌లో రూ.67వేలు, విజయవాడలో 67వేల రూపాయలుగా, విశాఖపట్నంలో 67వేల రూపాయలుగా నమోదైంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.48,740, 24 క్యారెట్ల ధర రూ.53,170గాఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర



## 30వేల టెస్లా కార్లు రీకాల్

వాషింగ్టన్, నవంబరు 19: ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్‌కి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ టెస్లా కంపెనీ వినియోగదారుల భద్రత కోసం కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీకి చెందిన 30వేలకుపైగా వాహనాలను రీకాల్ చేసింది. తమ వాహనాలలోని లోపాలు ఉన్న భాగాలను రిపేర్ చేయడానికి టెస్లా ఈ నిర్ణయం తీసుకుంది. ఐరోపా మార్కెట్లో విడుదల చేసిన మోడల్ ఎక్స్ కార్లలో ఎయిర్‌బ్యాగ్ అమరికలో లోపాలు ఉన్నాయని కంపెనీ గుర్తించింది. ఈ సమస్య వల్ల కారు ముందు కూర్చునే ప్యాసింజర్లకు ప్రమాద సమయంలో గాయాలయ్యే అవకాశం ఉంది. దీంతో ఈ మోడల్‌లోని 30వేల కార్లను రీకాల్ చేసింది. ఈ సమస్యను ఓవర్-ది-ఎయిర్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పరిష్కరించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఐదేళా ఉండగా, ఈ నెల ప్రారంభంలో కఠినమైన రోడ్లపై డ్రైవింగ్ చేసేటప్పుడు లేదా గుంతలలో ప్రయాణించేటప్పుడు మోడల్ ఎస్, మోడల్ ఎక్స్ కార్లలో పవర్‌స్టీరింగ్ సమస్య ఏర్పడుతోందని, ఆ మోడల్‌లోని 40వేల వాహనాలను కంపెనీ రీకాల్ చేసిన విషయం విదితమే.



## బిఎస్ఇ సెన్సెక్స్30లోకి టాటా మోటార్స్

ముంబై, నవంబరు 19: టాటా గ్రూప్ కంపెనీ టాటా మోటార్స్ బిఎస్ఇ 30 ఇండెక్స్‌లోకి వెళ్తుంది. వచ్చే నెల నుంచి సెన్సెక్స్‌లోని ఫార్మా స్టాక్ డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ స్థానాన్ని టాటా మోటార్స్ భర్తీ చేయనున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ బిఎస్ఇ ప్రకటించింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ 100, ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ నెక్స్ట్ 50 ఇండెక్స్‌ల నుంచి అదానీ టోటల్ గ్యాస్, హిందుస్థాన్ పెట్రోలియం స్టాక్‌లను తొలగించాలని నిర్ణయించారు. వాటి స్థానంలో అదానీ పవర్, యస్ హోటల్స్ కంపెనీని చేర్చనున్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 50, బిఎస్ఇ బ్యాంకెక్స్‌లలో ఎలాంటి మార్పు చేయలేదు. 30-షేర్ ఇండెక్స్‌లో చేసిన అవర్తన పునర్వ్యవస్థీకరణలో ఒక భాగం, ఇందులో భారతదేశంలోని అత్యంత విలువైన కొన్ని కంపెనీలు ఉన్నాయి. బిఎస్ఇలో సెన్సెక్స్ 30ని భారతీయ ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలలో 30 అతిపెద్ద, అత్యంత లిక్విడ్, ఆర్థికంగా మంచి కంపెనీల పనితీరును అంచనా వేయడానికి రూపొందించారు. జనవరి 1, 1986న సెన్సెక్స్‌ను ప్రారంభించారు. ఇండెక్స్ ప్రతి సంవత్సరం రెండుసార్లు రీబ్యాలెన్స్ చేస్తారు. జూన్, డిసెంబర్‌లలో రీబ్యాలెన్స్ చేస్తారు. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సి, టిసిఎస్, ఐటిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు యాక్సిస్ బ్యాంకు, ఎల్అండ్‌టి ఇండెక్స్ వెయిట్ ప్రకారం టాప్10 సెన్సెక్స్ విభాగాలలో ఉన్నాయి.




## యాత్ర ఆన్‌లైన్ ఐపిఓకు సెబి గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ, నవంబరు 19: ప్రయాణ సేవలు అందించే ప్రముఖ ఆన్‌లైన్ భారత అనుబంధ విభాగం యాత్ర ఆన్‌లైన్ లిమిటెడ్ ఐపిఓకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అనుమతి ఇచ్చింది. ఐపిఓకు సంబంధించి ఈ యేడాది మార్చిలో యాత్ర ముసాయిదా పత్రాలను సమర్పించగా, నవంబరు 17న సెబి నుంచి అబ్జర్వేషన్ లెటర్‌ను అందుకుంది. ఈ లెటర్ అందుకున్న 12 నెలల్లోగా ఐపిఓ సబ్‌స్క్రిప్షన్‌కు రావాల్సి ఉంటుంది. ఐపిఓలో భాగంగా మొత్తం రూ.750 కోట్ల విలువ చేసే తాజా షేర్లతో పాటు 93,28,358 ఈక్విటీ షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద ఉంచనున్నారు. ఐపిఓ ద్వారా సమీకరించిన నిధులను వ్యూహాత్మక పెట్టుబడులు, కొనుగోళ్లు, సంస్థ విస్తరణ కార్యకలాపాలు, కస్టమర్లను పెంచుకోవడం, సాధారణ కార్పొరేట్ అవసరాలు వంటి వాటికి వినియోగించనున్నారు. ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, డిఏఎం కేపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి. యాత్ర ఆన్‌లైన్ ఇంక్ ఇప్పటికే అమెరికాలోని నాస్‌డాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టయింది. భారత్‌లో అతిపెద్ద కార్పొరేట్ ట్రావెల్ సర్వీస్ ప్రొవైడర్‌గా ప్రస్తుతం యాత్ర కొనసాగుతోంది. సుమారు 700 పెద్ద కార్పొరేట్ కస్టమర్లు, 46 వేల ఎస్ఎంఇ కస్టమర్లు కంపెనీకి ఉన్నాయి.




## ముడిచమురు మార్కెట్‌లో హెచ్చుతగ్గులు

ముంబై, నవంబరు 19: గ్లోబల్ మార్కెట్లో ముడి చమురు ధర నిరంతరం హెచ్చుతగ్గులకు గురవుతోంది. శనివారం క్రూడాయిల్ ధరల్లో తగ్గుదల నమోదైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 87.62 వద్ద ట్రేడవుతోంది. డబ్ల్యుటీఐ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 80.08 డాలర్లుగా ట్రేడవుతోంది. ఇటువంటి పరిస్థితిలో ముడిచమురు ధరల పతనం దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపిందా లేదా అనే అతిపెద్ద ప్రశ్న తలెత్తుతుంది. శనివారం ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర లీటరుకు రూ.89.62, కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, ముంబై లీటరు ధర రూ.106.31, డీజిల్ ధర రూ.94.27, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, హైదరాబాద్ లీటరు ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82గా ఉంది. మే 22న చమురు ధరల్లో చివరి మార్పు జరిగింది. 5 నెలలకుపైగా పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉండడం ఇదే తొలిసారి. మే 22న ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది. దీంతో దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి. దీని తర్వాత మహారాష్ట్రలో చమురుపై వ్యాట్ తగ్గించారు. దీంతో ఇంధనం ధర తగ్గింది. అయితే ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వ్యాట్ సరుకు రవాణా ఛార్జీల వంటి స్థానిక పన్నులలో వ్యత్యాసం వివిధ నగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభావితం చేస్తుంది.



# 'దాస్ కా ధమ్కీ' ట్రైలర్ అద్భుతం: నందమూరి బాలకృష్ణ

యంగ్ ప్రామిసింగ్హీరో విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ ట్రీట్స్ అందించారు.. తాజాగా తన చిత్రం దాస్ కా ధమ్కీ ఫస్ట్‌లుక్‌ను విడుదలచేవారు. ఇందులో ఇంటెన్స్ అవతారాల్లో కన్పించారు.. కాగా నటసింహ నందమూరి బాలకృష్ణ ఈ పాన్ఇండియా సినిమా తెలుగు ట్రైలర్‌నులాంచ్ చేశారు.. అద్యంతం ఆసక్తికరంగా సాగిన దాస్ కా ధమ్కీ ట్రైలర్ చాలా క్యూరియాసిటీని పెంచింది. విశ్వక్‌సేన్ 10 వేల కోట్ల టర్నోవర్ గల ఇండస్ట్రీ ధనికుడిగా, వెయిటర్‌గా ద్విపాత్రాభినయంలో కన్పించారు.. ధనికుడి మరణం తర్వాత అతని కంపెనీ, కుటుంబం ప్రమాదంలోపడుతుంది.. వెయిటరైన విశ్వక్‌ని. కంపెనీ, కుటుంబ బాధ్యతతీసుకోవాలనిరావు రమేష్‌కోరాతారు.. ధనవంతుడు



నిజంగా చనిపోయాడా? కంపెనీని విశ్వక్‌సేన్‌కుటుంబాన్ని కుప్పకూలే ్చందుకు ఎవరు ప్రయత్నిస్తున్నారు? అనేది ఆసక్తికరంగా ఉంది.. కథాంశం చాలా ఆసక్తికరంగా ఉంది. ఈచిత్రానికి దర్శకత్వం వహించిన విశ్వక్‌సేన్ అన్ని కమర్షియల్ హంగులను జోడించి పూర్తి వినోదాత్మకంగా రూపొందిం చారు. ఇందులో హ్యూమర్, రొమాన్స్, యాక్షన్, థ్రిల్స్, ఎమోషన్స్, డ్రామా ఉన్నాయి.. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు.. ట్రైలర్‌చాలా అద్భుతంగా ఉందన్నారు. విశ్వక్‌సేన్‌కు అభినందనలు అని తెలిపారు. వండర్‌ఫుల్‌గా వర్క్‌చేశాడని అన్నారు.. ఎన్నో ఒడిదుడుకులుదాటి ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. తెలుగు ప్రేక్షకులు మంచి సినిమాను కొత్తదనంను ఎపుడూ ఆదరిస్తారని అన్నారు. ఈసినిమాకు ఆయననటనతోపాటు దర్శకత్వం చేయటం చాలా అరుదైన విషయం అన్నారు.. ఇలాంటి సినిమాలు చూస్తున్నపుడు నన్ను నేను ఊహించుకుంటానని అన్నారు. ఈచిత్రం థియేటర్‌లోచూడాల్సి సినిమా అన్నారు. టీంకు అభినందనలు అని అన్నారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ, బాలయ్యగారు ఎంత పవర్‌ఫుల్లో అంత స్వీట్ అన్నారు. కాల్ చేస్తే హాయ్ బ్రో అని ఎంతో ప్రేమగా పలకరిస్తారని అన్నారు. బాలయ్యగారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అందరికీ తప్పకుండా నచ్చేలా ఉంటుందన్నారు. నిర్మాత కరాటే రాజు మాట్లాడుతూ, తాను ఎన్టీఆర్ అభిమానిని అని బాలకృష్ణగారు ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేయటం గొప్ప ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈసినిమాను పెద్ద విజయం అందుకోవాలని, అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## 'రణస్థలి' సెన్సార్ కార్యక్రమాలు కంప్లీట్





ధర్మ, బసవ అండ్ సురెడ్డి విష్ణు సమర్పణలో ఏజెప్రొడక్షన్ పతాకంపై ధర్మ ('హీరో'), చాందిని రావు (హీరోయిన్) ప్రశాంత్, శివ జామి, అశోక్ సంగా, నాగేంద్ర నటీనటులుగా పరశురామ్ శ్రీనివాస్ దర్శ కత్వంలో అనుపమ సూరెడ్డి నిర్మించిన చిత్రం రణస్థలి.. ఈచిత్రం విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ సినిమా సెన్సా ర్ కార్యక్రమాలు పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా చిత్ర నిర్మాత అనుపమ సూరెడ్డి మాట్లాడారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న మా రణస్థలి చిత్రానికి సెన్సా ర్ సభ్యులు సినిమాచూసి క్లీన్ ఎ సర్టిఫికెట్ అందించారన్నారు. ఎంతో ఆనందంగా ఉందన్నారు. సినిమాచూసిన సభ్యుల బృందం నాతోపాటు మా టీమ్‌తోమాట్లాడుతూ, కొత్త డైరెక్టర్ అయినా పరశురామ్ గారు చాలా బాగా డైరెక్టుచేశారని అన్నారని తెలిపారు. డైలాగులు పవర్‌ఫుల్‌గా ఉన్నాయ న్నారు. ఈవిధంగా ప్రశంసలు అందిస్తూ మాకు చాలా ఆనందంగా ఉందన్నారు.. టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మంచి కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నఈచిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందన్నారు. ఈసినిమాకు అంతాకష్టపడి పనిచేశామన్నారు.. ఈసినిమాను అందరూఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' నుంచి మరో సాంగ్

వెర్సటైల్ హీరో 'అల్లరి' నరేష్ ఎన్నికల అధికారిగా నటిస్తున్న సోషల్ డ్రామా మూవీ ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం.. ఈనెల 25న థియేటర్లలో విడుదల కానుంది.. అన్ని కార్యక్రమాలతో పాటుసెనాసర్‌ను పూర్తిచేసుకున్న ఈచిత్రం యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఇదిలా ఉండగా,



ఈచిత్రం నుంచి కోలోకోలోకోయిలా.. సాంగ్ లిరికల్ వీడియోను నిర్మాతలు విడుదలచేశారు.. మారేడు మిల్లి వాసుల సంబరాలను ఈపాట కనులపండువగా ఆవిష్కరించింది.. తమ జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రయత్నించే అల్లరి నరేష్‌కు గ్రామస్థులు ఘనస్వాగతం పలకటంతో పాట ప్రారంభమవుతుంది.. దేవుడిని ప్రార్థించటమే కాకుండా ఆఫీసర్ చేసిన అన్ని మంచి పనులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతారు. శ్రీచరణ పాకాల సంగీతం ఎనర్జిటిక్‌గా ఉంది.. అల్లరి నరేష్ తెల్ల చొక్కా పంచెలో కన్పించారు. ఈపాటకు అల్లరి నరేష్ చేసిన డ్యాను ్సలు అద్భుతంగటా ఉన్నాయి.. ఆనంది హాఫ్ శారీలో అందంగా కని ్పంచింది. ఎఆర్‌మోమన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని జీ స్టూడి యోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## ఆర్జీవీ చే 'గీత సాక్షిగా' లిరికల్ సాంగ్



యువకులు అమ్మాయిలపైతమ ప్రేమను, వ్యామోహాన్ని వ్యక్తం చేసే పద్ధతులు చాలానే ఉంటాయి.. ఆ ప్రేమను, వ్యామోహాన్ని పాట రూపంలోవ్యక్తం చేస్తేఎలా ఉంటుందో తెలుసా.. ఆ కిక్ మరోరేంజ్‌లో ఉంటుందని, ఈసినిమా హిస్టరీలో ఈ స్టైల్ ఆఫ్ సాంగ్స్ అన్ని చార్ట్‌బస్టర్‌లోటాప్‌లో నిలిచి ఓ ఊపుఊపేశాయని 'గీత సాక్షిగా' టీం





పేర్కొంది. పుష్పక్, జెబిహెచ్ఆర్ఎన్‌కెల్ సమర్పణలో చేతన్ రాజ్ ఫిలిమ్స్ పతాకంపై ఆదర్శ్, చిత్ర శుక్లా , రూపేష్ శెట్టి ,శ్రీకాంత్ అయ్యంగార్‌తదితరులు నటిస్తున్నారు.. ఈచిత్రానిక అంథోని మట్టిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. చేతన్ రాజ్ నిర్మిస్తు న్నారు.. నిజ జీవితంలో సంఘటనల ఆధారగా తెర కెక్కుతున్న ఈచిత్రం నుంచి తాజాగా అబ్బా.. అబ్బా.. ఓ అబ్బాయా.. అనే సాంగ్‌ను సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఆవిష్కరించారు. సాంగ్ చాలా క్యాచీగా ఉందన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు మాట్లాడారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు..



## ఇది నాకు గొప్ప బహుమతి

స్టార్ హీరోయిన్ సమంత టైటిల్ రోల్‌లో నటించిన తాజా చిత్రం యశోద.. ఈచిత్రం విడుదలైన ప్రేక్షకుల నీరాజనాలు అందుకుంటూ విజయం సాధించించి ఈసందర్భంగా సమంత అభిమానులు, తెలుగుప్రేక్షకుల నుద్దేశించి ఓ ప్రకటనచేశారు. 'యశోద' పై మీరు చూపిస్తున్న ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలు. మీ ప్రశంసలు, మీరు ఇస్తున్న మద్దతుచూస్తున్నాను. ఇదేనాకు లభించిన గొప్ప బహుమతి.. సినిమాకు వస్తున్న స్పందన నాకెంతోసంతోషాన్ని ఇస్తోంది.. యశోద చిత్రాన్ని ప్రదర్శిస్తున్న థియేటర్లలోమీ సంబరాలు చూశాను.. సినిమా గురించి మీరుచెప్పిన మాటలు విన్నాను. దీనివెనుక మాచిత్ర బృందం అహర్నిశలు నిర్విరామంగా పడ్డ కష్టం ఉంది.. ఇపుడు నా మనసు గాల్లో తేలుతున్నట్టుగా ఉంది.. యశోద మీ ముందుకు రావటానికి కారణమైన వాళ్లకు, ఈ ప్రాజెక్టులోఇన్వాల్వ్ అయిన వాళ్లకు ఈ సందర్భంగా థాంక్స్ చెబుతున్నాను.. నా పైన, ఈ కథపైన నమ్మకం ఉంచిన నిర్మాత , శ్రీదేవి మూవీస్ శివలెంక కృష్ణప్రసాద్ గారికి కృతజ్ఞలు.. దర్శకులు హరి, హరీష్‌తో పనిచేయటం నాకు ఎంతో సంతోషాన్ని కల్గించింది.. ఈకథ కోసం ఎంతోరీసెర్చ్ చేశారు.. వరలక్ష్మీశరత్‌కుమార్‌గారికి , ఉన్నిముకుందన్ గారికి మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరితో పనిచేయటం నాకు ఎంతో ఆనందానిచ్చింది. సదా వినయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తునాను అంటూ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రకటనచేశారు.

## 'లవ్ టుడే' అందరికీ నచ్చే సినిమా: దిల్‌రాజు


ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం లవ్ టుడే.. ఇవాన హీరోయిన్‌గా నటించింది. తమిళంలో విడుదలైన ఈచిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తి ఘన విజయం అందుకుంది.. ఇప్పడీ సినిమాను నవంబర్ 25న విడుదల చేయటానికి నిర్మాత దిల్‌రాజు సిద్ధమవుతున్నారు.. తాజాగా ఈమూవీ ట్రైలర్, ఆడియో లాంచ్




వేడుకను నిర్వహించారు. వంశీ పైడిపల్లి, అనీల్ రావిపూడి, రాధికా శరత్‌కుమార్ బిగ్ సిడిని విడుదల చేశారు. ఈసందర ్భంగా దిల్ రాజు మాట్లాడారు. తమిళనాడులోచిన్న చిత్రంగా విడుదలైన లవ్ టుడే యాబై కోట్లకు పైగానే కలెక్ట్ చేసిందన్నారు. చాలా గొప్ప విషయం అన్నారు. ఈసినిమా తమిళ ట్రైలర్‌నుచూశానని, తర్వాత సినిమాకూడ చూశానని, రీమేక్ చేయాలా వద్దా అని ఆలోచించానని, రీమేక్ చేస్తే మ్యాజిక్ కాదు కాబట్టి డబ్ చేయాలని డిసైడ్ అయినట్టు తెలిపారు. సినిమా చూసినవారందరూ ఏదో ఒక పాత్రకు కనెక్ట్ అవుతారన్నారు.. నవంబర్ 25న మూవీ తెలుగులో రిలీజ్ అవుతుందనిఅందరికీ పిచ్చపిచ్చగా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా, రాధికా శరత్‌కుమార్, ఏజీఎస్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ అర్చన, నటి రవీనా, హీరోయిన్ ఇవాన, హీరో , దర్శకుడు ప్రదీప్ రంగనాథ్, ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి తదితరులు మాట్లాడారు.

## ఇద్దరు అమ్మాయిల ప్రేమతో ... రాంగోపాల్‌వర్మ 'డేంజరస్'

కంపెనీ పతాకంపై రామ్‌గోపాల్‌వర్మ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'డేంజరస్'..దీనికి మా ఇష్టం అన్నది ఉపశీర్షికగా పెట్టారు అందాల తారలు నైనా గంగూలీ, అప్సర రాణి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ముఖ్యపాత్రల్లో రాజ్‌పాల్ యాదవ , మిధున్ పురందర్ కన్పిస్తారు. తెలుగు,హిందీ, తమిళ భాషలకు సంబంధించిన సినిమా ట్రైలర్‌ను శనివారం హైదరాబాద్‌లోని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హాలులో జరిగిన కార్యక్రమలోరామ్‌గోపాల్ వర్మ విడుదల





చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. మూడు భాషల్లో డిసెంబర్ 9న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.. నా సినిమాల్లో మరో కొత్తకోణం ఈ సినిమా అన్నారు. హీరో,హీరోయిన్లతో వేలాది సినిమాలు వచ్చాయి. దానికి భిన ంనగా ఇద్దరు అమ్మాయిల మధ్య ప్రేమకథతో దీన్ని మలిచామ న్నారు. మగవాళ్లతో వారిద్దరూ ఎలాంటి చేదు అనుభవాలను ఎదుర్కొన్నారన్న నేపథ్యంలో రొమాంటిక్ క్రైమ్, యాక్షన్, సస్పెన్స్ అంశాలతో సాగే సినిమా అన్నారు. హీరోల డేట్స్ దొరక్క పోయినా హీరోయిన్స్‌తో కూడ సినిమాలుచేయవచ్చని చెప్పేవిధంగా ఈసినిమా ఉంటుం దన్నారు. గతంలో తాను తీసిన సినిమా రీరిలీజ్ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ కొన్ని సినిమాలను రీ రిలీజ్ చేయాలన్న ఆలోచనలో ఉన్నామని, అందుకు సంబంధించి ప్రాసెస్ జరుగుతోందన్నారు. ఫ్యామిలీస్ ఈసినిమాను చూడరేమోనన్న అభిప్రాయాన్ని ఓపాత్రికేయుడు వ్యక్తంచేయగగా, ఫ్యామిలీస్ అంతా కలిసి చూడకపోయినా ఒక్కొక్కరు వేర్వేరుగా చూస్తారని ఆయన బదులిచ్చారు. ఈసినిమాను తనకు చెందిన విశాఖ టాకీస్ డిస్ట్రిబ్యూషన్ తరపున విడుదల చేస్తున్న నట్టికుమార్ మాట్లాడుతూ కొన్ని కారణాలతో ఈసినిమా విడుదలను తాను అడ్డుకున్నమాట వాస్తవమే అని, కానీ వరమ,నాకు మధ్య అరమరికలు అన్నీతొలగిపోవటంతోఇకపై ఇద్దరం కలిసి సినిమాలు చేయదల్చు కున్నట్టు తెలిపారు.. రొమాన్స్ మాత్రమే కాదని, మంచి కంటెంట్‌తో ఆసక్తిదాయకంగా ఈ సినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నాకు సొంతిల్లులా అన్పిస్తుంది: వరుణ్ ధావన్

వరుణ్ ధావన్ , కృతిసనోన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం భేదియా.. ఈచిత్రం తెలుగులోతోడేలు టైటిల్‌తోగీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల అవుతుంది.. ఈచిత్రం ఈనెల 25న థియేటర్లలోవిడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా మేకర్స్ తెలుగు ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. నిర్మాత దినేష్ విజన్ మాట్లాడుతూ, అరవింద్‌గారికి, గీతా ఆర్ట్స్‌కు థాంక్స్ అని అన్నారు. మీరు మాకు ఇన్‌స్పిరేషన్ అని చెబుతూ, ఈ సినిమాను తెలుగులోరిలీజ్ చేయటం మాకు చాలా



ఆనందంగా ఉందన్నారు. తోడేలు సినిమా నవంబర్ 25న రిలీజ్ అవుతుందని అందరికీ కచ్చితంగా నచ్చేలా ఉంటుందన్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, బాహుబలి సినిమా తర్వాత తెలుగు, హిందీ, సౌత్, నార్త్ అని ఎల్లలు తీసేశాం అన్నారు. మంచి సినిమానుఎక్కడున్నా చూడటం అనేది ఒక కల్చర్‌గా మారిందన్నారు. నిర్మాత దినేష్‌విజన్ గురించి మాట్లాడూత, పుష్ప సినిమా కటే ముందే అల్లు అర్జున్ పెద్ద స్టార్ అవుతాడు అని నమ్మిఅల్లు అర్జున్‌తో సినిమాచేయటానికి వచ్చారని, ఫ్యూచర్‌లో ఆయన అల్లు అర్జున్ సినిమా తీయాలని కోరుకుంటున్నానని అన్నారు. వరుణ్ ధావన్ గురించి మాట్లాడుతూ, ఆయన హిందీలో సినిమా చేస్తే తెలుగులో డబ్‌చేయటం కాదు.. నువ్వు గీతా ఆర్ట్సలో సినిమా చేస్తేఆలిండియా డబ్ చేసి రిలీజ్ చేద్దాం అన్నారు. ఈసినిమాను తెలుగులో విడుదల చేయటం మంచి అవకాశంగా ఫీల్ అవుతున్నానని అన్నారు. వరుణ్ ధావన్ మాట్లాడూత, ఇది నాకు సొంత ఇల్లులా ఉందన్నారు. ఒక దర్శకుడు కొడుకుగా సినిమా నా బ్లడ్ లోనే ఉందన్నారు. మేం ఎపుడు సినిమాల గురించేచర్చించుకుంటామన్నారు.. ఓన్లీ హిందీ సినిమాలు మాత్రమే కాదు మేం తెలుగు సినిమాలు గురించి కూడ మాట్లాడుకుంటామని, ఇండియా లో చాలా మంది టాలెంటెడ్ పీపుల్ ముంబై, హైదరాబాద్‌కు చెందినవారే అన్నారు. మనం వేర్వేరు భాషలు మాట్లాడుకోవచ్చు. కానీ మనందరం ఇండియన్స్ అన్నారు. హీరోయిన్ కృతిసనోన్ మాట్లాడుతూ, చాలా రోజుల తర్వాత మళ్లీ ఇక్కడకు రావటం చాలా హ్యాపీగాఉందన్నారు. నాకెరీర్‌ను ఇక్కడే స్టార్ట్‌చేశానని, తోడేలు సినిమా ఈనెల 25న విడుదల అవుతుందన్నారు. మరోసారి మీ ప్రేమను అందివ్వండి అని కోరారు.. ఒక ఫన్ జర్నీమూవీ అని చెబుతూ ఈమూవీలో తోడేలు మెయిన్ హీరో అన్నారు. తెలుగు, హిందీ, తమిళ్‌లో2డి, 3డి వెర్షన్స్‌లో సినిమా రిలీజ్ కాబో తోందని అందరూ తప్పకుండా చూడాలని అన్నారు.

## ప్రశాంత్ వర్మ మూవీ 'హను-మాన్'

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్, యంగ్ ట్యాలెంటెడ్ హీరో తేజల ఫస్ట్ ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపర్ హీరో చిత్రం 'హను-మాన్'. టీజర్‌ను ఈనెల 15న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే గత 15న సూపర్‌స్టార్ కృష్ణ మరణంతో టీజర్ విడుదలను వాయిదా వేశారు. కాగా శనివారం మేకర్స్ టీజర్ రిలీజ్ కోసం కొత్త తేదీని ప్రకటించారు. నవంబర్ 21న మధ్యాహ్నం విడుదల చేయనున్నట్టు తెలిపారు. హన్ను-మాన్ ఆయుధాన్ని చూపిస్తూ ఓ అద్భుతమైన పోస్టర్ ద్వారా మేకర్స్





టీజర్ డేట్‌ను ప్రకటించారు.. పోస్టర్‌లోతేజసజ్జ చేయి కొండపైన గధను ఎత్తటం కన్పిస్తోంది.. అతని చేతికి బ్రాస్‌లెట్, రాగి కంకణం , వేలికి రెండు ఉంగరాలు కూడ ధరించాడు.. పోస్టర్ టీజర్‌పై క్యూరియాసిటీని పెంచుతోంది.. అమృత అయ్యర్ హీరోయిన్‌గానటిస్తోంది. ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్‌రాయ్, రాజ్ దీపక్‌శెట్టి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. టాప్‌గ్రేడ్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. హను-మాన్ ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలోఉంది.. మేకర్స్ త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తారు.

## తెలుగులో 'జయ జయ జయ జయహే'


బేసిల్ జోసెఫ్, దర్శన రాజేంద్రన్ జంటగా విపిన్ దాస్ దర్శకత్వంలో రూపొందిన మలయాళ సినిమా జయ జయ జయ జయహే... మలయాళ సినిమాను 5 నుంచి 6 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు లక్ష్మీవారియర్, గణేష్ మీనన్. అక్టోబర్ 28న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా



బాక్సాఫీసువద్ద రూ.40కోట్లు వరకూ వసూలుచేసింది.. ఈచిత్రం కథాంశంను పరిశీలిస్తూ జయ తెలివైన మధ్య తరగతి అమ్మాయి. ఆమె తల్లిదండ్రులు కుమారుడి కోసం ఖరీదైన స్కూలులో చేర్పిస్తారు. అయితే జయను మాత్రం తన ఆశలకు వ్యతిరేకంగా ఇంటి దగ్గరలో చేరుస్తారు. అందుకే తల్లిదండ్రులపై అపుడపుడు తిరుగుబాటు చేస్తూ ఉంటుంది జయ... దీంతో చదువు పూర్తికాకముందే ఆమెకు పెళ్లి చేయాలనుకుంటారు పేరెంట్స్.. పౌల్ట్రీ యాజమానిరాజేష్‌ను జయకు సరైన వరుడిగా నిర్ణయిస్తారు. అయితే తన చదువును కొనసాగించటానికి అంగీకరించిన తర్వాత పెళ్లికి అంగీకరిస్తుంది జయ.. పెళ్లి తర్వాత రాజేష్ , జయ చదువు వాయిదా వస్తే ఇంట్లో జరిగే ప్రతిదీ తన ఇష్టప్రకారమే జరగాలని మొండిగా ఉంటాడు. ఆ తర్వాత జయను శారీరకంగా హింసిస్తాడు.. అది సర్వసాధారణ వ్యవహారంగా మారటంతో జయపేరెట్స్ మద్దతు కోరుతుంది.. కానీ వారు సర్దుకుపొమ్మని చెబుతారు. తనకు సాయం చేసేందుకు ఎవరూ రానన్న నిజాన్ని గ్రహించి తదనుగుణంగా చర్యలు తీసుకుని తన కష్టాలకు ఎలా ముగింపు పలికింది అనేది మిగతా కథ.. మే నెలలో షూటింగ్ మొదలు పెట్టి 42 రోజులోల పూర్తి చేసి అక్టోబర్‌లో విడుదల చేశారు. అంకిత్ మీనన్ సంగీతం అందించారు. కాగా ఈసినిమా డిజిటల్ రైట్స్‌ను డిస్నీ హాట్‌స్టార్ సొంతం చేసుకుంది.. త్వరలోతెలుగులో ఈసినిమా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.. తెలుగులో ఒక పెద్ద నిర్మాత ఈచిత్రం థియట్రికల్ రైట్స్‌ను సొంతం చేసుకోవటం విశేషం.

## సత్యదేవ్‌కు జోడీగా జెనిఫర్ పిచినెటో

వెర్సటైల్ హీరోసత్యదేవ్:, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కలిసి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెర కెక్కుతున్న చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. సత్యదేవ్, డాలీ ధనంజయ్ ఇద్దరికీ ఇది 26వ ప్రాజెక్టు. నిర్మా తలు బాల సుందరం, దినేష్ సుందరం ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెం1గా క్రిమినల్ యాన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఈచిత్రంలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. ఒక హీరోయిన్‌గా ప్రియా భవానీశంకర్ పేరును ఇటీవలే ప్రకటించారు. కాగా శనివారం మరో హీరోయిన్ పేరును ప్రకటించారు.. ఈచిత్రంలో మరో హీరో యిన్‌గా జెనిఫర్ పిచినెటో నటిస్తోంది.. ఈ మేరకు విడుదల చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో జెనిఫర్ అల్ట్రా మోడ్రన్ లుక్‌లో ఆకట్టుకుంది. వెటరన్ యాక్టర్ సత్యరాజ్ ఈసినిమాలోకీలకపాత్రలో నటిస్తున్నారు. కథలో ఆయన పాత్ర చాలా



ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉండబోతోంది.. చరణ్‌రాజ్ సంగీతం అందిస్తున్నారు. సత్యదేవ్ , ధనంజయ వైవిధ్యమైన పాత్రలతో అలరించి తమకంటూ ఒక మార్క్‌ను సంపాదించుకున్నారు. వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈసినిమాపై సహజంగానేప్రేక్షకుల్లో క్యూరియాసిటీ నెలకొంది.



# మాడు వాసన రాకూడదంటే..

వంట చేయడం ఓ కళ అంటుంటారు.అయితే ఎంత జాగ్రత్తగా చేసినా ఒక్కోసారి కూరలు, ఇతర వంటకాలు మాడిపోవడం.. వాటి రుచి తగ్గిపోవడం.. వంటివి చాలామందికి అనుభవమే! ఇలాంటప్పుడు చాలామంది ఆయా పదార్థాల్ని పడేస్తుంటారు. అయితే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే మాడ వాసన రాకుండా జాగ్రత్తపడచ ంటున్నారు నిపుణులు.



- కూర/ఇతర పదార్థాలు అడుగంటాయని పిస్తే... అందులో కొన్ని తొక్క తొగించిన బంగాళాదుపం ముక్కల్ని వేసి మూత పెట్టి కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఫలితంగా మాడు వాసనను ఆ ముక్కలు పీల్చేసుకుంటాయి. ఆపై ఈ ముక్కల్ని తొలగిస్తే సరిపోతుంది.



- ఒక్కోసారి మనం సమయానికే స్టౌ కట్టేసినా.. అడుగున ఉండే పదార్థాం కొద్దిగా మాడిపోతుంటుంది. అలాంటప్పుడు రుచి తగ్గకుండా, మాడు వాసన రాకుండా ఉండాలంటే అందులో ఆమ్ల గుణాలున్న నిమ్మరసం, వెనగిర్, టొమాటో/టొమాటో రసం.. వంటివి కొద్ది జత చేస్తే ఫలితం ఉంటుంది. పైగా కొన్ని పదార్థాలకు వీటి వల్లఅదనపు రుచి చూకూరుతుంది.
- కూరలు, గ్రేవీ తరహా పదార్థాలు మాడిపోయినప్పుడు క్రీమ్, వెన్న, పెరుగు.. వంటివి జతచేస్తే అడుగంటిన వాసన రాకుండా ఉంటుంది. అలాగే ఆ పదార్థానికి మరింత చిక్కదనం కూడా వస్తుంది.
- గ్రిల్ చేసిన పదార్థాల నుంచి కూడా మాడు వాసన రావడం మనం గమనిస్తుంటాం. అలాంటప్పుడు వాటికి సాస్‌లను జత చేసుకొని తీసుకుంటే.. అందులోని తియ్యదనం, పులుపుదనం.. ఆయా పదార్థాల రుచిని పెంచడంతో పాటు మాడు వాసన రాకుండా చేస్తాయి.
- మాడిపోయిన కూరలు, ఇతర పదార్థాలపై కొద్దిగా దాల్చిన చెక్క పొడిని చల్లి చూడండి. అటు రుచికి రుచి, ఇటు మాడు వాసన రాకుండానూ ఉంటుంది.
- బిర్యానీ, పులావ్..వంటి అడుగంటినప్పుడు ఒక ఉల్లిపాయను నాలుగు ముక్కలుగా తరిగి గిన్నెలో నలుమూలలా ఉంచి మూత పెట్టేయాలి. పావుగంట తర్వాత వీటిని తొలగిస్తే ఫలితం ఉంటుంది.
- ఒక్కోసారి గిన్నె అడుగు పల్చగా ఉన్నా కూరలు మాడిపోతుంటాయి. కాబట్టి అలాంటి గిన్నెలకు బదులుగా మందపాటి అడుగు ఉన్న గిన్నెల్ని కూర కోసం ఎంచుకుంటే సమస్య ఉండదు.
- అడుగంటినా కొంతమంది కూరంతా కలిపేస్తుంటారు. దీనివల్ల మాడు వాసన కూరంతా వ్యాపిస్తుంది. కాబట్టి అడుగంటినట్లు గమనించగానే.. పైపైన కూరను విడిగా తీసి వేరే గిన్నెలో మార్చడం మంచిది. ❑

# కష్టాలకు ఎదురీదుతూ జీవితానికే సవాల్

**ఇంటి పని, పిల్లల ఆలనా పాలన, వృత్తి ఉద్యోగాలు.. వీటన్నింటినీ బ్యాలన్స్ చేసుకుంటూ ముందుకు సాగడమంటే మహిళలకు కత్తి మీద సామే! కానీ ఈ ఇద్దరు మహిళలు మాత్రం వీటిని సమన్వయం చేసుకోవడమే కాదు.. కష్టాలకు ఎదురీదుతూ జీవితానికే సవాల్ విసురుతున్నారు. వ్యాపారంలో నష్టపోయి ఒకరు, కట్టుకున్నోడు వదిలేసి మరొకరు ఇబ్బందుల్లో పడినా.. ధైర్యంగా వాటిని అధిగమించేందుకు తమ కన్నబిడ్డలతో సహా పోరాటం చేస్తున్నారు. ఓవైపు పిల్లల్ని చూసుకుంటూనే, మరోవైపు తాము నమ్ముకున్న వృత్తినీ కొనసాగిస్తోన్న ఈ ఇద్దరు మహిళల కథ ప్రతి ఒక్కరిలోనూ స్ఫూర్తి రగిలిస్తుందనడంలో సందేహం లేదు.**



వ్యాపారంలో నష్టపోయి.. తానొకటి తలిస్తే.. దైవమొకటి తలచినట్లు.. గొప్ప వ్యాపారవేత్త కావాలని కలలు కన్న బెంగళూరుకు చెందిన నందిని.. ఆఖరికి ఉబర్ డ్రైవర్‌గా మారాల్సి వచ్చింది. కొన్నేళ్ల క్రితం తాను పొదుపు చేసిన డబ్బుతో ఫుడ్ ట్రక్ బిజినెస్ ప్రారంభించిన ఆమెను కరోనా రూపంలో దురదృష్టం వెంటాడింది. దాంతో వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయిన ఆమె. తాను కోల్పోయిన డబ్బును తిరిగి పొందడానికి ఉబర్ డ్రైవర్‌గా ఉద్యోగంలో చేరింది. ఓ నెటిజన్ ఇటీవలే నందిని కథను ఫొటోతో సహా లింక్డిన్‌లో పంచుకోగా.. ప్రస్తుతం అది వైరలవుతోంది. 'నిన్న నా ఫ్రెండ్ నాకోసం ఉబర్ క్యాబ్ బుక్ చేశాడు. దాంతో ఈ సంస్థలో డ్రైవర్‌గా పనిచేస్తోన్న నందిని అనే ఈ మహిళ నన్ను పికప్ చేసుకోవడానికి వచ్చారు. ప్రయాణం ప్రారంభమయ్యాక ఆమె పక్క సీట్లో ఓ చిన్నారి నిద్రపోవడం నేను గమనించాను. ఉండబట్టలేక అడిగేశా. 'మేడం, ఆ పాప మీ కూతురా?' అని అవునంటూ తను సమాధాన మిచ్చారు. తననూ రోజూ నాతో పాటే రైడ్‌కి తీసుకొస్తానని, ఓవైపు వృత్తిని, మరోవైపు పాప ఆలనా పాలన చూస్తానంటూ చెప్పుకొచ్చారామె. దీంతో ఆమె గురించి మరిన్ని విషయాలు అడిగి తెలుసుకున్నా.

**ఆమె కథ..** ఎందరికో స్ఫూర్తి ! కొన్నేళ్ల క్రితం తాను పొదుపు చేసుకున్న డబ్బుతో ఫుడ్ ట్రక్ బిజినెస్ ప్రారంభించినా.. కరోనా సమయంలో పెట్టిన పెట్టుబడంతా నష్టపోయానని, అందుకే ఆ డబ్బును తిరిగి సమకూర్చుకోవడానికే ఉబర్‌లో డ్రైవర్‌గా మారానంటూ నందిని చెప్పారు. ఈ క్రమంలో రోజుకు 12 గంటలు పనిచేస్తానని, ఈ సమయంలో తన కూతురిని తానే చూసుకుంటానని, ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయడం కష్టమైనా.. ఇష్టంగా భరిస్తున్నానంటూ తాను పంచుకున్న కథ వింటుంటే ఎంతో స్ఫూర్తిగా అనిపించింది. చాలామంది ఓటమి ఎదురైతే కుంగిపోతారు. కానీ సవాళ్లకే సవాలు విసురుతూ గెలిచే దాకా పోరాటం ఆపనంటోన్న నందిని కథ అందరితో పంచుకోవాలనిపించింది. అందుకే ఆమె అనుమతి తీసుకొని ఆమె స్టోరీని లింక్డిన్‌లో పోస్ట్ చేశా.. అంటూ నందిని స్ఫూర్తిదాయక కథను పంచుకున్నారు ఆ నెటిజన్. దీంతో ఉబర్ సంస్థ యాజమాన్యమే కాదు. ఎంతోమంది నెటిజన్లు కూడా నందిని ప్రయత్నాన్ని కొనయాడుతున్నారు. ఓవైపు అమ్మతనాన్ని. మరోవైపు వృత్తినీ బ్యాలన్స్ చేస్తూ ముందుకు సాగుతోన్న ఆమె పోరాటపటిమను ప్రశంసిస్తున్నారు.

**కట్టుకున్నోడు వదిలేసినా...** జీవితాంతం తోడుంటానని బాస చేసిన భర్త మధ్యలోనే వదిలేసినా.. నిరాశ చెందకుండా స్వశక్తితో రాణిస్తోంది నోయిడాకు చెందిన సింగిల్ మామ్ చంచల్ శర్మ. పదో తరగతి మధ్యలోనే ఆపేసిన ఆమెకు పెళ్లై ఓ కొడుకు పుట్టాడు. ఆపై వివిధ కారణాల రీత్యా భర్త నుంచి వేరుగా ఉంటోన్న ఆమె.. మొదట్లో పలు ఉద్యోగ ప్రయత్నాలు చేసింది. అవి విఫలం కావడంతో ఈ-రిక్షా నడుపుతూ జీవనం కొనసాగిస్తోంది. తన ఏడాది కొడుకును నడుముకు కట్టుకొని మరీ ఆటో సవారీ చేస్తోందామె. 'నా రోజువారీ దినచర్య ఉదయం 6.30 గంటలకు మొదలవుతుంది. ఇక మధ్యాహ్నం మళ్లీ ఇంటికెళ్లి బాబుకు స్నానం చేయించి, నేను భోజనం చేసి. తిరిగి రైడ్ ప్రారంభిస్తా. ఇక బాబు ఆకలి తీర్చడానికి ఓ పాల బాటిల్, ఉగ్గ వెంటే ఉంచుకుంటా. నా కొడుకును ఇంట్లో వదిలేద్దామంటే అమ్మ, తమ్ముడు ఎవరి పనుల్లో వాళ్లు బిజీగా ఉండడంతో చూసుకునే వారు ఎవరూ లేరు. అందుకే నా కొడుకును ఎప్పుడూ నా వెంటే ఉంచుకుంటా. ఈ-రిక్షా నడుపుతూ రోజుకు 600-700 దాకా సంపాదిస్తున్నా. అందులో 300 ఈ వాహన రుణానికి పోగా.. మిగతా డబ్బుతో ఇల్లు చక్కదిద్దుకుంటున్నా. భవిష్యత్తులో నా కొడుక్కి ఉన్నత భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నా..' అంటూ చెప్పుకొచ్చింది చంచల్. ❑



## చెలీ చిట్కా



చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి. ❑

# శీతాకాలంలో ముంజేతులు..

**శీతకాలంలో ముంజేతుల అందమంతా మాయ మవుతుంది. పొడారిపోయి, చేతులపై చర్మ మంతా వడలి పోయి నట్లుగా మారిపోతుంది. చేతులకు పూర్వపు మృదుత్వాన్ని తిరిగితే వాంటే కొన్ని జాగ్రత్తలు పాటిం చాల్సిందే అంటున్నారు చర్మ నిపుణులు.**



**మూడు పద్ధతులతో..** సబ్బు శాని టైజర్ వంటివాటి వల్ల చర్మం పొడా రి, బీటలు వారినట్లుగా మారు తుంది. దీంతోపాటు చలొకటి. ఇలా జరగొద్దంటేన క్లెన్సి ంగ్, టోనింగ్, మాయిశ్చరైజింగ్ విధానాలను చేతులకూ పాటించాలి.

**ఎలర్జీలకు దూరంగా..** రసాయనాల్లేని యాటీ బ్యాక్టీరియల్ ఉత్పత్తులకు ప్రాధాన్యమివ్వాలి. ఎదైనా శుభ్రపరిచినా, బయటకు వెళ్లొచ్చినా చేతులను కడుక్కోవాలి. దీంతో ఎలర్జీలు రావు. వారానికి 2,3 సార్లు తేనె, చక్కెర మిశ్రమంతో ముంజేతులను మృదువుగా స్క్రబ్బింగ్ చేసుకోవాలి. దీంతో మృతకణాలు తొలిగి చర్మం మృదువుగా మారుతుంది. ముఖానికి, మెడకే కాదు, చేతులకూ సన్‌స్క్రీన్ రాయాలి. అలాగే చేతులను సబ్బుతో కడిగిన ప్రతిసారీ ఆయిశ్చరైజర్ తప్పనిసరి.

**లేపనాలతో..** ఒక బౌల్‌లో కోడిగుడ్డు తెల్లసొనలో చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముంజేతు లకు లేపనంలా రాసి పావుగంట సేపు ఆరనిచ్చి, గోరువెచ్చని నీటితో శుభ్రపరచాలి. తడి ఆరిని తర్వాత మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేయాలి. రెండు చెంచాల సెనగ పిండిలో చెంచా చొప్పున పసుపు, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని లేపనంగా రాసి ఆరనిచ్చి, కడిగిన ప్రయోజనం ఉంటుంది. రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు చేతులకు గోరువెచ్చని కొబ్బరి నూనెను రాస్తే చాలు. ఉదయానికి చర్మం మృదువుగా మారుతుంది. రోజూ ఉదయం పచ్చి పాలను చేతులకు అప్లై చేస్తే మెరుపులీనుతాయి. ❑

# పిల్లల్లో ఫ్రస్టేషన్..

**కొంత మంది పిల్లలు కోరిన బొమ్మను వెంటనే కళ్లెదుట ఉంచకపోతే చాలు. ఆవేశంతో ఇల్లు పీకి పందిరేస్తాడు. కోపంగా తన బొమ్మలను తానే విసిరేస్తాడు. ఇంత రాద్ధాంతానికి కారణమయ్యే అసహనాన్ని తగ్గిచడానికి తల్లిదండ్రులు ప్రయత్నించాలంటున్నారు నిపుణులు.**



చిన్నారులకు కోరింది వెంటనే చేతికి రావాలనే మొండితనం ఎక్కువగా ఉంటుంది. ఇచ్చేవరకు పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అన్నట్లు అసహనాన్ని ప్రదర్శిస్తారు. అనుకున్నది దొరకనప్పుడు కోపమెక్కువై దాన్ని ఎదుటి వారిపై చూపించే ప్రమాదం ఉంది. లేదంటే నిరాశలోకి జారిపోతారు. కొన్నిసార్లు కోరింది చేతికందనప్పుడు వారి కోపం దుఃఖంగా మారుతుంది. స్వీయంత్రణ కోల్పోతారు. ఎవరేం చెప్పినా వినరు. చిన్నప్పుడే ఈ లక్షణాల్ని నియంత్రించగలగాలి. లేదంటే అది వారితో పాటు పెరిగి పెద్దదవుతుంది.

**క్రీడలు :** పిల్లలను క్రీడల్లో ప్రవేశపెడితే ఓటమి. తిరిగి గెలవడానికి ప్రయత్నించడం, ఏకాగ్రత, పట్టుదల వంటివి అలవడతాయి. ఈ నైపుణ్యాలన్నీ వారిలో కావాల్సింది వెంటనే దొరకనప్పుడు అసహనాన్ని తెచ్చుకోకుండా శాంతంగా ఆలోచించడాన్ని నేర్పుతాయి. అందరిలో తామూ ఒకరమనే భావన అలవాటవుతుంది. బృందంతో కలిసి ఆడటం, తన ఆలోచనను ఎదుటివారితో పంచుకోవడం నేర్చుకుంఆరు ఏది సరైనదో తెలుసుకొనే అవగాహన పెరుగుతుంది.

పుస్తక పఠనం.. కథల పుస్తకాలు చదివి వినపించడం అలవాటు చేస్తే, క్రమేపీ వారికిష్టమైన రచనలను ఎంచుకుంటారు. చదవడం ద్వారా పిల్లల్లో తమని తాము అర్థం చేసుకోవడం మొదలవుతుంది. వారి లోపాలు వారికే తెలుస్తుంటాయి. అసహనం, కోపం, ఎదుటి వారిపై విసుగు ప్రదర్శించడం, అరవడం వంటి పనులన్నీ నెమ్మదిగా మానేస్తారు. పుస్తక పఠనం చిన్నారులోల ఎన్నోరకాల జీవన నైపుణ్యాలను అందిస్తుంది.

**ప్రోత్సహించొద్దు..** పిల్లల ప్రవర్తనకు భయపడి వారడిగిన ప్రతిదీన్నీ అందిస్తే అక్కడితో వారి డిమాండ్స్ ఆగవు. ప్రతి చిన్న విషయానికి అసహనం పెరుగుతూనే ఉంటుంది. లేదా దాన్ని మరిపించడానికి మరొక అలవాటును అలవరచకూడదు. ఒంటరిగా పెరిగే పిల్లల్లోనూ ఈ లక్షణం కనిపిస్తుంది. క్రమేపీ వారి మార్గాన్ని మళ్లిస్తూ ఇతరులతో కలిసేలా చేయగలిగితే చాలు. ❑

# బెండకాయ మసాలా కర్రీ




**కావలసిన పదార్థాలు :** నూనె-2 టేబుల్ స్పూన్లు, బెండకాయలు - పావుకిలో, జీలకర్ర- ఒకటీ స్పూన్, ఉల్లి తరుగు-పావు కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద ఒక టీ స్పూన్, పసుపు - కొద్దిగా, మారపకారం -2 టీ స్పూన్లు, జీలకర్ర పొడి - ఒక టీ స్పూన్, ధనియాల పొడి - ఒక టీస్పూన్ గరం మసాలా అరటీ స్పూన్, ఉప్పు- తగినంత, టొమాటో తరుగు - పావుకప్పు, పెరుగు - 2 టేబుల్ స్పూన్లు.

**తయారు చేయు విధానం :**
- బెండకాయలను శుభ్రంగా కడిగి తడిపోయే వరకు ఆరబెట్టాక పెద్ద పెద్ద ముక్కలుగా తరగాలి
- స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక, బెండకాయ ముక్కలు వేసి బాగా వేయించి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి.
- అదే బాణలలో జీలకర్ర వేసి కొద్దిగా వేగాక ఉల్లి తరుగు వేసి కద్దిగా వేగాక అల్లం వెల్లుల్లి ముద్ద జతచేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి.
- పసుపు మారపకారం, జీలకర్ర పొడి, ధనియాలపొడి, గరం మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి.
- టొమాటో తరుగు జత చేసి, బాగా కలిపి మెత్తబడేవరకు ఉడికించాలి.
- పెరుగు జత చేసి, కలియబెట్టి, కొద్దిసేపు మూత ఉంచాలి
- బెండకాయ ముక్కలు జతచేసి, ముక్కలకు మసా లా పట్టే వరకు మీడియం మంట మీద ఉడికించి, కొద్దిగా నీళ్ల జత చేసి మరి కాసేపు ఉడికించాలి.
- కొత్తిమీరతో అలంకరించి దింపేయాలి. ❑

# అన్నింటికీ జ్ఞానం అవసరం..

'నీవు లేచి రేయి మొదటి జామున మొఱ్ఱపెట్టుము. నీళ్ల కుమ్మరించునట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణముకొరకు నీచేతులను ఆయన తట్టు ఎత్తుము. ప్రతి వీధిమొగను ఆకలిగొని వారు మూర్ఛిల్లుచున్నారు' (2:19).



సహజంగా మనం పెళ్లయిన తర్వాత ప్రతి దంపతులు తమకు సంతానం కావాలని దేవుడిని ప్రార్థిస్తారు. కానీ సంతానం కలిగిన తర్వాత వారిని దైవికనియమాల్లో పెంచాలంటే తగిన జ్ఞానం కూడా కావాలి. అసలు పెళ్లయిన తర్వాత ఇంటిని కట్టుకునేందుకు, పిల్లలు పుట్టిన తర్వాత వారిని దేవుడికి మహిమకరంగా పెంచేందుకు జ్ఞానం ఎంతో అవసరం. ఆ జ్ఞానం కావాలని దేవుడిని మనం తప్పనిసరిగా వేడుకోవాల్సిందే. ప్రతి పరిస్థితుల్లో మనం జ్ఞానయుక్తంగా జీవించాలంటే జ్ఞానం ఎంతో అవసరం. ఆ జ్ఞానం కావాలని దేవుడిని కోరాలి. పిల్లల్ని పెంచాలంటే దానికి జ్ఞానం కావాలనే ఆలోచనే చాలామంది తల్లిదండ్రులకు కలుగదు. నాకు కూడా కలుగలేదు. అనుభవాలు ఆత్మీయపాఠాలు నేర్పిస్తుంటాయి. అందుకే యిర్మీయా సెలవిస్తున్నాడు. సరే పిల్లల గురించి మనం ఏ సమయంలో ప్రార్థించాలి? ఎప్పుడు టైం ఉంటే అప్పుడు ప్రార్థిస్తాం కానీ వేకువజామునే ఎందుకు అని అనుకుంటాం. వేకువజామున ఉత్తమమైన సమయం. పిల్లల గురించి వేకువజామున ప్రార్థించాలని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. యేసుప్రభువు కూడా ఇంకా చీకటి ఉండగానే వేకువజాముననే ప్రార్థించేవాడు. తరచుగా రాత్రంతా మేలుకుని ప్రార్థించేవాడు. కుటుంబంలో భార్యగా, భర్తగా, తల్లిగా, తండ్రిగా మనం బాధ్యతల్ని ఏవిధంగా నిర్వర్తించాలి, పిల్లల్ని ఏవిధంగా పెంచాలి అనేవిషయాల్లో కూడా మనం జ్ఞానం కావాలి. వీటిని దయచేయమని దేవుడిని వేడుకోవాలి. దుష్టలోకంలో మనం మన కుటుంబాలు, పిల్లలు సురక్షితంగా ఉండాలంటే దేవుడి సన్నిధిలో మన ప్రార్థన ఎంతో అవసరం. ఎక్కడ చూసినా అక్రమం, అన్యాయం, ఘోరాలు, నేరాలు విపరీతంగా జరుగుతున్నాయి. సమాజంలో నైతికవిలువలు తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మనకు ప్రభువు రెక్కలచాటున తప్ప మరెక్కడా సురక్షితం లేదు. ప్రార్థనే మనకు జీవం, ఊపిరి కూడా. కాబట్టి ప్రార్థనను అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తపడదాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

**జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం తెలిసిందే. ప్రత్యేకించి మధుమేహం ఉన్నవారికి ఇవి ఎంతో మంచివి. అయితే జామకాయలే కాదు.**

# జామాకుతోఎన్నో ప్రయోజనాలు

**జామాకుల వల్ల కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. వీటితో కొన్ని రకాల చర్మ సమస్యలకు చెక్ పెట్టచ్చు. మరి, అవేంటో తెలుసుకుందాం..**

**మొటిమల నివారణకు ...** ఈ రోజుల్లో చాలామంది అమ్మాయిలు మెటిమల సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీసెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

**బ్లాక్‌హెడ్స్ పోవాలంటే..** అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బంది పెట్టే మరో సమస్య బ్లాక్‌హెడ్స్. ముఖంపై అక్కడక్కడ ఉండే నల్లమచ్చలనే బ్లాక్‌హెడ్స్ అం టారు. వీటికి జామాకు కలబందతో చెక్ పెట్ట వచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతే మొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఇలా కలపగా వచ్చిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఆ సమస్యనూ తగ్గిస్తుంది. దురద సమస్యతో.. చలికాలంలో చాలా మంది దురద సమస్యతో ఇబ్బంది పడుతుం టారు. ఇలాంటి వారికి కూడా జామాకు మంచి పరిష్కార మార్గం చూపుతుంది. దీనికోసం గుప్పెడు జామాకులకు కప్పు నీళ్లను జత చేసి 10 నిమిషాలపాటు వేడి చేయాలి. అందులోని ఆకులను తీసేసి ఆ నీళ్లను ఒక స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. ఈ మిశ్రమాన్ని దురదగా అనిపిం చిన ప్రాంతంలో అప్లై చేసుకుంటే సరి.

**జిడ్డు చర్మతత్వమా ?** చర్మతత్త్వం జిడ్డుగా ఉన్నవారు ఈ సమస్యను దూరం చేసుకోవడం కోసం రకరకాల ప్రయోగాలు చేస్తుంటారు. దీనికోసం పెరట్లో ఉండే జామచెట్టు చక్కటి పరిష్కారం చూపుతుందంటున్నారు. సౌందర్య నిపుణులు. దీనికోసం గుప్పెడు జామాకులను తీసుకొని పేస్ట్ లాగా చేసుకోవాలి. అందులో రెండు టేబుల్ స్పూన్ల పేస్ట్‌ని తీసుకొని అంతేమొత్తంలో నిమ్మరసాన్ని కలపాలి. కలపగా వచ్చిన మిశ్రమాన్ని శరీరంపై అప్లై చేసుకోవాలి. ఇలా 30 నిమిషాల పాటు ఉంచి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేస్తే కొన్ని రోజుల్లో మీరు ఆశించిన ఫలితాన్ని గమనిస్తారు. ❑



# సెలక్షన్‌కమిటీపై బిసిసిఐ వేటు



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరలేకపోవడంతో చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్ కమిటీపై బిసిసిఐ వేటువేసింది. సీనియర్‌పురుషులజట్టు జాతీయ సెలక్టర్ల నియామకంకోసం బోర్డు దరఖాస్తులు ఆహ్వానించింది. నవంబరు 28వ తేదీవరకూ దరఖాస్తులు దాఖలుచేయవచ్చని బిసిసిఐ సూచించింది. సీనియర్ సెలక్షన్‌కమిటీ నాలుగేళ్లపాటు బాధ్యతలు నిర్వహించేలా బిసిసిఐ ఛాన్స్ ఇస్తుంది. అవసరం అనుకుంటే కమిటీ గడువును కూడా పొడిగిస్తుంది. కానీ ఈసారి మాత్రం గడువుకుముందే వారిని బాధ్యతల నుంచి తప్పించడం గమనార్హం.

బిసిసిఐ ఎజిఎం తర్వాత చేతన్‌శర్మను సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌పదవినుంచి తొలగిస్తారని అక్టోబరు 18న ఒక కథనం వచ్చింది. కానీ తొలగింపుపరంగా నలుగురుసభ్యుల సెలక్షన్‌కమిటీకి ఇంకా సమాచారం రాలేదు. కొత్త సెలక్షన్‌కమిటీ ఛైర్మన్ ఒక్కోఫార్మాట్‌లో కెప్టెన్‌ను ఎంపికచేయాల్సి ఉంటుంది. స్ప్లిట్‌కెప్టెన్సీ దిశగా బిసిసిఐ అడుగులువేస్తోందని తెలుస్తోంది ఒకే కెప్టెన్‌స్థానంలో ఇద్దరులేదా ముగ్గురు కెప్టెన్లు ఉంటారు. ఉత్తర ప్రాంతానికిచెందిన చేతన్‌శర్మ సెంట్రల్‌జోన్‌నుంచి హర్విందర్‌సింగ్, సౌత్‌జోన్‌నుంచి సునీల్‌జోషి, ఈస్ట్‌జోన్‌నుంచి దేబశిష్‌మహంతి సీనియర్‌జట్టు సెలక్టర్లుగా ఉన్నారు. జోషి, హర్విందర్ 2020 ఫిబ్రవరిలో జాతీయసెలక్టర్లుగా నియమితులయ్యారు. 2021 జనవరిలో నిర్వహించిన బిసిసిఐ వార్షిక సమావేశం తర్వాతచేతన్‌శర్మ సెక్షన్ కమిటీ ఛైర్మన్‌పదవిని చేపట్టారు. మహంతి, అబే కురువిల్ల సెలక్టర్లుగాచేరారు. ఈ ఏడాదిఫిబ్రవరిలో కురువిల్లా తప్పుకున్నాక వెస్ట్‌జోన్‌నుంచి ఎవ్వరూ లేరు. టి20 ప్రపంచకప్ ఓటమితో చేతన్‌శర్మపై ఒత్తిడిపెరిగింది. ఆతడి హయాంలోనే గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లో నిష్క్రమించింది. టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఓడింది.

చేతన్‌శర్మ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగాలంటే భారత్ టి20 ప్రపంచకప్ గెలవడం మినహా మరోదారిలేదు. కానీ న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌పర్యటనలకోసం ఒకేసారి నాలుగుజట్లను ఎంపికచేయా లని ఆతడిని అడగడం అసాధారణం అని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి. సరైన జట్టును ఎంపికచేయలేకపోవడం, ఏడాది లోనే ఎనిమిది మందికెప్టెన్లను నియమించడం, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పట్టించుకోకపోవడం, గాయంకారణంగా 8 నెలలపాటు దూరంగా ఉన్న కెఎల్ రాహుల్‌ను టి20 ప్రపంచకప్‌కు ఎంపిక చేయడం, టీమిండియా వెంట ప్రతి టూర్‌కువెళ్లినా జట్టుకూర్పులో ఒకనిర్ణయా నికి రాలేకపోయినట్లు చేతనశర్మపై విమర్శలున్నాయి. 37 ఏళ్లశిఖర్‌ధావన్‌ను వచ్చే ఏడాది వన్డే వరల్డ్‌కప్‌కోసం సమాయత్తంచేస్తుండటం ఆతడి వయసును పరిశీలించకపోవడంకూడా చేతన్‌కు ప్రతిబంధకం అయింది. రెండు ప్రపంచకప్‌లకు సెలక్టర్లుగా ఉన్నా చేతన్‌శర్మ కమిటీ దేశవాళీక్రికెట్ ఐపిఎల్ క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వలేదు. స్పెషలిస్టులను ఎంపికచేయలేకపోయింది. రెండు టి20 ప్రపంచకప్‌ల్లో భారత్ పదివికెట్ల తేడాతో ఓడింది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు.

వన్డేలో టెస్ట్‌లో రోహిత్‌శర్మ కెప్టెన్‌గా ఉంటే 2024 టి20 ప్రపంచకప్‌కు హార్థిక్‌పాండ్య పొట్టిఫార్మాట్‌కెప్టెన్‌గా ఉంటాడని తెలుస్తోంది. 60 ఏళ్లలోపు వయసు ఉండి కనీసం ఏడు టెస్టులు లేదా 30 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు లేదా పది వన్డేలతోపాటు 20 ఫస్ట్‌క్లాస్‌మాచ్‌లు ఆడి ఉండాలని బిసిసిఐ అర్హతలు వెల్లడించింది. జనవరి 2023లో కొత్తప్యానెల్ ఏర్పడుతుందని అంచనా.

# నేటినుంచి ఫిఫా అంతర్జాతీయ పోటీలు



**దోహా:**ఫుట్‌బాల్ అభిమానులకోసం సాకర్‌పండుగవచ్చేసింది. ఖతార్ వేదికగా ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ పోటీలు ప్రారంభం అవుతున్నాయి. 20నుంచి డిసెంబరు 18వరకూ ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఖతార్‌లోనే జరుగుతుంది. క్రికెట్‌లో 16 జట్లు పాల్గొంటుంటే ఫుట్‌బాల్ పోటీల్లో అందుకు రెట్టింపు 32జట్లు పోటీపడుతున్నాయి. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఖతార్ తొలిసారి ఆతిథ్యం ఇస్తోంది. 20న జరిగే తొలిమ్యాచ్‌లో ఈక్వెడార్‌తో ఆతిథ్య ఖతార్‌జట్టు తలపడుతోంది. ఫుట్‌బాల్‌పోటీల్లో ఖతార్‌కు ఇదే మొదటిసారి.

ఆతిథ్యహోదాలో ఖతార్ ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. మొత్తంగా ఏడు అత్యాధునిక స్టేడియాలను ఖతార్‌నిర్మించింది. గత ఏడాదియూరోకప్ ఛాంపియన్‌గా నిలిచిన ఇటలీ ఈ ప్రపంచకప్‌కు అర్హత సాధించలేకపోయింది. 32 జట్లను గ్రూప్‌నకు నాలుగుజట్ల చొప్పున ఎనిమిది గ్రూపులుగా విభజించారు. మొదట లీగ్‌దశ జరుగుతుంది. ప్రతిగ్రూపులో ఉన్న ప్రతిజట్టు గ్రూపులోని ఇతర మూడుజట్లతో ఒక్కోమ్యాచ్ ఆడుతుంది. లీగ్‌ముగిసాక ప్రతిగ్రూప్‌లోను టాప్2లో నిలిచిన రెండుజట్లు ప్రీక్వార్టర్స్‌కు అర్హతసాధి స్తాయి. అంటే 16 జట్లు నాకౌట్‌దశకు చేరతాయి.

అక్కడినుంచి ప్రతిజట్టుకు రెండో ఛాన్స్ ఉండదు. గెలిచిన జట్టు ముందుకు. ఓడినజట్టు ఇంటికి అన్న తీరున టోర్నీ ఉంటుంది. 16 జట్లమధ్య ప్రీక్వార్టర్స్ ఎనిమిది మ్యాచ్ లుంటాయి. గెలిచిన నాలుగుజట్లు సెమీస్‌కు వెళతాయి. సెమీస్‌లో గెలిచిన జట్లు ఫైనల్‌కు వెళతాయి. ఫైనల్స్‌లో ఓడిన రెండుజట్లమధ్య మూడోస్థానంకోసం మ్యాచ్ ఉంటుంది. ఇక ఫైనల్ డిసెంబరు 18న జరుగుతుంది. తొలిమ్యాచ్ భారత్ కాలమానం ప్రకారం రాత్రి 9.30కి ప్రారంభం అవుతుంది. ప్రతిరోజు మూడు లేదా నాలుగు మ్యాచ్‌ల చొప్పున జరుగుతాయి.

# సన్‌రైజర్స్‌కు కెప్టెన్ ఎవరు!

**ముంబయి:** ఐపిఎల్ 2023కి సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను రిలీజ్‌చేసింది. విలియమ్సన్‌కోసం గత సీజన్‌లో వార్నర్‌ను వదిలేసిన ఆరెంజ్ ఆర్మీ ఇపుడు కేన్‌మామను కూడా వదిలేసింది. వచ్చే సీజన్‌లో ఎవరు కెప్టెన్ అవుతారన్న అంశంపై ఇపుడు ఉత్కంఠ రేకెత్తిస్తోంది. సన్‌రైజర్స్ జట్టులో మార్‌క్రమ్, భువనేశ్వర్‌కుమార్‌లకు మాత్రమే కెప్టెన్‌గా ఉండే ఛాన్స్ ఉంది. మార్‌క్రమ్ గతంలో సఫారీ కెప్టెన్‌గా వ్యవహరిస్తే భువనేశ్వర్ గతంలో వార్నర్ గైర్హాజరీలో సన్‌రైజర్స్‌కు నాయకత్వం వహించాడు. గతంలో వేలానికి ముందు రూ.14 కోట్లకు విలియమ్సన్‌ను రిటైన్‌చేసుకున్న సన్‌రైజర్స్ ఈసారి వేలానికిముందు ఆతడిని రిలీజ్‌చేసినా వేలంలో ఆతడిని తిరిగి దక్కించుకునే ఛాన్స్‌లేక పోలేదు. మిగిలినజట్లు పోటీ పడినా విలియ మ్సన్‌ను 10 కోట్లకు ఆరెంజ్ ఆర్మీ దక్కించుకో వచ్చు. అలాచేయడంవల్ల మేనేజ్‌మెంట్‌కు నాలుగు కోట్లు ఆదా అవుతాయి. ఇక సన్‌రైజర్స్‌కు కెప్టెన్ సత్తా ఉన్నోడు శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక. బలమైన జట్టుకాక పోయినా శ్రీలంకను ఈ ఏడాది ఆసియకప్ విజేతగా షనక నిలిపాడు. పేస్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గాను షనకకకు మంచి రికార్డు ఉంది. కెప్టెన్సీ ఇస్తే దీర్ఘకాలం ఆతడినే కొనసాగించే ఛాన్స్ ఉంది. టి20ల అండర్‌రేటెడ్ ఆల్‌రౌండర్లలో జేసన్ హోల్డర్‌ఒకడు. గతసీజన్‌లో ఎల్ఎస్‌జి తరపున 12 మ్యాచ్‌లు ఆడిన హోల్డర్ 14వికెట్లుతీసాడు. గతంలో సన్‌రైజర్స్ తరపునాడి హోల్డర్ టీమ్ విజయంలో కీలకపాత్రపోషించాడు. ఆరెంజ్ ఆర్మీతరపున 16 మ్యాచ్‌ల్లో 167 పరుగులుచేయడంతో పాటు 31 వికెట్లుతీసాడు. విలియమ్సన్ వద్దనుకుంటే మయాంక్ అగర్వాల్‌వైపు చూసేఛాన్స్‌ఉంది. గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఆతడే కెప్టెన్. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌వైపు సన్‌రైజర్స్ చూస్తోంది. భారీ మొత్తంలో నగదు ఉండటంతో బెన్‌స్టోక్స్‌ను ఆరెంజ్ ఆర్మీ వేలంలో దక్కించుకునే అవకాశం లేకపోలేదు. బెన్‌స్టోక్స్‌వస్తే కెప్టెన్సీ పగ్గాలు ఇస్తుందని అంచనా.

# రెండో మ్యాచ్‌కూ తప్పని వరుణుడి గండం

## మౌంట్ మాంగనూయిలో భారీ వర్షాలు



**వెల్లింగ్టన్:** టీమిండియాతోజరగాల్సి నన్యూజిలాండ్ తొలి టి20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినసంగతి తెలిసిందే. ఇక సిరీస్‌లోభాగంగా ఆదివారం న్యూజి లాండ్‌తో జరిగే రెండో వన్డేలో తలపడేందుకు టీమిండియా సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో హార్థిక్ పాండ్యా నేతృత్వంలోని భారత జట్టు శనివారం మౌంట్ మంగనూయ్‌లో ప్రవేశించింది. అక్కడకు చేరుకున్న టీమిండియాకు అక్కడి సాంప్రదాయ మావోరి పౌహిరి స్వాగతం లభించింది. స్వాగత వేడుకలో డ్యాన్స్, గానం, హాంగీభాగంగా ఉంటాయి. సాధారణంగా అతిథులను ఆహ్వానించేసమయంలో వీటిని ఉపయోగిస్తారు. ఇందుకు సంబంధించిన విడియోను టీమిండియా వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌సోషల్‌మీడియాలో షేర్‌చేసాడు. దీనితో ఈ విడియోసోషల్‌మీడియాలో వైరల్ అయింది. రెండో టి20కి కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. గత రెండురోజులుగా మౌంట్ మాంగనూయ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక రెండో టి20 మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అవుతుంది. తొలి టి20 జర్కపోవడంతో రెండో టి20లో జట్టుమార్పులు కష్టంగా ఉంది. టాస్‌లేకుండానే తొలిమ్యాచ్ రద్దయింది. ఈనేపథ్యంలోనే తొలిమ్యాచ్ జట్టుతోనే రెండో మ్యాచ్‌కు ఆడేఛాన్స్ ఉంది. ఇదేజరిగితే వికెట్‌కీపర్ సంజూశాంసన్, పేసర్ ఉమ్రాన్ మాలిక్‌కు మళ్లీ నిరాశతప్పదు.





కోట్లాదిమంది వచ్చేసారు, మ్యూచువల్ ఫండ్స్ గ్రౌండ్‌లోకి.
ఇప్పుడు మీరూ దిగండి!

MUTUAL FUNDS
నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్ గురించి మరింత తెలుసుకునేందుకు, మీ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌ని కానీ, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ని కానీ సంప్రదించండి ఇవాళే!

సందర్శించండి: mutualfundssahihai.com

ఫాలో కండి:

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.